VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 30

# విషయ సూచిక


## దేవుడు

ఇదిగో చూడు, దేవుడున్నాడు 8

నీ నామమును స్తుతించెదను 12

దేవుని దయాళుత్వము 22

దేవుడున్నాడు! 95

## క్రీస్తు

దేవుడే మానవునిగా వచ్చినట్లయితే 18

యేసుని గూర్చిన చారిత్రక రుజువు 19

యేసు ఎవరు? 33

యేసు దేవుడైయున్నారు 38

క్రీస్తు యేసు నందలి దీవెనలు 59

## బైబిలు

నీవు ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా? 36

## రక్షణ

సిలువ బయలుపరచు వాస్తవములు 27

మనము ఋణస్థులము 29

యేసే మార్గము 64

అందరు ఒకేచోటికి పోవుదురా? 31

నేను మరచిపోను 20

## క్రైస్తవ జీవితము

ప్రార్థనయొక్క విశేషాధికారము 43

యెహోవాకు అసహ్యములైనవి: కల్లలాడు నాలుక 48
దుర్యోచనలు యోచించు హృదయము 51
నాలుక సమస్యలను తెచ్చునా? 69
ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను 61
ప్రభువు చేయు శిక్ష 55
నరకంలో సాతానుడొకడున్నాడు 14

**క్రీస్తు సంఘము**


మొట్టమొదటి క్రీస్తుసంఘము 66
నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగిన వాడెవడు? 90

**ప్రత్యేకాంశములు**

దావీదు సింహాసనము 45
నీకోలాయితులు ఎవరు? 54
నలుగురు మిత్రులు ఒక రోగి 76
కోపిష్టుడైన అలెగ్జాండరు 71
యెఫ్తా యొక్క కుమార్తె 72
బోధకులు, వారి పని, బాధ్యతలు 80
ఈ శీషకు ఎవరు? 84
జీవితముయొక్క విలువను గుర్తించుట 86
వెయ్యేండ్ల పాలన, మానవునిదా? దేవునిదా? 87

**Editorials:**

The Holy Spirit : True and False 3
The Resurrection of Jesus 5



# The Holy Spirit: True and False

## Louis Rushmore

Some things are true respecting the Holy Spirit today in the lives of mortals. In addition, some things taught even by members of the churches of Christ are not biblically substantiated and are doctrinally false. Irrespective of whether one believes that the indwelling in the child of God by the Holy Spirit is literal, bodily and personal or is instead by means of the Word of God in the Christian, some teachings about the Holy Spirit are true, and some teachings about the Holy Spirit are false.

Generally, advocates of either understanding concerning the manner of the indwelling of the Holy Spirit acknowledge that the miraculous age ended nearly 2,000 years ago. The apostle Paul wrote by Divine inspiration that miracles were to cease when they accomplished their purpose of providing a completed, written revelation-the New Testament (1 Corinthians 13:8-12). The purpose of miracles was always to confirm the Word (Mark 16:20) and to confirm the Christ (John 20:30-31). The inspired penman of the Book of Hebrews acknowledged that miracles in the first century had confirmed the Word of God—especially regarding salvation of the soul (Hebrews 2:3-4).

Therefore, contemporary activity of the Holy Spirit does not include present-day communication to the child of God or to anyone else. Historically and during the times of biblical miracles, the Holy Spirit spoke to the Old Testament and to the New Testament prophets of God (2 Peter 1:21). In the absence of miracles and with the completion of the New Testament, the Holy Spirit does not speak directly to the child of God in the twenty-first century. Even if a Christian says so, God does not speak through the

Holy Spirit to anyone now with *"a still small voice"* (1 Kings 19: 12)! .


Furthermore, the Holy Spirit neither makes decisions for a child of God nor does He directly guide him in making his decisions. Rather, the Holy Spirit influences those who endeavor to implement the Holy Spirit inspired Word of God in their lives. This is especially true with actual, practicing Christians.

The providence of God and how the Holy Spirit is involved. in that providence pertains to background circumstances that provide opportunities and choices about which the children of God can make their own decisions. Though the Holy Spirit is involved in Divine providence, that does not directly relate to God through the Holy Spirit speaking to anyone today. Also, providence is the backdrop to God answering prayers, but God's invisible providence does not facilitate direct communication between the Holy Spirit and Christians today.

Whenever God communicated to mankind ardently through, the Holy Spirit, that communication was confirmed or validated by miracles (e.g., Moses' rod, Exodus 4:1-5; Gideon's fleece, Judges 6:26-40; etc.). Since the age of Bible miracles ended long ago, *"a still small voice"* one may suppose that he hears today is not validated with Bible miracles, but instead merely by subjective or personal feelings. Without miracles for authentication, even if one really did hear *"a still small voice,"* he could not discern whose voice it was-God's or Satan's. Only one's subjective and personal feelings could guess its source.

Direct leading, direction or communication ascribed to the Holy Spirit today is not Divine in origin. Neither are such assertions based on biblical evidence (i.e., the New Testament), but instead they spring forth from charismatic and Pentecostal doctrines, which are unscriptural and anti -scriptural. .

Nevertheless, the churches of Christ are being led by the Holy Spirit when they are comprised of Christians who are being "led by the Spirit" (Romans 8: 14; Galatians 5: 18). Churches and Christians ought to consent to be led by the Holy Spirit today but in order to do that, they must resort to the Holy Spirit-inspired, miracle-validated Word of God- the New Testament. In addition, we ought to *"speak as the oracles of God"* (1 Peter 4:11) and avoid speaking *"the language of Ashdod"* (Nehemiah 13:24).



# The Resurrection of Jesus

Jerry Bates

The greatest demonstration of the Deity of Jesus and the truthfulness of Christianity is the resurrection of Jesus. Most people recognize that fact; thus, the resurrection is also one of the most disputed accounts found in the Bible. It is not uncommon to hear people simply stating as fact that Jesus did not rise from the dead. Usually, they give little if any explanation to support their contention; they merely state it and apparently expect everyone to agree with their assessment. The resurrection accounts in the Bible are often dismissed as simply the created stories of the early church to give additional honor and authority to their founder, Jesus. Unbelievers will frequently assert that early Christians were looking for a reason to believe in Jesus; therefore, they were willing and eager to believe anything that would support a resurrection story that had been created. There is an interesting account in Luke 24: 13-35 that clearly contradicts the above assessment.

In these verses, we find two disciples of Jesus walking towards the village of Emmaus, and Jesus appeared to them, but they did not recognize Him. They were talking about what had happened over the last few days, and they were disheartened (24: 17). Their minds were filled with the bitterness of disappointments and lost hopes. Their Savior had just died! Their dreams of the coming Messiah had been shattered by the crucifixion of Jesus.

Furthermore, these disciples had already heard stories that the tomb of Jesus was empty. This was late in the day when Jesus was walking with them (24:29), and they had heard that some women had gone to the tomb early that morning, had seen a vision of angels and had found the tomb

empty. They also had heard that some other disciples had verified their story that the tomb was empty. These men also knew that Jesus had prophesied that He would be resurrected on the third day. Yet, they still had not come to the obvious conclusion that Jesus had been resurrected. At this point, we might want to metaphorically shake these men by the shoulders and tell them to wake up and believe the evidence. Notice that these men were not eager to believe the resurrection claim as many would have us believe. In actuality, we find the opposite is true. They were extremely reluctant to believe the resurrection, even though they had heard some reports that indicated the resurrection might very well be true.

Jesus said to these men that they were being foolish: Why were they being foolish? They were acting as fools because they did not believe or understand what the prophets had spoken concerning the Messiah. Jesus then reminded them that all which had happened was necessary and that it was all part of God's plan. Moreover, Moses and the prophets had foretold all these things. Furthermore, Jesus explained to them what the Scriptures had prophesied concerning Him.

One reason why these men from Emmaus did not believe the empty tomb reports was because they were isolating those reports from. the Scriptures. Many today do the same thing. They dismiss the resurrection accounts as wild, fictional stories created by the writers themselves, forgetting that these accounts were only part of the whole plan of God as revealed in the Bible. They ignore the prophecies of the Old Testament regarding the necessity of Jesus suffering and dying on the cross. They overlook the prophecies of Jesus Himself regarding His death and resurrection, Just as these men seemed to place little importance to the words of Jesus.

Critics disregard other evidences regarding the resurrection of Jesus and view these accounts as merely wild stories. Preconceived Ideas often make men blind to the truth. For centuries men believed that Aristotle was right when he said that the heavier an object, the faster It would fall to the earth. In 1589, nearly 2,000 years after Aristotle's death, Galileo summoned learned professors to the base of the Leaning Tower of Pisa. He went to the top and pushed off a ten-pound weight and a one-pound weight. Both landed at the same instant. The power of belief was so strong, however, that the professors denied their

eyesight. They continued to say Aristotle was right is spite of the plain evidence before their eyes.


We need to do what Jesus encouraged these men from Emmaus to do, believe all that the prophets had spoken. Luke implied that the reason they did not recognize Jesus was because they did not truly understand the Scriptures (24:25-26). They believed a portion of them. They liked the part about the Messiah as a king and a ruler. They did not like the part about the suffering Messiah; thus, they rejected it.

Jesus taught these men that the cross was absolutely necessary. It was neither a mistake nor a victory for Satan. A suffering Messiah was not a contradiction. There could be no crown without there first being a cross. They evidently had never understood that before. They had looked upon Jesus' death as a hideous and irreparable calamity. When Jesus spoke to them on the occasion now under consideration, they learned that the crucifixion was no mere accident. Instead of being the greatest of calamities, it was the greatest of necessities. Love cried for man's liberation, while the justice of God demanded his punishment. How could these conflicting demands be met? Christ paid the price for us. *"Who his own self bore our sins in his own body on the tree, that we, being dead to sins, should live unto righteousness: by whose stripes ye were healed"* (I Peter 2:24).

The Scriptures say that their eyes were opened, and they recognized that Jesus was speaking to them. Immediately, Jesus vanished from their sight. Now everything made sense, and they went back and told the apostles what had happened. What was the difference? They had seen Jesus! However, before Jesus revealed Himself to these men, He led them back to the Scriptures. Seemingly, He wanted them to fully understand the Scriptures and place the resurrection account in its context. That is exactly what we must do. W cannot isolate the resurrection accounts from the whole context of Scripture and God's plan as if we can accept or reject just that part. When we consider all the Scriptures, the empty tomb and other evidences surrounding the event, the truthfulness of the resurrection is the only thing that makes sense.

# ఇదిగో చూడు, దేవుడున్నాడు!
## (Look There is God!)

*- Allen Webster*



"ఎవడైనను ఎప్పుడైనను దేవుని చూడ లేదు" అని యోహాను చెప్పాడు (యోహాను 1:18). "మీరు ఏకాల మందైనను ఆయన స్వరము వినలేదు, ఆయన స్వరూపము చూడలేదు" అని యేసు చెప్పెను (యోహాను 5:37). దేవుడు మోషేతో, "నీవు నా ముఖము చూడజాలవు; ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడని" చెప్పెను (నిర్గమ 33:20). "దేవుడు ఆత్మయైయున్నాడు" (యోహాను 4:24).

అందువలన ఆయన మన భౌతిక నేత్రములకు అగోచరుడు (కొలస్స 1:15; 1 తిమో 1:27). సమీపింపరాని తేజస్సులో ఆయన వసించును (1 తిమో 6:16).

అయినను ఆయనకు అసాధ్యమైనది యేదీ లేనందున కొన్ని సమయాల్లో తన్ను తాను ప్రత్యక్ష పరచుకొనుటకు ఆయనకు అభీష్టమాయెను. అయన యాకోబుతో పోరాడారు (అది.కా. 32:24,30). అబ్రాహాము ఆయనతో సంభాషించారు (అది.కా. 18:22-32). మోషే, అహరోను, నాదాబు, అబీహులు మరియు డెబ్బది మంది పెద్దలును "ఇశ్రాయేలీయుల దేవుని చూచిరి. ఆయన పాదముల క్రింద నిగనిగలాడు నీలమయమైన వస్తువువంటిదియు అకాశమండలపు తేజమువంటిదియు ఉండెను. వారు దేవుని చూచి అన్నపానములు పుచ్చుకొనిరి (నిర్గమ 24: 9-11). తదుపరి మోషే "దేవుని వెనుక పార్శ్వమును చూచెను" (నిర్గమ 33:23). అయినను దేవునితత్వమంతయు ఆత్మయైయున్నందునను, మన భౌతిక నేత్రములు ఆత్మలను చూడలేనందునను, చెప్పాలంటే నిజానికి ఏ మానవుడును దేవుని చూడలేదు.

అయినను మనము దేవుని "చూడగలము". "హృదయ శుద్ధిగల వారు ధన్యులు, వారు దేవుని చూచెదరు" అని యేసు చెప్పారు (మత్తయి 5:8). మనం పరలోకములో దేవుని చూచెదమని యేసు చెప్పుటలేదు. "వారు దేవుని చూచుచుయుండెదరు" అని ఆ మాటల యొక్కఅక్షరార్థము, ఇప్పుడు ఇక్కడ ఆయనను మనం చూడకుంటే ఆయనను ఎన్నడైనా చూచెదమనే వాగ్దానము మనకు లేదు.

అదృశ్యమైన దానిని మనం ఎట్లు చూడగలము? "విశ్వాసమును బట్టి అదృశ్యమైన వానిని చూచుచున్నట్లు..." (హెబ్రీ 11:27). ఆయనను చూచుటకు మనం యత్నించిన యెడల దేవుని మనం చూడగలము. న్యూయార్కు పట్టణమును గూర్చి ఇద్దరు మనుష్యులు మాటలాడుకొనుచుండిరి. న్యూయార్కు ఘోరమైనదని, దుష్టులతోను, పాపముతోను నిండికొనియున్న పట్టణమని ఒకడు అభిప్రాయపడ్డాడు. మరియొకడు ఆ మహానగరము కళలతోను, సాంస్కృతితోను, విజ్ఞానముతోను వికసించుచున్నదని చెప్పాడు. వీరిలో ప్రతి ఒక్కడు తాను వెదుకుచున్న దానిని కనుగొన్నాడు! అట్లే మనము కూడ దేనికొరకైతే శిక్షణ పొందామో దానిని తప్పక చూస్తాము. మన జీవితంలో ప్రతి ఘట్టములోను, ప్రతి ఘడియలోను, దేవుని చూచుటకు మనము సిద్ధపడాలి.

## క్రీస్తులో మనం దేవుని చూడగలము

"నన్ను చూచినవాడు దేవుని చూచియున్నాడని" యేసు ఫిలిప్పుతో చెప్పారు (యోహాను 14:8,9; హెబ్రీ 1:1-3). ఒకడు తన నేత్రములను వినియోగించకుండగానే ఈ లోకంలో దేవుని చూడగలడు. నిజానికి ఎక్కడ చూడాలో తెలిస్తే

గ్రుడ్డివారు కూడ అనుదినము దేవుని చూడగలరు. యేసు నాటి కాలములో అనేకులు ఆయనను చూచారు గాని, ఆయనలో కేవలం మనుష్యుని మాత్రమే చూచారు. ఆయన వారికి లేత మొక్క వలెను, ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను, సురూపముగాని, సొగసు గాని లేనివానిగను అగుపడెను (యెషయా 53:2). వారెవని చూచుచున్నారో గ్రహించకుండా వారాయనను చూచారు. మిగతా వారు కూడా అదే భౌతిక యేసును చూచారు గాని వారాయన ముఖము చూడగానే దేవుని గుర్తించారు. వారాయనతో సహవాసము చేయగా, "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని ఒప్పుకొన్నారు (మత్తయి 16:16). యేసు పరలోకమున కెక్కి వెళ్ళిపోయిన తరువాత కూడా వారాయనను చూస్తూ యుండిరి. కండ్లతో మాత్రమే చూచువారు చూచేది బహుస్వల్పమే.

సర్ ఐజక్ న్యూటన్ అను శాస్త్రజ్ఞుడు ఇట్లు చెప్పాడు : "నేను ఖగోళ దర్శిని ద్వారా ఆకాశములో కోట్లకొలది మైళ్లు చూడగలను. గాని నేను దానిని ప్రక్కన పెట్టి, నా గదిలోనికి వెళ్లి తలుపు మూసికొని, మోకాళ్లూని ప్రార్థించేటప్పుడు పరలోకాన్ని ఎక్కువ చూడగలను మరియు ఖగోళ దర్శిని కంటే నా దేవునికి సమీపముగా యుండగలను".

"దేవుని యొద్దకు రండి అప్పుడాయన మీ యొద్దకు వచ్చును" (యాకోబు 4:8).

## ప్రకృతిలో మనం దేవుని చూడగలము

మామూలుగా మనం రాత్రివేళ ఆకాశములోనికి చూచిన యెడల అక్కడక్కడా చుక్కలను చూడగలము. ఖగోళ శాస్త్రజ్ఞుడు వాటిని చూచి ఆ నక్షత్రములను వాటి పేళ్లను కూడ చెప్పును. నావికుడు అదే నక్షత్రములను చూస్తూ తన ఓడను గమ్యమునకు చేర్చును. దావీదు కూడ అదే అంతరిక్షాన్ని చూచి దేవుని మహిమను కనుగొన్నాడు! (కీర్తన 19:1-6).

మన భౌతిక నేత్రములతో రాత్రి వేళ రెండు లేక మూడు వేల నక్షత్రములను మనము చూడగలము. ఉత్తర ధృవతార, పొలారిస్ మనకు దగ్గరగా యున్నట్లు కనబడును గాని దాని నుండి వెలువడిన వెలుగు మనకు వచ్చుసరికి 407 సంవత్సరములు పట్టునని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. అంతేకాకుండా కొన్ని నక్షత్రములు మనకు 3000 కాంతి సంవత్సరములు దూరములో యున్నాయి.

కుందేళ్లను గూర్చి, నక్కలను గూర్చి మరియు అట్టి జంతువులను గూర్చి మనం అనేక కథలు చదువుదుము. క్రైస్తవులు ఆ జంతువులను చూచి దేవుని యొక్క నమూనాను ఆయన జ్ఞానాన్ని పరికింతురు (సామె 30:24-28). మానవ శరీరమును పరించి దాని యందున్న దేవుని యొక్క అమితజ్ఞానాన్ని గూర్చి ఆశ్చ ర్యపడుదుము. "నీవు నన్ను

కలుగజేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్య మును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను" (కీర్తన 13:14). దేవుని అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్య శక్తియు దేవత్వమును జగదుత్పత్తి మొద లుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలో చించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు'' అని పౌలు చెప్పాడు (రోమా 1:20). నిజంగా అది మన దేవుని ప్రపంచము!

## మన ఆశీర్వాదములలో దేవుని చూడగలము

దేవుని అనుగ్రహము యొక్క నిదర్శన ములు మన చుట్టూయున్నవి. "శ్రేష్టమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతి వర మును పరసంబంధమైనదై జ్యోతిర్మయు డగు తండ్రి యొద్ద నుండి వచ్చును. ఆయన యందు ఏ చంచలత్వ మైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). దేవుని యొక్క అనుగ్రహైశ్వర్యము లేకుండా మనం ఊపిరి పీల్చుకోలేము, గుప్పెడు అన్నం తినలేము, చిరునవ్వును ఆస్వాదించలేము, సూర్యరశ్మిని అనుభ వించలేము.

నీవు దేవుని చూడగోరుచున్నావా? శుద్ధ హృదయము కలిగి యుండుటయే దానికి మార్గము (కీర్తన 17:15; 41:12; 42:1; 63:1,2; 140:13; యోబు 42:5). హృదయం పవిత్రముగా యుంటే ఆత్మీయ నేత్రములు తెరువబడును. దేవుడు ప్రత్యక్షమగును (ఫిలిప్పీ 1:9-11) పాపము సత్యమును మరుగుపరచును (యోహాను 3:19,20; మత్తయి 1:9-11; 1 కొరింధి 2:14,15; తీతు 1:15,16; 1యోహాను 3:6). అజ్ఞానుడు దుష్టత్వము రెండు కలిసే ఉంటాయి.

మన హృదయములను పవిత్రముగా యుంచితే రాబోవు లోకములో దేవుని చూడగలమని మన ప్రభువైన దేవుడు వాగ్దానము చేసారు (యోబు 19:26,27; 1 కొరింధి 13:12; హెబ్రీ 12:14). ఆత్మయైన వానిని మనం చూడగల్గునట్లు మన నేత్రములు ఎట్లు ఎట్లు మార్పు జెందునో అది యింకా ప్రత్యక్షపరచ బడలేదు (1 యోహాను 3:2). అయినను ఆయన యున్నట్లుగానే మనం ఆయనను చూతు మని మన మెరుగుదుము. "ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖ దర్శనము చేయుచుందురు" (ప్రకటన 22:3,4; 5:13,14; 11:16- 19; 2 థెస్స 1:10).


ఇదిగో చూడు! దేవుడున్నాడు!!

– ఎలెన్ వెబ్‌స్టర్

# నీ నామమును స్తుతించెదను

## (I will praise Thy Name)

*- Loy Mitchell*



"యెహోవా నీవే నా దేవుడవు. నేను నిన్ను హెచ్చించెదను. నీ నామమును స్తుతించెదను. నీవు అద్భుతములు చేసితివి, సత్య స్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి" (యెషయా 25:1).

యెహోవాకు స్తుతి కలుగును గాక! ఆయన ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నారు. "శ్రీమంతుడును అద్వితీయుడనగు సర్వాధిపతి యుక్తకాలముల యందు ఆ ప్రత్యక్షతను కనుబరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నారు" (1 తిమో 6:15). ప్రభువు నీ దేవుడై యున్నారా? నీ జీవితమును ఆయన ఏలనిచ్చుచున్నావా? ఈ రోజే ఆయనకు సమర్పించుకొనుము. ఆయన నిన్ను ఆశీర్వదించును. ప్రభువు చేతులలో గాయములను, ప్రక్కలో గాయమును తాను చూచువరకు తోమా పునరుత్థానుడైన ప్రభువును గూర్చి నమ్మలేదు. అప్పుడతను "నా దేవా, నా ప్రభువా!" అని బిగ్గరగా ఒప్పుకొన్నాడు (యోహాను 20:28).

మనము ప్రభువును ఘనపరచి స్తుతించుదాము. అనుదినము మనం పాడే స్తుతి గీతముల ద్వారా.యిది జరుగును. హెబ్రీ పత్రిక లేఖకుడిట్లు హెచ్చరించుచున్నాడు: "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి

ఎల్లప్పుడును స్తుతి యాగము చేయుదము. అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వా ఫలము అర్పించుదము" (హెబ్రీ13:15). పేతురు ఇట్లనుచున్నాడు: "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకర మైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచ బడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" (1పేతురు 2:9). భక్తి, పరిశుద్ధ జీవితము ద్వారా ఆయనను ఘనపరచుము. సంఘముగా కూడి వచ్చి నప్పుడాయనను స్తుతించుము. ఆయన స్తుతినొంద దగినవాడు.

## ఆయన ఆశ్చర్య కార్యములు చేసినారు

1. ఆయన భూమిని, మానవుని సృజించారు (ఆది.కా.1).
2. ఆయన నోవహును అతని కుటుంబమును జలప్రళయము నుండి రక్షించారు.
3. ఆయన ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి రక్షించారు.
4. ఆయన ఇశ్రాయేలీయులకు కానాను దేశము నను గ్రహించారు.
5. ఆయన మన పాపముల నిమిత్తము తన కుమారుని బలియిచ్చారు (2 కొరింథీ 5:21).
6. ఆయన యేసును మృతులలో నుండి లేపారు (1 కొరింథీ 15:1-4).
7. ఆయన మనకు రక్షణమార్గము నను గ్రహించారు (యోహాను 14:6; మార్కు 16:16).

## ప్రభువు యొక్క ఆలోచనలు యదార్థము

పరమందున్న దేవుడు యదార్థవంతుడు. ఆయన నమ్మకమైన దేవుడు. ఆయన నమ్మదగినవాడు. ఆయన శాసనములను, మాటలను మనము నమ్మవచ్చును. యేసు పరమందున్న తండ్రికి చేసిన ప్రార్థనలోని మాటలను గమనించుము. "సత్యమునందు వారిని ప్రతిష్ఠించుము; నీ వాక్యమే సత్యము" (యోహాను 17:17). మానవుని పాపము నుండి సత్యము వేరు చేయగలదు. "మీరు సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32). సత్యమునకు లోబడినప్పుడు ఆత్మశుద్ధి చేయబడును. "మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారై యుండి యొకని నొకడు హృదయ పూర్వకముగాను మిక్కుటముగాను ప్రేమించుడి" (1పేతురు 1:22). మన రక్షణ కర్త యైన దేవుని ఎల్లప్పుడు స్తుతింతుము గాక!

–లోయ్ మిచ్చెల్

# నరకంలో సాతానుడొకడున్నాడు

## (There is a Devil in Hell)

**- *Otis Gatewood***

పరమందొక దేవుడున్నారు ఆయన ఎట్లుంటారు? దేవుడు సర్వశక్తిమంతుడు సర్వజ్ఞాని, సర్వాంతర్యామి, పరిశుద్ధుడు, కృపగలవాడు, దయగలవాడు, ప్రేమించు వాడు క్షమించుటకు సిద్ధముగా యున్న వాడని ఇంతవరకు మనము చూచాము, ఆయన దయా సంకల్పము వలన అన్ని సంగతులను కంట్రోలు చేయుచున్నారు; ఆయన నీతిమంతులకు ప్రత్యేక దీవెనలను గ్రహిస్తారు, దుష్టత్వాన్ని దుష్టుల క్రియలను రద్దు చేస్తారు.

### దేవుడు సర్వశక్తిమంతుడే అయితే దుష్టత్వము ఎందుకు అంత ప్రబలియున్నది?

దేవుడు సర్వశక్తిమంతుడే అయితే, అన్నీ ఆయన ఆధీనములో యుంటే దుష్టత్వము ఎందుకు ప్రబలియున్నది? యని కొందరడుగుతారు. మంచికి భిన్నముగా చెడుగు ఎందుకు పనిచేయుచున్నది? దేవుడు విభజింపబడియున్నారా? లేదా ఆయన అభీష్టాన్ని అమలు చేయలేకయున్నారా? ఈ ప్రశ్నలనడిగేవారు గమనించవలసినది యేమంటే దేవుడు సర్వశక్తిమంతుడే అయినను, శక్తిని వినియోగించేవాడు ఆయన ఒక్కడే కాదని తెలిసికోవాలి. మేలు కొరకు పరలోకమందు దేవుడెట్లున్నారో అట్లే నిశ్చయంగా సమస్త దుష్టత్వానికే కారకుడైన సాతానుడు నరకంలో యున్నాడు. కొందరు దీనిని నమ్మరు. దుష్టత్వము పాపము మానవుని పొరబాట్ల వలన కలిగినవని వారు నమ్ముదురు. అట్టి క్రియలకు అపవాది కారకుడని వారు నమ్మరు. గాని అపవాది ఒకడున్నాడని బైబిలు బోధించుచున్నది. యోబు 1:6–7 లో ఇట్లు వ్రాయబడి యున్నది : "దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆ దినమున అపవాదియనువాడు వారితో కలిసి వచ్చెను. యెహోవా–నీవు ఎక్కడ నుండి వచ్చితివని వానినడుగగా అపవాది – భూమి మీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను".

### అపవాది వాని సామ్రాజ్యముపై అధిపతి :

ఈ లేఖనమును బట్టి సాతానుడు మాటలాడును, తిరుగులాడునని మనం గ్రహించుకోగలము. సాతానుడు గర్జించు సింహము వలె ఎవని మ్రింగుదునా అని వెదుకు తిరుగుచున్నాడని 1పేతురు 5:8 చెప్పుచు

న్నది. అతడు కుయుక్తిపరుడని ఆదికాండము 3:1 చెప్పుచున్నది. అతడు మోసగాడని 2 కొరింథీ 11:3 చెప్పుచున్నది. సాతాను మోసగించుటయేగాక సమస్త బలముతోను నానావిధములైన సూచక క్రియలతోను, మహత్కార్యముల తోను మోసము చేయునని 2 థెస్స 2: 7-9 చెప్పుచున్నది. సాతాను ఈ లోకాధిపతి యని 3 సార్లు క్రీస్తు చెప్పారు. (యోహాను 12:31, 14:30, 16:11). అపవాది ఈయుగ సంబంధ దేవతయని 2 కొరింథీ 4:4 చెప్పుచున్నది. అతడు అంధకార సంబంధమైన లోకనాధుడని ఎఫెసీ 6:12 చెప్పుచున్నది. వాడు దయ్యములకు అధిపతియై తన సామ్రాజ్యమును పాలించును (మత్తయి12:24). వాడు పాలించు దయ్యములు అతని దూతలని చెప్పబడినది (ప్రక 12:7). వాడు అబద్ధికుడని, అబద్ధమునకు జనకుడని, నరహంతకుడని యేసు చెప్పారు (యోహాను 8:44).

## పాపము చేయువారందరికీ సాతానుడు రాజైయున్నాడు :

సాతానుడు తన దూతలపై రాజు మాత్రమే గాక, పాపము చేయు వారందరికీ వాడు తండ్రియు, రాజునై యున్నాడు. అందుకే పాపము చేయు వారితో యేసు "మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులని చెప్పారు" (యోహాను 8:44). ఎలుమ అను గారడీ వానిని అపొ.పౌలు అపవాది కుమారుడాయని సంబోధించాడు (అపొ.కా. 13:10). సాతాను యొక్క క్రియలను చేయువారు ఉగ్రత పిల్లలని ఎఫెసీ 2:3 చెప్పుచున్నది. అక్రమ జీవితాన్ని జీవించు వారు అపవాది పిల్లలని 1యోహాను 3:10 చెప్పుచున్నది. ఈ లేఖనములను బట్టి అపవాది యొక్క సామ్రాజ్యము నరకము ఒక్కటి మాత్రమే కాదని గ్రహించుకోగలము. ఈ లోకములో అపవాదిని బట్టి నడుచుకొనువారు కూడ అతని సామ్రాజ్యమై యున్నారు. అందుకే అపవాది ఈ లోకాధిపతియని 2 కొరింథీ 4:4లో పౌలు చెప్పాడు.

## సాతానుడు ఈ భౌతిక ప్రపంచాన్ని ఏలుట లేదు :

సాతానుడు ఏ రీతిగా ఈ లోకాధిపతియై యున్నాడు? అతడు ఈ లోకమును సృజించలేదు గనుక ఈ భౌతిక ప్రపంచానికి కర్త కాదు. "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని బైబిలు చెప్పుచున్నది (ఆది.కా. 1:1). "ఆకాశమందున్నవియు భూమి యందున్నవియు దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను" అని కొలస్స 1:16 చెప్పుచున్నది. సాతానుడు ఈ భౌతిక ప్రపంచ చలనమును, సూత్రములను పాలించువాడు కాదు గనుక ఆ రీతిగా అతడు ఈ లోకాధిపతి కాదు. "భూమియు దాని సంపూర్ణతయు లోక

మును దాని నివాసులును యెహోవాయే" యని కీర్తన 24:1 చెప్పుచున్నది. "అడవి మృగములన్నియు, వేయి కొండల మీది పశువులన్నియు నావే గదా. కొండలలోని పక్షులన్నిటిని నేనెరుగుదును, పొలము లోని పశ్వాదులు నా వశమై యున్నవి. లోకమును దాని సంపూర్ణతయు నావే యని" దేవుడు చెప్పుచున్నాడు (కీర్తన 50: 10-11). ఈ విశ్వాన్నంతటిని తన శక్తిని బట్టి తానిచ్చిన సూత్రముల చొప్పున దేవుడు చలింపజేయుచున్నారు. ప్రతి పురుగును, ప్రతి పక్షిని; ప్రతి జంతువును, ప్రతి మత్స్యమును తానిచ్చిన ఇంగిత జ్ఞానము చొప్పున దేవుడు పాలించుచు న్నారు. ఈ సూత్రములను సాతానుడు మార్చలేడు. అందువలన ఈ విషయాల్లో అపవాది ఈ లోకాధిపతి కాదు.

## రాజకీయ రాజ్యములన్నిటికి దేవుడే పాలకుడు :

ఈ లోక కార్యములన్నిటి పైనను సాతానుడు సర్వ శ్రేష్ట పాలకుడు కాదు గనుక ఆ విషయంలో అతడు ఈ లోకాధి పతి కాదు. మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచున్నాడని దానియేలు 5:21 చెప్పుచున్నది. ఆయన ఆయా రాజ్యములలో ఎవని స్థాపింపగో రునో వానిని స్థాపించును. "దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి" యని రోమా 13:1 చెప్పుచున్నది. యేసుక్రీస్తు "సమస్తమైన అధిపత్యము కంటెను, అధికారము కంటెను, శక్తి కంటెను, ప్రభుత్వము కంటెను ఈ యుగము నందు మాత్రమే గాక రాబోవు యుగము నందును పేరు పొందిన ప్రతి నామము కంటెను ఎంతో హెచ్చుగా" యున్నవాడని ఎఫెసీ 1:21 చెప్పుచున్నది.

## కుయుక్తితో సాతానుడు పాలించును:

సాతానుడు సృష్టికర్త, సంరక్షకుడు, భౌతిక విశ్వ పాలకుడు కాకపోతే అతడు భూలోక రాజ్యములపై సర్వాధికారి కాక పోతే మరి యే రీతిగా అతడు ఈ లోకాధి పతియై యున్నాడు? సాతాను యెదుట సాగిలపడి నీవే నా దేవుడవు అని చెప్పి వానికి మ్రొక్కేవారిని మనం ఎక్కడోగాని కనుగొనము. అతడు మన దేవుడు కాదని మనందరం నొక్కి చెబుతాము. గాని మన క్రియల ద్వారా అతనిని మనం గుర్తిస్తాము, ఘనపరుస్తాము. అతడెంత కుయుక్తిపరుడు, మోసగాడంటే పాపము మంచి అన్నట్లును, అసత్యమే సత్య మన్నట్లును మనకగుపరుస్తాడు. అతడు సర్వలోకము ను మోసపరచుచున్నాడని ప్రకటన 12:9 చెప్పుచున్నది. పాప భోగములను గూర్చి బైబిలు చెప్పుచున్నది. గాని అవి స్వల్ప కాలమేయని కూడ అది చెప్పుచున్నది (హెబ్రీ 11:25).

## మంచిని పాడు చేయుట ద్వారా పాపము చేతుము :

సాతాను యొక్క కుయుక్తి ఎంత ఘోర

మైనదంటే దేవుడు చేసిన మంచినే మనం దుర్వినియోగం చేయునట్లు మనలను అతడు ప్రోత్సహించును. ఈ లోక భౌతిక సంగతులు మన పోషణకొరకు, వస్త్రముల కొరకు, వసతికొరకు, రాకపోకలకొరకు సృజింపబడెను, గాని ఆయా సంగతులను మన స్వార్థం కొరకే, శారీరక కోరికల కొరకే వినియోగించులాగున సాతానుడు మనలను శోధించును. ప్రతివాడు తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరులుకొల్పబడినవాడై శోధింపబడును" (యాకోబు 1:14). ఈ దురాశను మనం గమనించుకోవచ్చును గాని అది నా యిష్టం అని తలంచుకోవచ్చును. గాని యిట్టి స్వార్థపరమైన దురాశల వెనుకనున్న వాడు అపవాదియే. వాటిని రేకెత్తించి, కోరికలను తీర్చుకొనజేయువాడు సాతానుడే. వాడు మన నాశనమును సంకల్పించును, నడిపించును; మనం పతనమవగా ఆనందించును.

## లోకతత్వాన్ని హెచ్చించుట ద్వారా పాపము చేయుదుము :

మనలను శోధించుటకు అపవాది ఈ లోకసంగతులను వినియోగించుట వలన, "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో వున్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు. అవి లోక సంబంధమైనవే" యని మనకు చెప్పబడినది (1యోహాను 2: 15–16).

మనకు తినడానికి తిండి, ధరించుకొనడానికి వస్త్రమును అవుసరమని ఆయన ఎరిగియున్నాడని క్రీస్తు చెప్పారు (మత్తయి 6:32). గాని అవే మన జీవముకు ముఖ్యమని ఎంచితే పాపము చేయుదుము. "శరీరానుసారమైన మనస్సు మరణము" అని రోమా 8:5 చెప్పుచున్నది. "మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనుడి" యని మనకు చెప్పబడినది (రోమా 12:2). క్రైస్తవులు పైనున్నవాటి మీదనే గాని భూ సంబంధమైన వాటిపై మనస్సు పెట్టుకోకూడదు (కొలస్స 3:2).

మనం భౌతిక విషయాలను గూర్చి, లోకాశలను గూర్చి తలంచుచు శరీరానుసారమైన మనస్సు కలిగియున్నపుడు పరమందున్న దేవుడు గాక సాతానుడు మన తండ్రియని గుర్తించిన వారమవుతాము. గనుక ఈ లోకసంబంధ విషయాలను గూర్చి మృతులైన వారు కొద్ది మంది మాత్రమే. అనేకులు సాతానును వెంబడిస్తారు గనుక అతడు ఈ లోకాధిపతియని వర్ణించబడినది. నరకము సాతాను యొక్క సామ్రాజ్యము. అక్కడ అతడు సంపూర్ణముగా పాలించును గనుక వానిని గూర్చి మనం జాగ్రత్తగా యుండాలి. అతని సేవకులు కాకూడదు.

**–ఓటిస్ గేట్వుడ్**

# దేవుడే మానవునిగా వచ్చినట్లయితే

## (If God became a man)

*- Max Peterson*

దేవుడు మానవునిగా వచ్చినట్లయితే ఆయన నుంచి అద్భుతాలు, మహత్కార్యాలను మనం ఆశిస్తాం. యేసు చేసిన అద్భుతాలు ఈ విషయాన్ని ఋజువు చేస్తున్నాయి.

దేవుడు మానవరూపంలో వస్తే ప్రేమను ఆయన నుండి ఆశిస్తాం. క్రీస్తు చూపిన నిస్వార్ధ ప్రేమ దీనిని ఋజువు చేస్తుంది. ఆయన పాపులను, గురికి చెదిరినవారిని, పశ్చాతాప్తులను, హీనులను, దీనులను అక్కున చేర్చుకున్నారు. ఆయన తన అత్యున్నత ప్రేమను సిలువ మ్రానుపై కనుపరచారు.

దేవుడే మానవునిగా వస్తే సత్యవంతుడైన వ్యక్తిత్వాన్ని ఆయన నుంచి ఆశిద్దాం. ఏది సత్యమో మానవుడు ఎలా వుండాలో దేవుడు చూపుతాడు ఆయన మనమెలా వుండాలో చెబుతాడు. యేసు తన వ్యక్తిత్వం దైవికమైనదనీ మహా గొప్ప ఋజువులను మన ముందుంచారు.

క్రైస్తవ్యం క్రీస్తు చేసిన అద్భుతాల ద్వారా పరీక్షింపబడగలదని నేను నమ్ముతాను. అద్భుతాలు లేకుండా కొత్త నిబంధనను నమ్మగలమా? అద్భుతాలు క్రీస్తు బోధనలను బలపరిచాయి. తన దైవత్వపు నిరూపణ కోసం యేసు అద్భుతాలను చేశారు (యోహాను 10:24,37,38; లూకా 7:20-22). ఈ అద్భుతాలు చారిత్రక వెలుగులో చేయబడ్డాయి. చాలా అద్భుతాలను బహిరంగంగా ఆయన చేశారు. చాలా అద్భుతాలు ఆయన అవిశ్వాసులలో విశ్వాసం పాదుకొల్పడానికి చేశారు. అన్ని రకాల స్వస్థతలు జరిగాయి. స్వస్థత పొందినవారి సాక్ష్యాలు కావలసినన్ని వున్నాయి. ఆయన చేసిన అద్భుతాల విషయమై విరుద్ధమైన భావన లేదు.

క్రీస్తు మృతులలో నుండి లేవడం ద్వారా క్రైస్తవ్యం పరీక్షింపబడిందని నేను నమ్ముతాను. పునరుత్థానము గొప్ప అద్భుతం. అవిశ్వాసుల అభిప్రాయములను పటాపంచలు చేయడానికి చారిత్రక కాలాన్ని వివరించడానికి, ఈ అద్భుతాన్ని విడిచిపెట్టే అవకాశం లేదు. అంతేకాక ఆయన మృతులలో నుంచి లేచిన తరువాత పలు సందర్భాలలో ఆయనను చూసిన వందలాది మంది సంగతేంటి? (1 కొరింథీ 15). సాక్ష్యము స్థిరమైనది మరియు క్రీస్తు యందు విశ్వాసము నిశ్చలమైనది.

-మేక్స్ పీటర్సన్

# యేసును గూర్చిన చారిత్రక ఋజువు
## (Historical Evidence of Jesus)

*- Royce Frederick*

థాల్లస్ అనే సమరయ జాతికి చెందిన చరిత్రకారుడు సుమారు క్రీస్తుశకం 52లో "రోమును" గూర్చి వ్రాశాడు. అతను వ్రాసిన ప్రతులు పూర్తిగా ప్రస్తుతకాలంలో లభించడం లేదు కానీ కొన్ని అంశాలు చెలామణిలో ఉన్నాయి. రెండో శతాబ్దంలో జీవించిన జూలియస్ ఆఫ్రికానస్ థాలస్ రచనలలోని అంశాలను ప్రస్తావిస్తూ సూర్యుడు మరుగైన చీకటి సందర్భాన్ని థాల్లస్ తన చరిత్రల పుస్తకంలో పేర్కొన్నట్లు రాశాడు.

ఈ చీకటి యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడిన మూడు గంటల సమయంలో లోకమంతా చీకటి కమ్ముకోడాన్ని తెలియజేస్తుంది. మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమంతటను చీకటి కమ్మెను (మత్తయి 27:45; మార్కు 15:33 చూడుము). ఆ చీకటిని థాల్లస్ సూపర్ నేచురల్ ఈవెంట్ అస్వభావికంగా కాక ప్రకృతి సిద్ధంగా సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు ఏర్పడే సూర్యగ్రహణంగా అతను పేర్కొన్నాడు. కానీ ఆఫ్రికానస్ దాని గూర్చి వివరిస్తూ ఆ చీకటి సూర్యగ్రహణం కాదని, ఎందుకంటే సూర్యగ్రహణం రోజున పూర్తిగా చంద్రుడు కనిపించడం తటస్థించదని రాశాడు. యేసు పస్కా పండగ రోజున సిలువ వేయబడెనని ఆ రోజు పౌర్ణమి అయినందున చంద్రుడు పూర్తిగా కనిపించాడని తన పరిశీలనలో పేర్కొన్నాడు.


థాల్లస్ క్రైస్తవ్యానికి వ్యతిరేకి. యేసు క్రీస్తు దేవుని కుమారుడన్న విషయాన్ని తాను నమ్మలేదు. ఏదైనా, ఆ చీకటిని గూర్చి వివరిస్తూ ఆ చీకటి యేసు సిలువ మరణమప్పుడు సంభవించిందని నిర్ధారించాడు. థాల్లస్ ఆ చీకటి కారణాన్ని గూర్చి మాత్రమే వాదించాడు గాని దాని వెనుక ఉన్న సత్యాన్ని గురించి తెలుసుకోలేకపోయాడు. కాబట్టి క్రీ॥శ॥ 52లోని రాతల వల్ల ఈ చరిత్రకారుని పరిశీలనలో బైబిల్‌లోని మూడు చారిత్రకాంశాలు సత్యములని నిర్ధారణ అయ్యింది. 1)యేసు మాయా రూపం కాక నిజమైన వ్యక్తి అని. 2) ఆ యేసు సిలువ వేయబడ్డాడని. 3) యేసు సిలువ వేయబడినప్పుడు చీకటి కమ్మిందని ఋజువయ్యింది.

నజరేయుడైన యేసు ఒక పురాణ కథ కాదు. మానవ చరిత్రకారులు యేసు నిజమైన వ్యక్తి అని ఆయన నేలపై నడిచాడని నిర్ధారించారు. క్రొత్త నిబంధన నజరేయుడైన యేసును గూర్చిన సత్యములతో పాటుగా ఆయన దైవిక వ్యక్తిత్వాన్ని వెల్లడి చేస్తుంది. ఈ పేజీల్లోని విషయం యేసు క్రీస్తు దేవుని కుమారుడని (యోహాను 20:31) మనకు సాక్ష్యమిస్తుంది.

- రాయ్స్ ఫ్రెడరిక్

# "నేను మరిచిపోను"
## (I will not Forget)

*- W.A. Holly*



మనం గుర్తుంచుకొనవలసిన సంగతులను ఎన్నిసార్లు మరిచిపోతాము? అనేకులు దేవునికి తమ కుటుంబమునకును యున్న విధిని మరచిపోవుదురు. "నేను మరిచిపోను" అని చెప్పినప్పుడు అందులో కృతనిశ్చయతయున్నది. దేనినైనా సాధించడానికి ధృఢసంకల్పము లేకపోతే ఎవడు యేమీ సాధించలేడు.

మనం మరచిపోవలసిన కొన్ని సంగతులున్నాయి. "వెనుకనున్నవి మరచి ముందున్న వాటి కొరకై వేగిరిపడుచు..." అని అపొ.పౌలు వ్రాసాడు (ఫిలిప్పీ 3:13-14). దావీదు తన భావాన్ని ఈలాగు చెప్పుచున్నాడు.

1) "నీ కట్టడలను బట్టి నేను హర్షించెదను, నీ వాక్యమును మరువక యుందును" అని దావీదు చెప్పాడు (కీర్తన 119:6). మానవ కల్పిత బోధలను, సిద్ధాంతములను మనం మరచిపోవాలి గాని దేవుని వాక్యము మాత్రము మరచి పోరాదు (మత్తయి 15:1-9, హెబ్రీ 4:12).

2) "నేను పొగ తగులుచున్న సిద్దె వలె నైతిని. అయినను నీ కట్టడలను నేను

మరుచుట లేదు" (కీర్తన 119:83). కట్టడలనగా దేవుడిచ్చిన ఆజ్ఞలు. మోషే ధర్మశాస్త్రము అమలులో యున్నంత కాలము యూదులకు అది వర్తించెను. గాని దానిని యేసుక్రీస్తు నెరవేర్చేసారు. ఆయన సిలువపై మరణించినప్పుడు దానిని తొలగించి క్రొత్త నిబంధనను గ్రహించారు (మత్తయి 5:17-18; లూకా 2:44-49; కొలస్స 2:14-17).

3) నా ప్రాణము ఎల్లప్పుడు నా అరచేతిలో ఉన్నది. అయినను నీ ధర్మశాస్త్రమును నేను మరువను (కీర్తన 115:109) క్రొత్త నిబంధన దేవుని ధర్మశాస్త్రమైయున్నది (రోమా 8:1-2; యాకోబు 1:25; 2:12). క్రైస్తవులు మోషే ధర్మశాస్త్రము క్రిందలేరు.


4) "నేను అల్పుడను నిరాకరింపబడిన వాడను. అయినను నీ ఉపదేశములను నేను మరువను" (కీర్తన 119:141). నామకార్థ క్రైస్తవునిగా యుంటే సరిపోదు. యదార్థముగా ఒకడు క్రైస్తవ జీవితము జీవించాలి. దేవుని వాక్యము అందుకు సహాయపడును.

5) "తప్పిపోయిన గొర్రె వలె నేను త్రోవ విడిచి తిరిగితిని, నీ సేవకుని, వెదకి పట్టుకొనుము. ఎందుకనగా నేను నీ ఆజ్ఞలను మరచువాడను కాను" (కీర్తన 119:176) దేవుని బిడ్డయైనవాడు తొలగిపోతే అతడు దేవుని వాక్యమును మరువనివాడైతే తప్పక దేవుని యొద్దకు తిరిగివచ్చును. అయితే దేవుని బిడ్డయైనవాడు వాక్యము నెరిగియు తిరిగిరాకపోతే నిత్యము నశించును (గలతీ 5:4; 1కొరింధీ 9:27, 10:12; లూకా 8:13; హెబ్రీ 4:4-6, 10:25-30).

గొర్రెలు కూడ త్రోవ తొలగిపోవును. వాటిని కనుగొనకపోతే అవి నశించును (మత్తయి 12:6; లూకా 15:1-7; మత్తయి 15:24).

6) "నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము" (కీర్తన 103:3). మన దేవుడు మనలను సమృద్ధిగా దీవించారు. ఆయన చేసిన ఉపకారముల కొరకు నిత్యము కృతజ్ఞత కలిగియుందము, ఆయన నామమును, ఔన్నత్యమును మరువకయుందము.

- డబ్ల్యు.ఎ. హోలీ



# దేవుని దయాళుత్వము
# (The Goodness of God)

*- Otis Gatewood*



పరమందొక దేవుడున్నాడు! ఆయన ఎట్లుంటారు? దేవుడు సర్వశక్తిమంతుడని యిదివరకే తెలిసికొన్నాం. అంటే ఆయన కంటే ఘనమైన శక్తి యేదీలేదు. ఆయన చిత్తము చొప్పున ఆయన ఏమైనా చేయ గలరని దాని యర్ధము. ఆయన శక్తి పరిమితి లేనిది.

నిరంకుశ పాలకుడు, బందిపోటు దొంగల నాయకుడు కొంతమట్టుకు అవ ధుల లేని బలాన్ని ప్రదర్శింపవచ్చును. అయితే దేవుడు నిరంకుశుడా? ఆయన సర్వశక్తిమంతుడు మాత్రమే అయితే ఆయన నిరంకుశుడు కావచ్చును. అయితే దేవుని యదార్ధ బయల్పాటు అయిన బైబిలు దేవుడు దయాళుడు, మంచివాడు అని బోధించుచున్నది. దీని అర్థమేమి టంటే?

## దయాళుత్వము యొక్క నిర్వచనము

ఏదైనా మంచి ప్రయోజనమునకు వుపయుక్తపడునది మంచితనము అని సోక్రటీసు చెప్పాడు. ప్రతివాడు కోరుకోనే దేదో అదే మంచిదని గ్రీకులు చెప్పేవారు. మంచిదైనది, ప్రాముఖ్యమైనది, బలమై నది, ఘనమైనది మరియు అందమైనదని నీయట్సే యనునాయన చెప్పాడు. ఒక

యింటి కున్న బలమైన లక్షణాలను బట్టి అది మంచి యిల్లని, మిత్రుని యొక్క నమ్మకత్వమును బట్టి అతడు మంచివాడని మనం చెబుతాం. లాభనష్టాలున్నా లేకపోయినా, నైతికంగా హితమైనది మంచిది. ఈ విషయంలో దేవుడు సర్వ పరిపూర్ణత యొక్క మొత్తమైయున్నారు.

అందువలన దేవుని యొక్క మంచితనమును నిర్వచించాలంటే, మనం దేవుని యొక్క వివిధ లక్షణములను వెదకాలి. "నిశ్చయముగా దేవుడు దయాళుడై యున్నాడని" కీర్తన 73:1 చెప్పుచున్నది. "ప్రభువా నీవు దయాళుడవు" అని కీర్తన 86:5 చెప్పుచున్నది. "యెహోవా అందరికీ ఉపకారియని కీర్తన 145:9 చెప్పుచున్నది. "దేవుని కృప నిత్యముండును" అని కీర్తన 52:1 చెప్పుచున్నది. యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములు గల వాడని నిర్గమ 34:6 చెప్పుచున్నది.

## దేవుడు పరిపూర్ణుడు గనుక మంచివాడు

దేవుని యొక్క మంచి తనాన్ని ఒక్క మాటలో వర్ణింపవచ్చును. ఆయన పరిశుద్ధుడు! పరలోక మందున్న దూతలు ఆయన యెదుట వంగి, "యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడని" గాన ప్రతిగానములు చేయుదురు (యెషయా 6:3). పరిశుద్ధతను బట్టి దేవుడు మహనీయుడని నిర్గమ 15:11 చెప్పుచున్నది. "దేవుడు తన పరిశుద్ధ సింహాసనముపై ఆసీనుడై యున్నాడని" కీర్తన 47:8 చెప్పుచున్నది. ఆయన తన కార్యములన్నింటిలోను పరిశుద్ధుడు. పరిశుద్ధతయను పదమునకు ప్రత్యేకముగా యుండుట యని భావము. అందువలన ఆ పదము వేరుగా యుండుటను, ప్రత్యేకముగా యుండుటను నిర్దేశించును. దేవుడు పాపము నుండి, పాపి నుండి వేరై ప్రత్యేకముగా యున్నవాడు. తన పరిశుద్ధతలో ఆయన మానవుని నుండి హెచ్చుగా యున్నవాడు. అందువలన హోషేయ 11:9లో "నేను మీ మధ్య పరిశుద్ధ దేవుడను గాని మనుష్యుడను కానని" ఆయన చెప్పారు. పరిశుద్ధత దేవునితో జతకూర్చబడినది. ఆయన మానవుని కంటే ఘనుడు గనుక ఆయన పరిశుద్ధత మానవుని నుండి ఆయనను ప్రత్యేకపరచును. అయినను ఆయన పరిశుద్ధుడు గనుక ఆయన మన ఆదర్శమూర్తియైయున్నాడు. అందువలన "నేను పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి" యను మాటలను మనం గ్రంథములో చదువుతాము. పరిశుద్ధత లేకుండా ఎవడును దేవుని చూడనేరడని హెబ్రీ 12:14 లో వ్రాయబడియున్నది.

## దేవుడు నీతిమంతుడు, యదార్థవంతుడు గనుక మంచివాడు

దేవుని యొక్క పరిశుద్ధత, మంచితనములను ఆయన నీతి న్యాయములతో మనం నిర్వచింపవచ్చును. "ఆయన చర్యలన్నియున్యాయములు, ఆయన నిర్దోషియై

నమ్ముకొనదగిన దేవుడు. ఆయన నీతిపరుడు యదార్థవంతుడు" అని ద్వితీ 32:4 లో చెప్పబడియున్నది. దేవుని నీతి గొప్ప పర్వతముల వలె నున్నదని కీర్తన 36:6 చెప్పుచున్నది.

దేవుడు నీతిపరుడనుటలో ఆయన చర్యలన్నియు న్యాయములని, ఆయనలో న్యాయప్రమాణము మనకున్నదని, దేవుడు చట్ట ప్రకారము చలించునని మనము గ్రహించాలి. ఆయన వంగేవాడు కాదు. పక్షపాతి కాడు గాని యేది న్యాయమో దానిని బట్టియే చలించువాడు. యేది రైటో, దానినే దేవుడు ఎల్లవేళలా జరిగిస్తారు.

దేవుని యదార్థతను గూర్చి చెప్పుకోకుండా ఆయన నీతిని గూర్చి చెప్పుకొనుట అసంభవము. ఈ రెండు విడదీయరానివి. అందువలననే ఆయన నీతిపరుడు. యదార్ధవంతుడని ద్వితీ 32:4 చెప్పుచున్నది. అయన యదార్థవంతుడనుటలో ఆయన మంచి వారికి, చెడ్డ వారికి కూడ తమ క్రియల ఫలమునిచ్చునని తెలిసికోవాలి. అయన స్థాపించును (కీర్త 7:9), సహాయము చేయును (కీర్త 31:1), జవాబిచ్చును (కీర్త 65:5), విమోచించును (కీర్త 34:22). నీతిమంతులకు అనేక దీవెనలిచ్చును, నలిగినవారికి ఆయన మహాదుర్గము (కీర్తన 9:9), బీదలను రక్షించును, ఆదుకొనును (కీర్తన72:12-14), ఆపదలలో నున్నవారిని ఆదుకొనును (యోబు 34:28), విధవరాలి పక్షమున వాదించును (యెషయా 1:14), తల్లి దండ్రి లేనివారికి న్యాయము చేయును (కీర్తన 82:3), ప్రయాసపడువారికి సేద తీర్చును (మత్తయి 11:28), మారు మనస్సు పొందినవానిని క్షమించును (కీర్తన 32:5) మరియు యదార్థపరులను నీతిమంతులుగా తీర్చును (ద్వితీ25:11).

## నీతి న్యాయములు శిక్షను కోరును

అయితే దేవుని నీతి న్యాయములు దుష్టులను ఆయన శిక్షించాలని కోరును. గనుక దుర్నీతిపరులపై ఆయన రౌద్రము రగులుకొనును, వారికి శ్రమయు వేదనయు కలుగునని రోమా 2:8-9 చెప్పుచున్నది. ఆయన అపవాదిని, వాని అనుచరులను శిక్షించకపోతే యదార్థవంతుడు కాడు. దేవుని ప్రతి దండన తీవ్రముగా యుండునని వర్ణించబడినది (కీర్త 58:9), అది భయంకరమైనది (కీర్త 76:7), వినాశకరమైనది (యిర్మి 42:18), భీకరమైనది (హెబ్రీ 12:11). అందువలన దుష్టుల తీర్పును శిక్షయు దేవుని నీతి న్యాయముల భాగమైయున్నది. "భూ జనులకు తీర్పు తీర్చుటకై యెహోవా వేంచేయుచున్నాడు. న్యాయమును బట్టి లోకమునకు తన విశ్వాస్యతను బట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును" అని కీర్త 96:13 చెప్పుచున్నది.

## శిక్ష సరిదిద్దుటకే

దేవుడు దుష్టులకు తీర్పు తీర్చి శిక్షించుట వారిని నాశనము చేయుటకు కాదు

కాని వారిని సరిదిద్దుటకే. వారు తమ దుర్మార్గత నుండి తిరిగి, మార్పు నొంది న్యాయము జరిగించి రక్షించబడుటకే ఆయన శిక్షించును. మరియు ప్రస్తుత మందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునే గాని సంతోషముగా కనబడదు. అయినను దాని యందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధాన కరమైన ఫలమిచ్చును" (హెబ్రీ 12:1). ఆత్మ రక్షింపబడునట్లు శరీరము శిక్షనను భవించునని 1కొరింధీ 5:5 చెప్పుచున్నది.

## పరిపూర్ణ న్యాయము తీర్పులో జరిగించబడును

దుష్టులు తమ దుర్మార్గత నుండి మరలుకొనకపోతే దేవుని యొక్క మహా రౌద్రమును తీర్పులో ఎదుర్కొందురు. 2 థెస్స 1:7-10 ఇట్లు చెప్పుచున్నది. "ప్రభువైన యేసు తన ప్రభావమును కనపరచు దూతలతో పరలోకము నుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవుని నెరుగని వారికి మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచువారిని శ్రమయు, శ్రమ పొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. ఆ దినమున తన పరిశుద్ధుల యందు మహిమ పరచబడుటకును విశ్వసించిన వారందరి యందు ప్రశంసించబడుటకును, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖము నుండియు, ఆయన ప్రభావ మందలి మహిమ నుండియు పారదోలబడి నిత్య నాశన మను దండన పొందు దురు".

దేవుడు నీతి న్యాయములను జరిగించాలంటే ఆయన దుష్టులను శిక్షించాలి. ఏల యనగా దుష్టత్వము, దుర్మార్గత అన్యాయము శిక్షించబడకుండా విడిచిపెట్టబడ కూడదు. అందుకే "మనుష్యుడేమి విత్తునో ఆ పంటనే కోయునవి" బైబిలు చెప్పుచు న్నది (గలతీ 6:7). ఈ లోకంలో తరుచు దుష్టులు, అవరాధులు శిక్షింవబడకుండా తప్పించుకుపోవుచున్నట్లగుపడుచున్నది. గాని తీర్పు దినమందు వారికి తగిన శిక్షను న్యాయబద్ధముగా దేవుడిచ్చును. "ఆయన ప్రతవానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును" (రోమా 2: 5-6).

## దేవుని మంచితనము వివిధములుగా యుండును

దేవుని ఉద్దేశ్యమును బట్టి ఆయన మంచితనము వివిధములుగా యుండును. శిక్షకు పాతులైనవారి యెడల ఆయన ఓరిమి దీర్ఘశాంతము వలె ప్రదర్శింపబడును. "యెహోవా దీర్ఘశాంతుడును కృపాతిశయుడును, దోషమును, అతిక్రమమును పరిహరించువాడును" అయ్యున్నాడని సంఖ్యా 14:18 చెప్పుచున్నది. "యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును, ఆయనను స్తుతించుడి" యని 1దిన 16:34 చెప్పుచున్నది. నలుగగొట్టబడిన వారి యెడలను అణగ

త్రొక్కబడినవారి యెడలను యున్న దేవుని మంచితనము దయాదాక్షిణ్యమని చెప్పబడినది. "ప్రభువా నీవు దయాదాక్షిణ్యములు గల దేవుడవు, దీర్ఘశాంతుడవు, కృపా సత్యములతో నిండినవాడవు" (కీర్తన 86:15).

కీర్తన 103:8-14 ఇట్లు చెప్పుచున్నది : "యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు, దీర్ఘశాంతుడు, కృపాసమృద్ధి గల వాడు. ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడు వాడు కాడు. ఆయన నిత్యము కోపించు వాడు కాదు. మన పాపములను బట్టి మనకు ప్రతీకారము చేయలేదు, మన దోషములను బట్టి మనకు ప్రతిఫలమియ్య లేదు. భూమి కంటె ఆకాశము ఎంత వున్నతముగా ఉన్నదో ఆయన యందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను అంత దూరపరచియున్నాడు. తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తన యందు భయ భక్తులు గల వారి యెడల జాలి పడును. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసే యున్నది. మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు".

## దేవుని మంచితనము కృపలో ప్రకటింపబడినది

శిక్షకు ప్రతిదండనకు పాత్రులైనవారి యెడల దేవుని దయాళుత్వము మహిమాన్వితముగా బయలుపరచబడుచున్నది. అది కృప అని పిలువబడినది. అపరాధులు పాత్రులు కాకపోయినను వారి యెడల చూపబడిన మంచితనము, దయాళత్వమే. కృప వలన అట్టి వారికి జీవము, రక్షణ, నీతిమంతులుగా తీర్చబడే తరుణము, మరణమునకు బదులు జీవము అనుగ్రహించబడుచున్నది.

తీతు 3:5-7లో దేవుని యొక్క కృప బాహుళ్యముల ఘనత ఇట్లు వర్ణించబడినది : "మనము నీతినను సరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగ జేయుట ద్వారాను మనలను రక్షించెను.


మనమాయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులమగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసు క్రీస్తు ద్వారా ఆయన మన మీద సమృద్ధిగా కుమ్మరించెదను".

"ఆహా దేవునిబుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము, ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు. ఆయన మార్గము లెంతో అగమ్యములు!" (రోమా 11:33).

– ఓటిస్ గేట్వుడ్

# సిలువ బయలుపరచు వాస్తవములు
## (Revelations from the Cross)

*- John Stacy*



హెబ్రీ 12:1-2లో పౌలు ఇట్లు వ్రాసాడు: "ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘము వలె మనలను ఆవరించి యున్నందున మనము కూడ ప్రతి భారమును సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసు వైపు చూచుచు మనయెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు" (హెబ్రీ 12:1-2).

మనము ఈనాడు సిలువను వీక్షించిన యెడల కనీసము నాలుగు వాస్తవములు మనకు బయలుపరచబడును.

మొదటిగా పాపము యెడల దేవుని తత్త్వమును సిలువ మనకు బయలుపరచును. పాపము ఒక ఏక్సిడెంటు అని మానవుడు తలస్తాడు. దేవుడు దానిని అసహ్యించుకొంటారు. మానవుడు దానిని ఒక తప్పిదమంటాడు. దేవుడు దానిని గ్రుడ్డితనమంటారు. మానవునికి అదొక బలహీనత గాని దేవుడు దానిని బుద్ధిపూర్వకమంటారు. "పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము". అందువలన పాపమును దేవుడు అసహ్యించుకొంటారు (1యోహాను 3:4). "దురాశ గర్భము

ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును" (యాకోబు 1:15) పాపమును నాశనము చేయు నిమిత్తము దేవుడు క్రీస్తు సిలువను వినియోగించారు. "అపవాది క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను" (1 యోహాను 3:18).

రెండవదిగా తానున్న రీతిగనే పాపము మానవుని బయలుపరచును. సిలువ సందర్భములో మానవుడు తన మత సంబంధ ముసుగును తీసివేసి నరకమునకు పోవువానిగా అగుపడుచున్నాడు. అసూయ చేత యూదులు యేసును అప్పగించిరని పిలాతు ఎరిగియుండెను (మత్తయి 27:18). యేసును సిలువ వేయుమని వారానాడు బిగ్గరగా కేకలు వేసిరి (మత్తయి 27:28). యేసును సిలువ వేసినవారితో పేతురు "దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టుని చేత సిలువ వేయించి చంపితిరి" యని చెప్పెను (అపో.కా. 2:23-24).


మూడవదిగా క్రీస్తు సిలువ దేవుని ప్రేమను మనకు బయలుపరచుచున్నది. అయినను దేవుని మరింత ఘనముగా ఇక్కడ చూడగలము. "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:28). "అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినపుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడ బ్రదికించెను" (ఎఫెసీ 2:4). "యెహోవా దయాళుడు, ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి, ఆయన కృప నిరంతరముండును" (కీర్తన 136:1). దేవుడు ప్రేమయైయున్నారు (1 యోహాను 4:8).

చివరిగా మానవుని నిరీక్షణ యదార్థము కాగలదని క్రీస్తు సిలువ బయలు పరచుచున్నది. పాపక్షమాపణ నిమిత్తము మానవుని నిరీక్షణ యదార్థము కాగలదు. "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7). దేవునితో సమాధానము కలిగియుండవలననెడి మానవుని నిరీక్షణ యదార్థము కాగలదు. కొలస్స 1:20లో పౌలు ఇట్లు చెప్పాడు : "ఆయన సిలువ రక్తము చేత సంధి చేసి ఆయన ద్వారా సమస్తమును అవి భూలోకమందున్నవైనను, పరలోకమందున్నవైనను వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచు కొనవలెననియు తండ్రి అభీష్టమాయెను". చివరిగా నిత్య విశ్రాంతి కొరకున్న మానవుని నిరీక్షణ క్రీస్తు సిలువలో వాస్తవమాయెను. ఏలయనగా మన పౌర స్థితి పరలోకమందున్నది" (ఫిలిప్పీ 3:20).

– జాన్ స్టేసీ

# మనము ఋణస్థులము
## (We are Debtors)

***- John Harris***



రోమా 1:14-18లో అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు : "గ్రీసు దేశస్థులకును గ్రీసు దేశస్థులు కాని వారికిని, జ్ఞానులకును, మూఢులకును నేను ఋణస్థుడను. కాగా నా వలన నైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవునిశక్తియై యున్నది. ఎందుకనిన నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దాని యందు బయలుపరచబడుచున్నది".

గొప్ప అపొస్తులుడైన పౌలు తానొక ఋణస్థుడనని చెప్పుకొనుచున్నాడు. అతడు జ్ఞానులకును మూఢులకును కూడ ఋణస్థుడైయున్నాడు. పౌలు ఏ రీతిగా వీరికి ఋణస్థుడైయున్నాడు? అతడు వారి యొద్ద అప్పు తీసికొని తిరిగి తీర్చలేదా? కాదు గాని పౌలు వారికి సువార్త బోధించుటలో ఋణస్థుడైయున్నాడు. అది నమ్ము వారిని రక్షించుటకు దేవునిశక్తియైయున్నది.

సువార్తను బోధించుటలో పౌలు మాత్రమే గాక క్రైస్తవులందరును, క్రీస్తు సంఘ సభ్యులందరును ఋణస్థులైయున్నారు. ఏలయనగా సంఘము సత్యమునకు, స్తంభమును దాని ఆధారమునై యున్నది. సత్యము మనలను స్వతంత్రుల

నుగా చేయును (యోహాను 8:32). గనుక మనుష్యులు సత్యమును తెలిసికొని దానికి విధేయులయ్యే వరకు పాపము నుండి స్వతంత్రులు కాలేరనునది విదితము. రోమా 6:17 ఇట్లు చెప్పుచున్నది: "మీరు పాపమునకు దాసులైయుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయపూర్వకముగా లోబడినవారై పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి".

నిజానికి క్రైస్తవులు ఋణస్థులైయున్నారు. సర్వలోకమునకు సువార్త బోధించుటకు మనము ఋణస్థులమైయున్నాము. అంతేకాదు దేవుడు పక్షపాతి కాదని ఎరిగినవారమై అందరికీ సువార్త బోధింప బాధ్యులమైయున్నాము.

మొదటిగా తండ్రియైన దేవునికి ఆయన కుమారుడైన యేసుక్రీస్తుకు ఋణస్థులమైయున్నాము. "దేవుడు లోకము నెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతి వాడును రక్షింపబడునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మన మాయనను ప్రేమించుచు న్నాము (1యోహాను 3:16). "అయినను దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8).

క్రైస్తవులు ఒండొరులను గౌరవించి ప్రేమింప బాధ్యులు గనుక వారొకరి కొరకు ఒకరు ఋణస్థులైయున్నారు. "నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారై యుండి యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కుటముగాను ప్రేమించుడి" (1 పేతురు 1:23). సహోదరులను ప్రేమించుడి యని వాక్యము చెప్పుచున్నది (1 పేతురు 2:17).

క్రీస్తు వధువైన సంఘమును గౌరవించుటకు మనము ఋణస్థులమైయున్నాము. లేఖనములను మనకిచ్చిన పరిశుద్ధాత్మకును, అపొస్తలులకును మనము ఋణస్థులమైయున్నాము. సత్య సువార్తికులకు, మంచి మాదిరి గల క్రైస్తవులకు మనము ఋణస్థులమై యున్నాము. యేసు ప్రభువు యొక్క వర్ణణాతీతమైన కృపకు మనము ఎల్లప్పుడు ఋణస్థులమై యున్నామని మరచిపోరాదు.


– జాన్ హేరిస్



# అందరు ఒకే చోటికి పోవుదురా?


## (All are going to the Same Place?)

*- Gary Colley*



క్రైస్తవులమని చెప్పుకొనేవారిలో అనేకులు ఐక్యతను గూర్చి సుముఖముగానే యుందురు. మంత సంబంధ నాయకులు కూడ ఐక్యతను గూర్చి తరచు ఉపన్యసించుదురు. ప్రణాళికలను ప్రచురింతురు. వారి ప్రయత్నములు వెంటనే ఆవిరియై పోయినను, అట్టి ఆలోచన కలిగియున్న వారు అభినందనీయులు.

ఐక్యతను గూర్చి ఆలోచించేవారు సాధారణంగా సంఘీభావమును గూర్చియే తలంతురు. Union వేరు Unity వేరు. సంఘీభావము (Union)అనగా రెండు పిల్లుల తోకలను ముడివేసిన యట్లుండును. వాటి మధ్య కొంతసేపు సంఘీభావమున్నను ఏకత్వముండదు. ఆయా సందర్భాలలో కొన్ని డినామినేషన్లు, అంతర్డినామినేషన్లు ఒకదానితో మరొకటి కలసి పోయినను, ఆ వార్త ప్రకటింపబడగానే వారి భేదాభిప్రాయములు బట్టబయలగును. అయితే నిజమైన ఐక్యత డినామినేషన్లకు చెందినట్టిది కాదని మనము గ్రహించాలి.



## అందరు ఒకేచోటికే పోవుదురా?

భక్తిపరులందరు ఒకేచోటికి పోవుదురని యభిప్రాయపడే వారిలో కూడ, వారిలో వారికి ఖరీదైన బిల్డింగులు, ప్రమాణ పుస్తకములు, ప్రచురణాలయములు, ముద్రణలు, రక్షణను గూర్చిన విభిన్నమైన బోధలు, భిన్నమైన ఆరాధన విధానములు భిన్నమైన నామములు కలిగియుందురు. ఒకే వూరిలో వేర్వేరు చర్చి బిల్డింగులు వారు కట్టుదురు. చిన్న వూరైనా వేర్వేరుగా వారు కట్టుదురు. వారి ఐక్యత యదార్థ మైనదైతే వారందరికీ ఒక్క బిల్డింగు చాలును!

ఈ మతశాఖల బోధ యేమంటే రక్షింపబడాలంటే ఒకడు ఏ సంఘ సభ్యుడు, చివరకు వారి సంఘసభ్యుడు కూడా కానక్కరలేదు. బైబిలుకు భిన్నమైన బోధలు చీలికల నేర్పరచును. అవి దేవుని పనికి అభ్యంతర కారణములగును (లూకా 19:10; యోహాను 14:6; మత్త 28: 18-20). ఈ భక్తి గల ప్రజల మధ్య యున్న బేధముల వలన ఈ లోకము గజిబిజియగుచున్నది. వారి బోధలు స్వ విరుద్ధములు, సందేహాస్పదములు, నిజానికి యదార్థ ఐక్యతను కోరుకొనువారికి మరణకరములు. మన ప్రభువు తన శిష్యులను గూర్చి తండ్రికి ప్రార్థించి నప్పుడు ఇదే యభిప్రాయములను ఆయన కలిగి యుండెను : "మరియు నీవు నన్ను పంపి తివని లోకము నమ్మునట్లు తండ్రీ, నా యందు నీవును నీ యందు నేనును వున్న లాగున వారును మన యందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు; వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచువారందరు ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నానని" యేసు తండ్రి యైన దేవునికి ప్రార్థించెను'' (యోహాను 17:20-21).

– గేరీ కోలీ

# యేసు ఎవరు?

## (Who is Jesus?)

***- Donald Z. Underwood***

**పరిచయము :**

దిగువ నుదహరించిన లేఖన భాగములో యేసు తన్ను గూర్చి ప్రజలేమనుకొనుచున్నారని అడిగారు.

"యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతమునకు వచ్చి మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యుల నడుగగా వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలియా అని యు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నా రనిరి. అందుకాయన మీరైతే నేను ఎవడ నని చెప్పుకొనుచున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు – నీవు సజీవు డగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు సీమోను బర్ "యోనా నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపర చెనే కాని నరులు నీకు బయలుపరచ లేదు" అనెను (మత్తయి 16:13–16).

ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతము విగ్రహారాధనతో నిండియుండెను. వారి విగ్రహములు రాతితోను, చెక్కతోను చేయబడియుండెను. గాని యేసు సజీవుడగు దేవుని కుమారుడని పేతురు ఒప్పుకొనెను. ఈ గొప్ప సత్యముపై ఆధారపడి క్రీస్తు రాజ్యము స్థాపింపబడును. మరియు అది విశ్వవ్యాప్తమగును.

### యేసును గూర్చి లోకము ఏమనుకొనెను?

యేసు హతుడైన బాప్తిస్మమిచ్చు యోహానని కొందరు తలంచారు. హేరోదు కూడ అట్లే తలంచాడు (మత్తయి 14:1–2). మరికొందరు ఆయన ఏలియా యనియు లేక యిర్మియా అనియు తలంచారు. అయితే యేసు ఈ మంచివారిలో ఒకడు కాదు. వారు దేవుని సేవకులే అయినను యేసువారిలో ఒకడు కాదు. యేసు ఒక మంచి బోధకుడని, లేక యూదుల రబ్బీ యని తలస్తారు. మరికొందరేమో అబద్ధ ప్రవక్తయగు మహమ్మదు యొక్క మార్గము సరళము చేయువాడని కూడ చెబుతారు.

### అయితే యేసున గూర్చి అపొస్తలులేమన్నారు!

"మీరైతే నన్ను గూర్చి యేమనుకొనుచున్నారని" యేసు తన శిష్యులనడిగారు. అందుకు సీమోను పేతురు – నీవు సజీవు

దగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని చెప్పాడు. అప్పుడు యేసు "సీమోను బర్ యోనా నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేగాని నరులు నీకు బయలుపరచలేదు. మరియు నీవు పేతురువు. ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 16: 15-18).

## యేసే దేవుడు

అపొస్తలులు ముఖ్యముగా ఈ సందర్భములో పేతురు యేసు దేవుడనెను. ఈ గొప్ప సత్యమును తండ్రియే అపొస్తలులకు బయలుపరచెనని యేసు చెప్పారు. యేసు దేవుడని తోమా ప్రకటించాడు (యోహాను20:28). ఆయన "మహా దేవుదును మన రక్షకుడునైన యేసు క్రీస్తని" పౌలు కూడ వక్కాణించాడు" (తీతు2:13). యేసు మానవాళి యొక్క గొప్ప దేవుడును, రక్షకుడునని పౌలు గ్రహించాడు. యేసు "నిజమైన దేవుడును, నిత్యజీవమునైయున్నాడని" యోహాను చెప్పాడు (1యోహాను 5:20). యేసు లేకుండా మనకు జీవము లేదు, పరలోక నిరీక్షణ లేదు. గనుక యేసు దేవుడైయున్నారు. ఆయనే మన రక్షకుడు.

"మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయననని గ్రహించునట్లు మీరును, నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు. నాకు ముందుగా ఏ దేవుడును లేడు. నా తరువాత ఏ దేవుడును వుండడు. నేను నేనే యెహోవాను. నేను తప్ప వేరొక రక్షకుడు లేడు" (యెషయా 43:10-11).

## యేసు తన సంఘ నిర్మాణకుడు

యేసు తన సంఘమైన రాజ్యమును నిర్మింతునని మత్తయి 16:18లో చెప్పారు. "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పారు. మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని కూడ ఆయన చెప్పారు. యేసు సజీవుడైన దేవుని కుమారుడు (దేవుడు) అనే గొప్ప సత్యముపై మన ప్రభువు సంఘము విశ్వవ్యాప్తముగా నిర్మించబడును. సంఘ నిర్మాణకుడుగా యేసు తన శరీరమైన సంఘమునకు శిరస్సైయున్నారు. "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొలస్స 1:18).

యేసు తన ఆలయమైన సంఘమునకు ప్రధాన యాజకుడును, పరిచర్య చేయువాడునైయున్నారు. "మేము వివరించుచున్న సంగతులలోని సారాంశమేమనగా, మనకు అట్టి ప్రధాన యాజకుడు ఒకడున్నాడు. ఆయన పరిశుద్ధాలయమునకు, అనగా మనుష్యుడు గాక ప్రభువే స్థాపించిన నిజమైన గుడారమునకు పరిచారకుడై

యుండి పరలోకమందు మహామహుని సింహాసనమునకు కుడి పార్శ్వమున ఆసీనుడాయెను" (హెబ్రీ 8:1-2). యేసు సంఘమునకు సర్వము ఆయనే.

## ఆయన మాటలే ఆత్మీయ అధికారవాక్కులు

యేసు దేవుడని పేతురు ఒప్పుకొనిన తరువాత, "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను. నీవు భూలోకమందు దేని బంధింతురో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో, అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను. అటు పిమ్మట తాను క్రీస్తునని యెవనితోను చెప్పవద్దని ఆయన తన శిష్యులకు ఖండితముగా ఆజ్ఞాపించెను" (మత్తయి 16:19-20).

ఇంకొక మాటలో ఆయన మాటలే ఆత్మీయ విషయాల్లో అధికారవాక్కులని యేసు చెప్పారు. నీవు భూలోకమందు దేని విప్పుదువో లేక బంధింతురో అది పరలోకమందు విప్పబడును, బంధింపబడునని చెప్పుటలో అతడు పలుకు మాటల యొక్క మూలము దేవుడే. అందుకే పేతురిట్లు వ్రాసాడు : "ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనము పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" యని ప్రాసాడు (2 పేతురు 1:20-21). ప్రతి లేఖనము పరిశుద్ధాత్మావేశము వలన కలిగినదని పౌలు తిమోతికి వ్రాసాడు (2తిమో 3:16-17).

ప్రకటన 22:18-19 లో యోహాను ఇట్లు వ్రాసాడు : "ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండా చేయును". గనుక క్రీస్తువాక్యవే మన జీవితమునకు మార్గదర్శియై యున్నది.

## ముగింపు

యేసు ఎవరు అను ప్రశ్నకు జవాబును మనము తెలిసి కొన్నాము. యేసు ఆయనకు వేరే అయిన వ్యక్తి అయ్యుండవచ్చునని లోకము తలంచెను, తలంచును. రెండవదిగా ఆయన దేవుని కుమారుడని అనగా దేవుడని అపొస్తలులు ఒప్పుకొన్నారు. తదుపరి ఆయన తన సంఘమును కట్టుదునన్నారు. తన సంఘమును నిర్మించారు. చివరిగా నేడు క్రీస్తు వాక్యమైన క్రొత్త నిబంధనయే మనకు మార్గదర్శియైయున్నది. ఉండాలి.

– డోనాల్డ్ అండర్‌వుడ్

# నీవు ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా?

## (Do you Love the Law?)

*- Jonnie Hutchison*




దేవుని వాక్యమును గూర్చి కీర్తనాకారుడు ఇట్లు పలికాడు : "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" (కీర్తన 119:97). కీర్తనాకారుడు దేవుని వాక్యమును ప్రేమించాడు. దినమెల్ల అతడు దానిని ధ్యానించేవాడు. దేవుని వాక్యమును పఠించి ధ్యానించుటకు వారములో ఎన్ని గంటలు నీవు వెచ్చించుదువు? నీవు దేవుని ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా? దినమెల్లా దానిని ధ్యానించుచున్నావా?

విచారం యేమంటే ఆదివారమున ఆరాధనకు వచ్చినప్పుడు మాత్రమే అనేకులు తమ బైబిలును తెరచుదురు. గాని తన యింటిలో ఎన్నడు బైబిలును చదువరు. అది సరిపోవునా? దేవుని వాక్యము యెడల నీకున్న యదార్థమైన ప్రేమను అది చూపించుచున్నదా? దేవుని ధర్మశాస్త్రమును ఎరుగకుండా ఎవడు దానిని ప్రేమించలేదు.

నేడు జీవించుచున్న ప్రతి వ్యక్తి దేవుని చట్టమైన క్రొత్త నిబంధనకు బద్ధుడైయున్నాడు. అంత్యదినమందు మనందరికి తీర్పు తీర్చునది అదియే (యోహాను 12:48). అయినను అనేకులు దానిని గూర్చి ఎరుగకున్నారు. వారి జీవితములో ప్రాముఖ్యమైన నిర్ణయములను క్రొత్త నిబంధనను బట్టి గైకొనరు. అందువలన కాని సంగతులను ఎంచుకొంటారు. తత్ఫలితముగా వారి ఆత్మలకు నిత్యత్వములో హాని కలుగజేసికొందురు. "నా జనులు జ్ఞానము లేనివారై నశించుచున్నారు" అని హోషేయ పలికిన మాట నేటికిని యదార్థమే (హోషేయ 4:6).

నీవు దేవుని ధర్మ శాస్త్రమును ప్రేమించువాడవైతే దానిని పఠించుటకు, తెలిసికొనుటకు తప్పక ప్రయత్నము చేయుదువు. దేవుని వాక్యమును బట్టి



విరుద్ధముగా నడుచుకొనుచు దానిని ప్రేమించుచున్నానని ఎవడును చెప్పనేరడు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని యేసు అందుకే చెప్పారు (యోహాను 14:15). యేసు ఆజ్ఞాపించిన వాటిని చేయకుండా ఎవడును ఆయనను ప్రేమించలేడు. ఆ రీతిగానే మన ప్రేమను ఆయన యెడల వ్యక్తపరచగలము.

"మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" అని క్రొత్త నిబంధన చెప్పుచున్నది (1 యోహాను 5:3). దేవుని వాక్యమును ఎరిగియుండియు దానిని ఉల్లంఘించుటకు నిశ్చయించు కొనినవాడు బుద్ధిపూర్వకముగా పాపము చేయుచున్నాడు. ఏలయనగా "మనము సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలియికను ఉండదుగాని, న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు ఇకను ఉండును" (హెబ్రీ 10:26-27).


మనలో ప్రతివాడు దేవుని వాక్యమును గ్రహించి, విధేయులై దానిని ప్రేమించువాడై యుండవలెనని మా యొక్క నిరీక్షణ. దేవుని వాక్య మును ప్రేమించుట వలన కలుగు ఆశ్చ ర్యమైన ఫలితములను గూర్చి కీర్తనాకారు డిట్లు వ్రాసాడు : "నీ ధర్మ శాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు'' (కీర్తన 119:165).

దేవుని వాక్యము భారమైనది, కఠినమైనదని తలంచుట కంటే, అది మన జీవితములనెట్లు మార్చునో తలంచవలసియున్నది. అది ఎన్నడు మనకు మేలు చేయును. దేవునితో ఇప్పుడును, నిత్యమును సమాధానము కలిగియుండుటకు దేవుని ధర్మశాస్త్రము మనకు సహాయము చేయును. "ప్రభువా నేను నీ వాక్యమును ప్రేమించుచున్నానని" నీవు చెప్పగలవా?

– జానీ హచ్చిసన్

# యేసు దేవుడైయున్నారు
## (The Deity of Jesus)

*- Jerry Bates*



లేఖనాల్లో యున్న త్రిత్వమును గూర్చి అర్థము చేసికొనాలంటే చాల కష్టమే. అది స్వవిరుద్ధముగా యున్నట్లగుపడుచున్నది. దేవుడు ఒక్కడే అయ్యుండి ముగ్గురు మూర్తులై ఎట్లుంటారు? ఈ ప్రశ్నకు ప్రజలు వివిధములుగా స్పందిస్తారు. కొందరు బహిరంగముగా దానిని కాదంటారు. కొందరు వివిధములుగా భావార్థము చెప్పుటకు ప్రయత్నిస్తారు. మరి కొందరు నాకెందుకులేయని ఆ సమస్యను పెద్దగా పట్టించుకోరు. అయితే ఈ సమస్యను శాశ్వతముగా పరిష్కరించాలని మనము కోరుకుంటాము. అయినను పరిష్కారము దొరుకదు.

త్రిత్వమును మనం అర్థము చేసికొనలేము. గనుక అది సత్యము కాదని కొందరు వాదిస్తారు. దానిని నమ్ముటకు వారు నిరాకరిస్తారు. అయితే దేనినయినా మనం అర్థము చేసికొనలేకపోతే, అది సత్యము కాకపోదు. ఉదాహరణకు ఒండొరుల భావములను మనం అర్థము చేసికొనలేము. ప్రేమ అంటే యేమిటి? అదొక సమస్య కాదు. గాని దానిని పూర్తిగా గ్రహించుకోలేము. అదొక మర్మము. ఎల్లకాల మందు మర్మము. అయితే ప్రేమ ద్వేషము అనే భావములు లేనట్లేనా? కానే కాదు. వెలుగును గ్రహించుకొనుట భౌతిక శాస్త్రముకు సమస్యే, అయినను వెలుగున్నది.

త్రిత్వము యొక్క సిద్ధాంతములో

యున్న ముఖ్య భాగము యేదంటే యేసుకును దేవునికిని యున్న సంబంధము. మరియు యేసు యొక్క అవతారము. అనేకులు యేసు దేవుడు కాదంటారు. లేదా తండ్రియైన దేవుని కంటె తక్కువైన వాడంటారు. ఈ వ్యాసములో ఇంత పెద్ద అంశాన్ని వివరించుటకు సమయము, స్థలము చాలదు. గాని యేసు యొక్క దైవత్వాన్ని గూర్చి కొన్ని ప్రాముఖ్య సంగతులను గ్రహించుకొందాము.

## యేసు సృష్టికర్త

తండ్రియైన దేవునితో కలిసి యేసు సృష్టి కార్యక్రమములో పాల్గొన్నారని అనేక లేఖనములు తెలియ జేయుచున్నవి (యోహాను 1:3; కొలస్స 1:15–17). దేవుడొక్కడు మాత్రమే దేనినైనా సృజించగలరు. గనుక యేసు దేవుడైయున్నారు. తండ్రి యెట్లో అట్లే యేసు కూడా దేవుడే.

## యేసు మార్పులేనివాడు

“యేసు క్రీస్తు నిన్న, నేడు ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును” (హెబ్రీ 13:8). యేసును గూర్చి చెబుతు తండ్రియైన దేవుడిట్లు పలికెను : “ప్రభువా నీవు ఆది యందు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీ చేతి పనులే. అవి నశించును గాని నీవు నిలిచియుందువు. అవన్నియు వస్త్రము వలె పాతగిలును. ఉత్తరీయము వలె వాటిని మడిచివేతువు. అవి వస్త్రము వలె మార్చబడును గాని నీవు ఏకరీతిగనే యున్నావు. నీ సంవత్సరములు తరుగవు” (హెబ్రీ 1:10–12). దేవుడొక్కడు మాత్రమే మార్పులేనివాడు. గనుక యేసు దేవుడైయున్నారు. ఆయనలో మార్పులేదు.

## యేసు నిత్యుడు

ఆయన నిత్యుడని లేఖనములు ఉద్ఘాటించుచున్నవి. ఆయన ఈ లోకములో జన్మించినప్పుడు తన ఉనికిని ఆరంభించలేదు; సరిగదా ఆయన తన్ను తాను తగ్గించుకొని శరీరధారియై ఉద్భవించారు. యేసు ఆదియందుండెను. దేవుడైయుండెను. సమస్త సృష్టిని జరిగించెను. ఆయన దేవునితో ఉండెను (యోహాను 1:1). ఆయన ఎల్లప్పుడు “నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతియైయుండెను” (యెషయా 9:6). నిత్యుడగు తండ్రి యనగా ఆయన నిత్యత్వమునకు తండ్రి యని అర్థము. ఆయన నిత్యము ఉండువాడు. ఉండుననువాడు. ఏలయనగా ఆయన “పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ప్రత్యక్షమగుచుండెను” (మీకా 5:2). దేవుడొక్కడు మాత్రమే నిత్యుడు. యేసు నిత్యము ఉండువాడు, దేవుడు!

కొంతమట్టుకు యేసు భూమి మీద వున్నప్పుడు తన దైవశక్తిని ఇష్టపూర్వకముగా పరిమితి చేసికొన్నారు. అందు వలన ఆయన భూమి మీద వున్నప్పుడు తండ్రియైన దేవునికి పరిపూర్ణముగా విధేయుడై యున్నట్లాయనను గమనించగ

లము. అందుబట్టి ఆయన దేవుడు కాదని అర్థము కాదు. "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకోలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" (ఫిలిప్పీ 2:6-7). ఈ లేఖనములో యేసు నరావతారి కాకముందు తండ్రియైన దేవునితో సమానుడుగా వుండెనని, మానవునిగా అవతరించినప్పుడు ఇష్టపూర్వకముగా దైవత్వ ఘనతల నుండి రిక్తుడాయెనని పౌలు బోధించుచున్నాడు.

## భూమిపై యున్నప్పుడు యేసు దేవుడు

అయినను ఆయన భూమిపై యున్నప్పుడు కూడ యేసు దేవుడైయుండెను. ఆయన ఒక ప్రవక్త మాత్రమే కాదు. ఆయన దేవుని నుండి వచ్చిన ఒక వర్తమానము లేక దిగువస్థాయి కలిగిన వర్తమానికుడు కాదు. వాక్యమైన దేవుడు శరీరాకారముతో యున్నపుడు దేవుని యొక్క సర్వ సంపూర్ణత కలిగియుండెను. "ఏలయనగా దేవత్వము (దేవుని) యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తు నందు నివసించుచున్నది" (కొలస్స 2:9). దేవుని కుమారుడైన యేసు సంపూర్ణముగా (శరీరాకారముతో) దేవుడై యుండెనని మనము గ్రహించుకోవాలని పౌలు బోధించుచున్నాడు. దైవ మానవుల మిళితమే యేసు క్రీస్తు. ఆయన సంపూర్ణముగా దేవుడు. "సర్వ పరిపూర్ణత" (గ్రీకు భాషలో Pleroma) అనగా దేవుని కుండిన సర్వ శక్తి, సర్వ లక్షణములు కలిగియుండుట. క్రీస్తు వాటన్నిటిని కలిగియుండుట. ఇంకొకమాటలో దేవుని కేమైతే లక్షణములుండెనో వాటన్ని టిని యేసు క్రీస్తు పరిపూర్ణముగా కలిగి యుండెను.

## లేఖనములలో కుమారుడైన యేసు దేవుడని పలుమార్లు సంబోధించ బడెను :

యూదులు ఏకైక దేవుని యందు బలముగా నమ్మువారు గనుక యిది చాల ప్రాముఖ్యమైనది. దేవుడొక్కడే యని వారెరుగుదురు. అయినను యేసే దేవుడని కూడ వారంగీకరించారు. యేసే "నిజమైన దేవుడును, నిత్యజీవమునైయున్నాడని" యోహాను ప్రకటించాడు (1 యోహాను 5:20). యేసు "సర్వాధికారి యైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు" అని పౌలు తెలియజేయుచున్నాడు (రోమా9:5). క్రైస్తవులుగా మనము "మహాదేవుడును మన రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నాము" (తీతు 2:13). ఇక్కడ యేసు దేవుడును, రక్షకుడునని సంబోధింపబడిన సంగతి గమనించుము. తండ్రియైన దేవుడు కుమారుని గూర్చియైతే, దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచునది" యని సంబోధించారు (హెబ్రీ 1:8). యేసు పునరుత్థానుడైన తరువాత తన అపొస్తలులందరికి

ప్రత్యక్షమవ్వగా, తోమా ఆయనను "నా దేవా, నా ప్రభువా" యని ఒప్పుకొన్నాడు (యోహాను 20:28). దేవుడు అను పదము Thoes అను గ్రీకుపదమైయున్నది. ఇదే పదము తండ్రియైన దేవునికి కూడా వాడబడినది. ఇంకా యేమంటే తోమా యేసును అట్లు సంబోధించి ఆరాధిస్తే, యేసు అతనిని గద్దించలేదు, అతనికి అభ్యంతరము చెప్పలేదు. అందువలన తాను దేవుడనని యేసు చేసిన బోధలను అది సమర్థించుచున్నది (యోహాను 10:32-33).

## యేసు ఆరాధనీయుడు

అంతే కాదు, ఈ లోకమందుండగా ఆరాధననంగీకరించారు. దేవుని తప్ప మరెవరినీ ఆరాధింపరాదని పాత నిబంధన ఖండించినది (నిర్గమ20:1-4; ద్వితీ 5:6-9). మానవుడెవడు ఆరాధనీయుడు కాదు (అపో.కా. 10:25-26; 14:11-15). దేవదూతలు కూడ ఆరాధింపబడ రాదు (ప్రక 22:8-9). అయినను సరే యేసు ఆరాధనను స్వీకరించారు (మత్తయి 8:2; 9:18; 15:25; 20:20). ఆయన పునరుత్థానుడైన తరువాత కూడ ఆరాధనను స్వీకరించారు (మత్తయి 28:9,17).

## దేవుడొక్కడే ఆరాధింపబడాలి:

యేసు ఆయన మరణమునకు ముందు, తరు వాత కూడ ఆరాధనను స్వీకరించారు గనుక ఆయన దేవుడని ఆయన ఎరిగి యుండి ఆరాధనను స్వీకరించారు. ఆయన దేవుడని మిగతావారికి కూడ ఎరుకయే. గనుక యేసు భూమి మీద యుండగా ఆయననారాధించుట యోగ్య మైతే, ఆయన మహిమపరచబడిన తరు వాత కూడ ఆయననారాధించుట మరింత యోగ్యమైనదే.

ఆయనను ఆరాధించు వారు తండ్రిని ఆరాధించాలని కూడ ఆయన చెప్పారు. ఉదాహరణకు ఆయన నేర్పిన మాదిరి ప్రార్థన (మత్తయి 6:6; 8-9), తదుపరి ఆయన సమరయ స్త్రీతో, "అమ్మా ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములో నైనను మీరు తండ్రిని ఆరాధింపరు.... అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది. తన్ను ఆరాధించువారు అట్టి వారే కావలెనని తండ్రి కోరుచున్నాడు" అని చెప్పారు (యోహాను 4:21-23).

## దేవుడని తన్ను గూర్చి యేసు చెప్పుకోలేదా?

తాను దేవుడనని యేసు ఎన్నడు చెప్పుకోలేదని కొందరు విమర్శకులు చెబుతుయుంటారు. నిజానికి యేసు దేవుడనని చెప్పుకొన్నారు. ఆయన విరోధులు ఆయన తన్ను గూర్చి చెప్పుకొనే వాస్తవాన్ని ఎరిగి యున్నారు. "ఆయన విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమే గాక దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి తన్ను దేవునితో

**సమానునిగా** చేసికొనెను గనుక ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంప వలెనని మరి ఎక్కువగా ప్రయత్నము చేసిరి" (యోహాను 5:17-18).

"యేసు తండ్రియొద్ద నుండి అనేకమైన మంచి క్రియలను మీకు చూపితిని; వాటిలో ఏ క్రియ నిమిత్తము నన్ను రాళ్లతో కొట్టుదురని వారినడిగెను. అందుకు యూదులు నీవు మనుష్యుడవై యుండి **దేవుడనని చెప్పుకొనుచున్నావు** గనుక దేవ దూషణ చేసినందుకే నిన్ను రాళ్లతో కొట్టుదుము గాని మంచి క్రియ చేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి" (యోహాను 10:32-33).

"అందుకు యూదులు మాకొక నియమము కలదు; తాను **దేవుని కుమారుడనని ఇతడు చెప్పుకొనెను** గనుక ఆ నియమము చొప్పున ఇతడు చావవలెనని అతనితో (పిలాతుతో) చెప్పిరి" (యోహాను 19:7).

"అయితే ఆయన ఉత్తరమేమియు చెప్పక ఊరకుండెను. తిరిగి ప్రధాన యాజకుడు పరమాత్మని కుమారుడవైన క్రీస్తువు నీవేనా? అని ఆయననడుగగా యేసు, అవును నేనే; మీరు మనుష్య కుమారుడు సర్వశక్తుని కుడి పార్శ్వమున కూర్చుండుటయు ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు చూచెదనని చెప్పెను. ప్రధాన యాజకుడు తన వస్త్రములు చింపుకొని మనకు ఇక సాక్షులతో పని యేమి? ఈ దేవదూషణ మీరు విన్నారు కాదా? మీకేమి తోచుచున్నదని అడుగగా వారందరు మరణమునకు పాత్రుడని ఆయన మీద నేరస్థాపన చేసిరి" (మార్కు 14:61-64).


యేసు యొక్క నోటి నుండి వచ్చిన మరి రెండు మాటలను గమనించుడి. యోహాను 10:30లో "నేనును తండ్రియు ఏకమైయున్నామని చెప్పెను". తాను దేవుడైతే తప్ప భక్తి గల యూదుడెవ్వడు అట్లు చెప్పుకోడు. "నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడని" యోహాను 14:9లో ఆయన మరల చెప్పెను. నిజానికి దేవుని యొక్క భౌతిక ప్రత్యక్షతను గూర్చి యేసు ఇక్కడ చెప్పలేదు. ఏలయనగా దేవునికి భౌతిక స్వరూపము యేమీ లేదు. ఆయనకు భౌతికదేహము లేదు. గాని దేవుని యొక్క లక్షణములన్నియు తాను కలిగియున్నానని యేసు చెప్పుకొనెను.

నిజం చెప్పాలంటే అతి క్లిష్టమైన అంశముపై యిది చాల చిన్న వివరణయే. అయితే యేసు పరిపూర్ణ దేవుడని ఎవడు శంకించనవుసరం లేదు. తండ్రి ఎంతైతే దేవుడో యేసు కూడ అంతే దేవుడు. యిది బైబిలులో యున్న గొప్ప బోధయైయున్నది. మన పాపములకు పరిహారమునను గ్రహించుటకు దేవుడు శరీరధారి యాయెను (1 యోహాను 4:2). యేసును దేవుని కంటే తక్కువ వానిగా చిత్రీకరించుటకు మనమెన్నడు ప్రయత్నించరాదు. ఏలయనగా ఆయన దేవుడని బైబిలు బోధించుచున్నది. – జెర్రీ బేట్స్

# ప్రార్థన యొక్క విశేషాధికారము

## (The Previlege of Prayer)

*- Jack W. Carter*



ప్రార్థన ఒక గొప్ప తరుణము. దేవుని యందు నమ్మకముగా యున్నవారికది ఒక వాగ్దానము. దేవుడు తన బిడ్డలను కాపాడుటయే గాక, వారి ప్రార్థనలను ఆయన వినునని అది నిర్ధారించుచున్నది.

ప్రార్థన అందరికీ ఇయ్యబడిన నిర్ధారణ కాదు. పాపుల యొక్కయు, తిరుగుబాటు దార్ల యొక్కయు ప్రార్థనలు వినబడవు అని చెప్పు లేఖన భాగములనేకము లున్నవి. వారి ప్రార్థనలు మేఘములను

దాటి వెళ్లవు. అట్టి వారి ప్రార్థనలు దేవునికి హేయము. ఉపద్రవములు వచ్చినను దేవుడు వారి ప్రార్థనల నాలకించడు.

దీనిని అంగీకరించుటకు చాల మంది ఇబ్బంది పడతారు. దేవుడు ప్రేమయై యున్నారు, కదా? గనుక మేము ఎంత దుర్మార్గులమైనను కష్టకాలములో ఆయన మా మొరలను వింటాడు, అవునా? ఈ ప్రశ్నలకు దేవుని వాక్యమునే జవాబునీయనిద్దాం :

"నేను పిలువగా మీరు వినకపోతిరి. నా చేయి చాపగా ఎవరును లక్ష్యపెట్టకపోయిరి. నేను చెప్పిన బోధ యేమియు మీరు వినక త్రోసివేసితిరి, నేను గద్దింపగా లోబడకపోతిరి. కాబట్టి మీకు అపాయము కలుగునప్పుడు నేను నవ్వెదను. మీకు భయము వచ్చునప్పుడు నేను అపహాస్యము చేసెదను. భయము మీ మీదికి తుఫాను వలె వచ్చునప్పుడు సుడిగాలి వచ్చునట్లు మీకు అపాయము కలుగునప్పుడు, మీకు కష్టమును, దుఃఖమును ప్రాప్తించునప్పుడు నేను అపహాస్యము చేసెదను. అప్పుడువారు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టెదరు గాని నేను ప్రత్యుత్తరమీయకుందును. నన్ను శ్రద్ధగా వెదకెదరు గాని నేను వారికి కనబడకుందును. జ్ఞానము వారికి అసహ్యమాయెను. యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట వారికిష్టము లేకపోయెను. నా ఆలోచన విననొల్లకపోయిరి. నా గద్దింపులు వారు కేవలము తృణీకరించిరి. కాబట్టి వారు తమ ప్రవర్తనకు తగిన ఫలము అనుభవించెదరు. తమకు వెక్కసమగువరకు తమ ఆలోచనలను అనుసరింతురు. జ్ఞానము లేనివారు దేవుని విసర్జించి నాశనమగుదురు. బుద్ధిహీనులు క్షేమము కలిగినదని మైమరచి నిర్మూలమగుదురు" (సామెతలు 1:24-33).

యిది దుర్మార్గులకు ఒక హెచ్చరికయైతే, విశ్వాసులకది ఒక వాగ్దానము. విపత్తులు సంభవించునప్పుడు దేవుడు ఆలకించును, ఆయన వినుట మాత్రమే గాక, ఆయన చలించును!

పదే పదే యిది నిరూపించబడెను. నీతిమంతులు తమ ప్రార్థనల ద్వారా విపత్తుల మార్గమును మళ్లింతురు.

– జేక్ కార్టర్

# దావీదు సింహాసనము
## (The throne of David)

*- Keith A. Mosher Sr.*

యేసు క్రీస్తు మరల వచ్చినప్పుడు యెరూషలేములో దావీదు సింహాసనము పై కూర్చుండి వెయ్యేండ్లు పాలించునని వెయ్యేండ్ల పాలనవాదులు చెప్పుదురు. ఇశ్రాయేలుకు ప్రపంచ దేశాలలో ప్రాముఖ్యస్థానముండునట్లు పునరుద్ధరించబడునను భావములో యేసు క్రీస్తు భౌతికమైన వాస్తవమైన సింహాసనముపై ఆసీనుడగునను అభిప్రాయమున్నది. ఇట్టి అభిప్రాయమునకు, బోధకు బైబిలులో స్థానం యేమీ లేదు.

**'సింహాసనము'** అను పదమును ప్రభుత్వము, ఏలుబడి, అధికారము అని బైబిలును బట్టి నిర్వచింపవచ్చును. ఒకానొక దినమందు క్రీస్తు దావీదు సింహాసనాసీనుడగునని బైబిలు బోధించుచున్నది. దావీదు సింహాసనమే ఎందుకు? ఏలయనగా అతడు రాజైయుండును (2 సమూ 7:12). అతడు దేవుని ప్రజలను పాలించెను మరియు క్రీస్తు దేవుని ప్రజలను ఏలునని వాగ్దానము చేయబడెను (యెష 9:6-7).

**ఆ సింహాసనము యెరూషలేములోనే ఎందుకు?**

దావీదు సింహాసనము యెరూషలేములో ఎట్లు స్థిరపరచబడెను? అని మొదట మనం ప్రశ్నించాలి. ఇశ్రాయేలీయుల మొదటి రాజైన సౌలు తరువాత దావీదు రాజాయెను. అమాలేకీయుల విషయములో సౌలు దేవుని ఆజ్ఞను ఉల్లంఘించెను (1 సమూ 15 అధ్యా). సౌలు స్థానములో రాజుగా అభిషేకించుమని దేవుడు సమూయేలుకు ఆజ్ఞయిచ్చెను (1సమూ16:13). సౌలు చనిపోవునంత వరకు దావీదు ఇశ్రాయేలీయుల రాజుగా హెచ్చింపబడలేదు. మరియు ఇశ్రాయేలీయుల పెద్దలు హెబ్రోనులోఅతనిఅభిషేకించిరి (2సమూ 5:2-3). తదుపరి దావీదు యెరూషలేమును జయించి అక్కడ తన సింహాసనమును స్థిరపరచెను (2 సమూ 5:9).

అతడు యెరూషలేములో 33 సంవత్సరములు పాలించెను (2సమూ 5:5). క్రీ॥పూ॥ 1095లో మొదలుకొని మొత్తము నలుబది సంవత్సరములు రాజ్యమేలెను. మరియు క్రీ॥పూ॥ 1055 నుండి దావీదు హెబ్రోనులో పాలింప మొదలిడెను. క్రీ॥పూ॥1015లో అతని ఏలుబడి యెరూషలేములో అంతమాయెను (1రాజులు 2:12). "అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదునకు మారుగా యెహోవా సింహాసనమందు రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను" (1దినవృ 29:23).

ఇక్కడ దావీదు సింహాసనము

యెహోవా సింహాసనమని చెప్పబడెనని గమనించుము. సొలొమోను దావీదు సింహాసనము మీద కూర్చుండెను. అతడు యెహోవా సింహాసనము మీద కూర్చుండెను. అయితే సొలొమోను రెండు సింహాసనముల మీద కూర్చుండెనా? వెయ్యేండ్ల పాలనవాదులు క్రీస్తు ఇప్పుడు తన సింహాసనము మీద యున్నాడు. గాని ఇంకను దావీదు సింహాసనము మీద కూర్చొన లేదని చెబుతారు! యితరులు ఆ సింహాసనముపై యుండి ఏలుబడి చేసారు. వారిలో సిద్కియా అనువాడు ఆఖరివాడు (2రాజులు 25:1-7). అటు తరువాత ఎవరును ఆ సింహాసనముపై కూర్చొనకుండా క్రీస్తు మానవులను రక్షించు నిమిత్తము వచ్చు వరకు 600 సంవత్సరములు గడిచిపోయెను (లూకా 1:30-33; హెబ్రీ 2:9).

## క్రీస్తు ఏ సింహాసనము మీద ఇప్పుడున్నారు?

క్రీస్తు ఇప్పుడు ఎక్కడ వున్నారు? అనేది మన తరువాతి ప్రశ్న. దావీదుకు దేవుడిట్లు తెలియజేసారు : "నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములో నుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నానామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను.... నీ మట్టుకు నీ సంతానమును, నీ రాజ్యమును నిత్యము స్థిరమగును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను. తనకు కలిగిన దర్శనమంతటిని బట్టి యీ మాటలన్నిటి చొప్పున నాతాను దావీదునకు వర్తమానము తెలియజెప్పెను" (2 సమూ 7: 12-13; 16-17).

ఇక్కడ ప్రవక్త యెవరిని గూర్చి చెప్పుచున్నాడు? క్రీస్తు యొక్క అపొస్తలుడైన పేతురు అదర్శనము యొక్క నెరవేర్పే క్రీస్తని వక్కాణించాడు (అపొ.కా. 2:30). పేతురు మాట్లాడుచుండగా క్రీస్తు ఆ సింహాసనముపై ఆసీనుడై యుండెనని అతడు చెప్పాడు (అపొ.కా. 2:32-36). పేతురు ఈ మాటలను క్రీ॥శ॥ 33లో పలికెను. క్రీస్తు ఆ సింహాసనము నుండి వైదొలగెనని బైబిలు ఎక్కడా చెప్పనందున ఆయన ఇప్పుడు కూడా ఆ సింహాసనాసీనుడై యున్నాడనుట సమంజసమే. క్రీస్తు తన పరిశుద్ధులతో భూమి మీద వెయ్యేండ్లు పాలించునని వెయ్యేండ్ల పాలనవాదులంటారు. బైబిలు ప్రకారము క్రీస్తు ఆ సింహాసనముపై యున్నప్పుడు దావీదు తన సమాధిలో యుండును (2 సమూ 7:12). వెయ్యేండ్ల పాలనవాదులు క్రీస్తుతో భూమి మీద నీతిమంతులందురని దుష్టులందరు నరకములో యుందురని బోధించుదురు గనుక వారి బోధను బట్టి దావీదును నరకములో పడవేసారు!

## మూడు సింహాసనములు ఒక్కటే

మనమడుగ వలసిన మూడవ ప్రశ్న యేమంటే : దేవుని సింహాసనము, క్రీస్తు

సింహాసనము, దావీదు సింహాసనము ఈ మూడు ఒక్కటేనా? సొలొమోను దావీదు సింహాసనముపై నుండి ఏలెను (1 రాజులు 2:12). గాని 1దినవృ 29:23 ప్రకారము అది యెహోవా సింహాసనము. సొలొమోను సింహాసనమే ఇశ్రాయేలు రాజ్యము యొక్క సింహాసనము (1 రాజులు 1:37; 46-47). క్రీస్తు దావీదు సంతానమైయున్నారు. "యేసు క్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా1:2-7; అపొ.కా.13:33). దేవుడు దావీదు సింహాసనమును క్రీస్తుకు యిచ్చెను (లూకా 1:3-33). క్రీస్తు సింహాసనమే దావీదు సింహాసనము (ప్రక3:21). గనుక యెహోవా సింహాసనము, క్రీస్తు సింహాసనము, దావీదు సింహాసనము అన్నీ ఒక్కటే.

**భూమి నుండి పరలోకము వరకు**

నాలుగవ ప్రశ్న యేమంటే : దావీదు సింహాసనమును దేవుడు నిత్యముగా ఎక్కడ స్థిరపరచారు? "నేను ఏర్పరచుకొనిన వానితో నిబంధన చేసియున్నాను. నిత్యము నీ సింహాసనమును స్థిరపరచెదను. తరతరములకు నీ సింహాసనమును స్థాపించెదనని చెప్పి నా సేవకుడైన దావీదుతో ప్రమాణము చేసియున్నాను.... "నా నిబంధనను నేను రద్దుపరచను. నా పెదవుల గుండా బయలు వెళ్లిన మాట మార్చను. అతని సంతానము శాశ్వతముగా ఉండుననియు, చంద్రుడున్నంత కాలము అది నిలుచుననియు మింట నుండు సాక్షి నమ్మకముగా ఉన్నట్లు అది స్థిరపరచబడు ననియు, నా పరిశుద్ధత తోడని నేను ప్రమాణము చేసితిని, దావీదుతో నేను అబద్ధమాడను'' (కీర్తన89:3-4; 34-37).

మన ప్రశ్నకు జవాబు విశదముగానే యున్నది. దావీదు సంతానమునకు అతని సింహాసనముండునని దేవుడు చెప్పారు. అది నిరంతరము భూమి మీద గాక పరలోక మందు నమ్మకమైన సాక్షిగా యుండునని ఆయన చెప్పారు. ఆయన తన వాగ్దానమును మార్చనని కూడా చెప్పారు. గనుక ఊహాజనితమైన ఏదో ఒక సింహాసనముపై క్రీస్తు కూర్చుండు కాలమేమియు ఉండనే వుండదు. ఆయన దూతలందరి కంటే పైగా హెచ్చింపబడి యున్నారు (హెబ్రీ 1:13; కీర్తన 110:1). దేవుని కుడి పార్శ్వమున కూర్చుండుట కాయన పునరుత్థానుడయ్యారు (కీర్తన 16:8-10; అపొ.కా. 2:25-36). కీర్తన 16,89లో చెప్పబడిన ప్రవచనముల నెరవేర్పు క్రీస్తు కాకపోతే ఆయన మృతులలో నుండి పునరుత్థానుడవ్వనక్కర లేదు. ఆయన రెండవ రాకడ వరకు సమాధిలోనే యుండవచ్చును. అప్పుడు యెరూషలేములో ఆయన సింహాసనము ఆయన కనుగ్రహింపబడును అని వెయ్యేండ్ల పాలనావాదులు చెప్పేది అసత్యము.

- కీత్ మోషెర్

యెహోవాకు అసహ్యములైనవి

# కల్లలాడు నాలుక
# (A Lying Tongue)

**- *Jim Dearman***



దేవుని వాక్యమును ప్రతి పంక్తిలోను ఘనపరచుచు వ్రాయబడిన కీర్తనలో "నీ ఉపదేశములన్నియు యదార్థములని నేను వాటిని మన్నించుచున్నాను. అబద్ధమార్గములన్నియు నాకసహ్యములు" అని దావీదు వ్రాసాడు (కీర్తన 119:128). కీర్తన కారుని అనుకరించుచు క్రైస్తవుడు ప్రతి అబద్ధ మార్గమును అసహ్యించుకొనవలెను. సామెతలు గ్రంథకర్త "కల్లలాడు నాలుకను గూర్చి" చెబుతూ అది యెహోవాకు అసహ్యమని తెలియజేసాడు. పాత క్రొత్త నిబంధనలు చదువుట ద్వారా కల్లలాడు నాలుక దేవుని దృష్టిలో చిన్న పాపమేమియు కాదని గ్రహించుకోగలము.

అబద్ధమునకు జనకుడైన సాతాను వలన పాపము ఈ లోకములో ప్రవేశించెను. నిషేధింపబడిన ఫలమును గూర్చి దేవుడు నిశితముగా ఆజ్ఞాపించినను,

మోసపూరిత నాలుకతో "సర్పము మీరు చావనే చావరు; ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరువబడు ననియు మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతల వలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పి'' వారిని వెూన గించాడు (ఆది.కా. 3:4-5). అబద్ధమున కు జనకుడైన సాతాను అబద్ధమాడజాలని దేవుని ఇక్కడ నిందించాడు. సాతాను చెప్పిన అబద్ధమును హవ్వ నమ్ముట వలన ప్రపంచము నంతటిని చీకటిలోనికి త్రోసి వేసాడు. ఈ అంధకారములో బంధింపబడినవారిని లోకమునకు వెలుగైన యేసు క్రీస్తు విమోచించవలసి వచ్చినది. నాటి నుండి నేటి వరకు కల్లలాడు నాలుక అల్లకల్లోలమును సృష్టించుచున్నది.

దేవుని స్నేహితుడైన అబ్రాహాము, తన ప్రాణమును గూర్చి భయపడినవాడై రెండు మారులు తన భార్యను గూర్చి అన్యజనుల ఏలికల యొద్ద అబద్ధమాడాడు. శారా తన భార్య గాక సోదరియని వారి యొద్ద అబద్ధమాడాడు (ఆది.కా. 12,20).

ఆదికాండము 26లో అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు కూడా తన భార్యను గూర్చి అట్లే అబద్ధమాడాడు. ఈ అబద్ధములాడే సంఘటనలలో అతి విషాదకరమైనది ముసలివాడైన ప్రవక్తయొకడు యౌవనస్థుడైన ప్రవక్తకు చెప్పిన అబద్ధము న్నది (1రాజులు 13 అధ్యా). యౌవనస్థుడైన ప్రవక్తకు దేవుడు తెలియజేసినది గాక మరింకొక సమాచారాన్ని దేవుని దూత తనకు తెలియజేసెనని ఆ ముసలి ప్రవక్త యౌవనస్థుని దగ్గర నమ్మబలికాడు. గాని 1 రాజులు 13:18 అతడు అబద్ధమాడెనని తెలియజేయుచున్నది.

అబద్ధమును నమ్మినందున యౌవనస్థుడైన ప్రవక్త తన ప్రాణమును కోల్పోయెను. అబద్ధ బోధల వలన సంభవించు తీవ్ర పరిణామములను యిది మనకు వుదహరించుచున్నది. దేవుని సువార్తికులము, పరిశుద్ధాత్మ నడిపింపుగలవారము అని చెప్పుకొనివారి మాటలు "యెహోవా నుండి వచ్చిన వాక్యమునకు విరుద్ధముగా" యుంటాయి. అపొ.పౌలు ఇట్లు చెప్పాడు: "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్థుడవును గాక" (గలతీ 1:8).

1యోహాను 4:1లో అపొ.యోహాను ఇట్లు హెచ్చరిక చేసాడు : "ప్రియులారా అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్ళియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి". అయితే విచారం యేమంటే నేటి మత సంబంధ లోకములో అనేకులు సత్యమును నమ్మక అసత్యమునే వెంబడించుచున్నారు. ఇట్టి భయంకరమైన మోసమును గూర్చి పౌలు ముందుగనే హెచ్చరించాడు : "నశించుచున్న వారు తాము రక్షింపబడుటకై సత్య

విషయమైన ప్రేమను అవలంబింపక పోయిరి గనుక వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను, దుర్నీతి పుట్టించు సమస్త మోసముతోను నశించుచున్న వారిలో సాతాను కనుబరచు బలమును అనుసరించియుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతి యందు అభిలాష గల వారందరు శిక్షా విధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తి దేవుడు వారికి పంపుచున్నాడు" (2 థెస్స 2:9-12).

దేవుని బిడ్డయైనవాడు మత ప్రపంచములో యున్న అబ్ధములను ఎదుర్కొనుటయేగాక తన దైనందిన జీవితములో అబద్ధములాడుటకు నిరాకరించాలి. అబద్ధమాడుటను గూర్చి బైబిలులో చెప్పబడిన దానిని మనం ఉపేక్షించకూడదు. సామెతలు 6:17లో చెప్పబడినయట్లు మాత్రమే గాక ప్రతి విధమైన మోసపూరిత చర్యను బైబిలు ఖండించుచున్నది. "అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయములు. సత్యవర్తనులు ఆయన కిష్టులు" (సామె 12:22). "అబద్ధములాడు వాడు తాను నలుగగొట్టిన వారిని ద్వేషించును. ఇచ్చకపు మాటలాడు నోరు నష్టము కలుగ జేయును" (సామె 26:28).

క్రొత్త నిబంధన కూడ పైన చెప్పబడిన మాటలను బలపరచుచున్నది. "మనము ఒకరికొకరము అవయవములై యున్నాము. గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను" (ఎఫెసీ 4:25). అవు సరమొచ్చినప్పుడు క్రైస్తవులు అబద్ధమాడ వచ్చునని పౌలు చెప్పలేదు. దీనిని గమ నించవలెను. యిది బైబిలు బోధ కాదు. "మీరు అబద్ధమాడుట మాని"యని అతడు హెచ్చరించాడు. ఏలయనగా వారు క్రీస్తు ను ధరించుకొన్నారు. క్రీస్తులో నూతన జీవము కలిగియున్నారు.


కొలస్సయులకు కూడ ఈ అపొస్తలుడు ఇటువంటి హెచ్చరికనే యిచ్చియున్నాడు : "ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించిన వాని పోలిక చొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు" (కొలస్స 3:9-10). క్రైస్తవుడు తన రక్షకుని యొక్క సారూప్యములోనికి పరిపూర్ణముగా మార్చబడాలని ప్రగాఢముగా కాంక్షించాలి. "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులను, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పడవేయబడుదురు. ఇది రెండవ మరణము" (ప్రక 21:8).

- జిమ్ డియర్‌మన్

యెహోవాకు అసహ్యములైనవి

# దుర్యోచనలు యోచించు హృదయము
# (A Heart that Deviseth Wicked Imaginations)

*- Johnie Scaggs, Jr.*



హృదయమనగా యేమిటి? మానవుని యొక్క నైతిక మానసిక చర్యలను కౌగలించుకొను స్థావరము అది. దానిలో మన మనస్సు, చిత్తము, నైతిక వర్తనము ఇమిడి యున్నవి. అది మన వివేక విశిష్టమైన భావోద్రేకములను ప్రభావితము చేయు స్థావరము. "నీ హృదయములో నుండి జీవ ధారలు బయలుదేరును కాబట్టి అన్నిటి కంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" అని జ్ఞాని యైన సొలొమోను చెప్పాడు (సామెతలు 4:23). మనమేమైయున్నామో యేమి కాగలమో అవి హృదయములో నుండే బయలువెళ్లును. గనుక దుష్టత్వము నుండి మనము దానిని భద్రముగా కాపాడుకొన వలెను.

దేవునికి అసహ్యములైన ఏడు సంగతులను ఆయన ప్రకటించారు. అందులో దుర్యోచనలు యోచించు హృదయము న్నది (సామె 6:18). దురాలోచనలు యోచించుట అనగా వాటిని కల్పించుట, కలుగజేయుట, వాటిని దాచిపెట్టుట. దుర్యోచనలు యోచించుటలో పైకి కనబడకుండా రహస్య ఆలోచనలు చేయుట అందులో యున్నది. హృదయములో కలలు గను రహస్య తలంపులు సాధారణముగా చెడ్డవి. దురాలోచనలు ఒకడు చేయునదిమంచి అయినా, చెడు అయినా

వాటిని అతడు తన హృదయములో ఆలోచించుకొనును.

మానవుల తలంపులు గూర్చి ఆలోచించునప్పుడు మనము నోవహు కాలము నాటి మనుష్యులను గూర్చి తలంచవచ్చును. వారిని గూర్చి మోషే ఇట్లు వ్రాసాడు: "నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను" (ఆదికా 6: 5-6).

మానవుని హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు చెడ్డది. ఈ దుష్టత్వము వలన నాటి ప్రపంచమును దేవుడు జలప్రళయము ద్వారా నాశనము చేసారు. దుష్ట తలంపులతో నిండియున్నవారు దేవుని తత్వమును అందు విషయమై గ్రహించుకొనగలరు. మనుష్యుని యొక్క ప్రతి తలంపును ఊహను దేవుడు ఎరిగియున్నారు.

రాజైన దావీదు తన కుమారుడైన సొలోమోనుకు ఇట్లు చెప్పాడు : "సొలొమోనా, నా కుమారుడా నీ తండ్రి యొక్క దేవుడైన యెహోవా అందరి హృదయములను పరిశోధించువాడును, ఆలోచనలన్నిటిని, సంకల్పములన్నిటిని ఎరిగినవాడునైయున్నాడు. నీవు ఆయనను తెలిసికొని హృదయపూర్వకముగాను, మనఃపూర్వకముగాను ఆయనను వెదకిన యెడల ఆయన నీకు ప్రత్యక్షమగును, నీవు ఆయనను విసర్జించిన యెడల ఆయన నిన్ను నిత్యముగా త్రోసివేయును" (1 దినవృ 28:9).

ప్రతి దుష్ట హృదయము వెనుక సాతాను దున్నాడు, గాని వాడు మానవుని వాడుకొనును, దుష్ట హృదయము గల వ్యక్తి ఇతరులను ఎట్లు మోసగింతునాయని ఆలోచించుకొనుచు యుండును. వాని మొదటి ప్లాను వికటిస్తే, అతని కోరిక నెరవేరుటకు మరొక ప్లాను వేసికొనును. దుష్ట సంకల్పముల కొరకు అతని హృదయము ఎల్లవేళలా పనిచేయుచు యుండును.

"వాడు మంచము మీదనే పాప యోచనను యోచించును. వాడు కాని నడతలను నడుచువాడు, చెడుత్వము వానికి అసహ్యము కాదు" అని దావీదు వ్రాసాడు (కీర్తన 36:4). ప్రవక్తయైన మీకా ఇట్లు చెప్పుచున్నాడు : "మంచముల మీద పరుండి మోసపు క్రియలు యోచించుచు దుష్కార్యములు చేయువారికి శ్రమ; ఆలాగు చేయుట వారి స్వాధీనములో యున్నది. గనుక వారు ప్రొద్దు పొడవగానే చేయుదురు" (మీకా 2:1).

దుష్టులైన వారనేకులు ఈ లోకములో యున్నారు. కీడు కలిగించడానికి వారు తీరిక లేకుండా యోచిస్తునే ఉంటారు. ప్రపంచనాశనము కొరకు యేమి చేతుమా యని తలంచుచు వారు నిద్రపోకుండా ఆలోచిస్తూనే యుంటారు. దేవునిని ఆయన నుండి కలుగు మంచి నంతటిని

వారు అసహ్యించుకొంటారు. వారనుకొనినంత కీడును జరిగించడానికి, కృతనిశ్చయము కలిగియుంటారు. భ్రూణహత్యలు, ఎబార్షన్లు, స్వలింగ సంపర్కము మొదలగునవి జరిగించుచు కుటుంబ వ్యవస్థను నాశనము చేతురు. ఇట్టి పనులు జరిగించువారు, వాటిని ప్రోత్సహించువారు "దేవుడు" అను పదమును అసహ్యించుకొంటారు. మనము అట్టి పనులలో జోక్యము కలిగించుకొనకుండునట్లు మన హృదయములను భద్రముగా కాపాడుకొనవలెను.

దుష్ట హృదయులైనవారు లోకములో ఎట్లున్నారో అట్లే క్రీస్తు శరీరమైన సంఘములో కూడ దుష్టహృదయులున్నారు. అట్టి వారు కొందరు నాయకత్వ స్థానములలో యుండి, క్రీస్తు యొక్క సంఘము మతశాఖలతో మిళితమై యుండాలని కోరుదురు. వారు బైబిలు యొక్క అధికారమును గౌరవింపరు. డినామినేషన్లతో కలసియుండుటకు వారు సంతోషిస్తారు. దేవుని వాక్యములో బయలుపరచబడిన నిజమైన ఐక్యతను వారు ఆస్వాదించరు. వారి దుష్టత్వమును తేనే పూసిన మధుర పలుకులతో కప్పి పుచ్చుదురు. అట్టివారిని గూర్చి అపొ.పౌలు ఇట్లు హెచ్చరించాడు: "వాక్యమును ప్రకటించుచు; సమయమందును అసమయమందును ప్రయాసపడుచు; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుచు గద్దించుము బుద్ధి చెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగు చేసికొని సత్యమునకు చెవినియ్యక కల్పన కథలవైపు తిరుగు కాలము వచ్చును" (2 తిమోతి 4:2-4).

అబద్ధములు చెప్పి మనలను మోసపుచ్చువారనేకులు మన మధ్యనే యున్నారు. అట్టివారితో కలసియుండకుండ మన హృదయమును జాగ్రత్తగా చూచుకొనవలెను. ప్రవక్తయైన యిర్మీయా చెప్పిన మాటలను మనము అంగీకరించి నడుచుకోవాలి : "ఆలకించుడి, మీరందరు నా మాట వినకుండ కఠినమైన మీ దుష్టకాఠిన్యము చొప్పున నడుచుకొనుచున్నారు; మీరు మీ పితరుల కంటె విస్తారమైన చెడుతనము చేసియున్నారు" (యిర్మీయా 16:12).

హృదయము నుండియే మేలు గాని కీడు గాని బయలు వెళ్లును. హృదయము లోనికి దేనిని పంపుదుమో దానిని బట్టియే దానినుండి బయలువెళ్లునది యుండును. దావీదును ఇందు విషయమై మనము అనుకరించాలి. అతడిట్లు చెప్పాడు : "నా పూర్ణ హృదయముతో నిన్ను వెదకియున్నాను. నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను" (కీర్తన 119:10-11).

- జానీ స్కేగ్స్

# నీకొలాయితులు ఎవరు?
## (The Nicolaitans Who were they?)

***- Mike Riley***


ప్రకటన 2:6,15లో నీకొలాయితుల యొక్క బోధ, వారి క్రియలను గూర్చి చదువుదుము. ఈ నీకొలాయితులెవరు? వారి బోధ యేమిటి? వారి క్రియలు ఏమిటి?

నీకొలాయితులు అను మాటకు 'ప్రజల వినాశము' అని అర్ధము. వారు ఆదిమ క్రైస్తవ్యములో మరి ముఖ్యముగా ఆసియాలోని ఏడు సంఘములలో అగుపడు దుష్ట ప్రభావము గల గుంపు అయ్యుండిరి (ప్రక 1:11). వారిది బిలాము వంటి బోధవలె యుండెను. వారు "విగ్రహములకు బలి యిచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయునట్లును, ఇశ్రాయేలీయులను" అతడు ప్రోత్సహింపజూచెను (ప్రక 2:14-15; సంఖ్యా 22:25; 2 పేతురు 2:15-16; యూదా 1:11).

ఈ నీకొలాయితులు అన్యజనుల అక్రమ కార్యములను చేయుటయేగాక, అపొ.కా. 15:20,29 లో సంఘమున కీయబడిన ఆజ్ఞకు వ్యతిరేకముగా చేయుటకు పూనుకొనిరి. వారు విగ్రహారాధన సంబంధమైన జారత్వములో ముందుండిరి. వారి పండుగలలోని అక్రమ పద్ధతులను ఆదిమ సంఘములో ప్రవేశింపజూచిరి. 2 పేతురు 2:1లో చెప్పబడినట్లు అబద్ధ బోధకులుగా వారు వర్ణించబడిరి.

నీకొలాయితులను గూర్చి మనకు ఎక్కువ తెలియకపోయినను ఎఫెసులోని క్రీస్తు సంఘము నీకొలాయితుల క్రియలను ద్వేషించినట్లు మనమెరుగుదుము (ప్రక 2:6). అయితే పెర్గములోయున్న సంఘు వారి భ్రష్టత్వ బోధను సహించియుండెనని కూడ మనం ఎరుగుదుము (ప్రక 2:12-15). బిలాము బోధను, నీకొలాయితుల బోధను ప్రభువు వ్యతిరేకించారు (ప్రక 2:6,15,11). నిజానికి విగ్రహారాధన సంబంధమైన క్రియ ఏదైనను బైబిలులో వ్యతిరేకించబడినది. అట్టి దానిని మనం ఎంత మట్టుకైనా ఎదుర్కొనాలి. వెంబడించకూడదు (1 సమూ 15:23; 1 కొరింధీ 10:14; గలతీ 5:19-20; ఎఫెసీ 5:5; కొలస్స 3:5).

**- మైక్ రైలీ**



# ప్రభువు చేయు శిక్ష
## (The Chastisement of God)

***- Otis Gatewood***

పరమందొక దేవుడున్నారు! అట్లయితే నీతిమంతులు ఎందుకు శ్రమనొందుచున్నారు. అనీతిమంతులు ఎందుకు భాగ్యవంతులగుచున్నారు? అనేకులు ఈ ప్రశ్న నడుగుదురు. దేవుడు జీవిస్తు మానవ నడవడిని కంట్రోలు చేయుచున్నట్లయితే నీతిమంతులకు ఎల్లవేళలా మేలు జరగాలి, దుష్టులు శిక్షించబడాలని వారు తలస్తారు.

### ఎవడును నశింపవలెనని దేవునికిష్టము లేదు

దేవుడు ప్రేమించే దేవుడని మనం జ్ఞాపకముంచుకోవాలి. అందరికీ మేలు జరగాలనే ఆయన కాంక్షిస్తారు. ఆయన ఎవడును నశింపవలెనని ఇచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందాలని కోరుచు దీర్ఘశాంతము గల దేవుడై యున్నారు (2 పేతురు 3:9).

అందు వలన దేవుడు దుష్టుల యెడల సయితము తన ప్రేమను వెల్లడిపరచుచున్నారు. "ఆయన చెడ్డవారిమీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింప జేసి నీతిమంతుల మీదను అవినీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు"

(మత్తయి 5:45).

### మనుష్యుని శ్రద్ధ అంతటినీ దేవుడు దీవించును :

దుష్టులు ప్రకృతి సూత్రములకు లోబడి, నాటుటకు, పని చేయుటకు, కోత కోయుటకు శ్రద్ధ కలిగిన వారైతే వారు సమృద్ధియైన పంటను కోయుదురు. తమ వ్యాపారము నందు శ్రద్ధ కలిగినవారైతే, యదార్థత, కృషి యొక్క ఫలితము వలన వారు లాభప్రాప్తి పొందుదురు. "వెలుగు సంబంధుల కంటె ఈ లోక సంబంధులు తమ తరమును బట్టి చూడగా యుక్తిపరులై యున్నారని" యేసు ప్రభువు చెప్పారు (లూకా 16:8). నీతిమంతులైనవారు లోకస్థుల వలె కష్టపడి పనిచేయకుండా, శ్రద్ధ లేకుండా యుంటే లోకస్థులే సంపన్నులగుటలో ఆశ్చర్యపడనక్కర లేదు. దేవుడు ఆకాశము నుండి వర్షమును ఫలవంతములైన రుతువులను దయచేయుచు ఆహారము ననుగ్రహించుచు అందరి హృదయములను ఉల్లాసముతో నింపుచున్నారని అపొ.కా. 14:17 చెప్పుచున్నది.

### అందరి లెక్కలు ఆయన ఇక్కడే చూడరు:

ఈ లోకంలో భక్తిపరుల కంటే దుష్టులే సంపన్నపరులుగా యుంటే, మరొక

లోకం వున్నదని మనం గుర్తుంచుకోవాలి. రాబోవు లోకంలో పరిపూర్ణత లేని ఈ లోకపు అన్యాయములన్నీ రైటు చేయబడ్డాయి. అందువలన నీతిమంతులు ఈ లోకంలో పరిపూర్ణతను కాంక్షించ కూడదు. గాని పరలోకంలో పరిపూర్ణత యుండును. అగ్నిజ్వాలలలో యాతన పడుచున్న ధనవంతునితో దేవుడు, "కుమారుడా, నీ జీవితకాలమంతయు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి. అలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము. ఇప్పుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతనపడుచున్నావు" అని చెప్పెను (లూకా 16:25).

దుర్మార్గుడొకడు నీతిమంతునితో ఇట్లన్నాడు : "దేవుడున్నాడని నీవంటావు. నేను దానిని నమ్మను. నా భార్య పిల్లలు ఆరోగ్యంగా యున్నారు. నా పశువులు బలిసియున్నవి. మంచి పాడినిచ్చుచున్నవి. నా కోత విస్తారముగా యున్నది. నీ భార్య పోయిన సంవత్సరము చనిపోయినది. నీ పిల్లలు నీరసముగా యున్నారు. నీ పశువులకు రోగము సోకినది, నీ కోత కొంచెముగానేయున్నది. గనుక దేవుడు లేడని ఇది రుజువు చేయుచున్నది. ఆయన వుంటే నీవు అభివృద్ధి జెందాలి. నేను క్షీణించాలి". అందుకా నీతిమంతుడు "లెక్కలన్నీ దేవుడు ఇక్కడే చేసేయడు'' అని జవాబిచ్చాడు.

### శిక్ష దేవుని ప్రేమకు సూచన :

దేవుడు తన కాపుదలననుసరించి ప్రత్యేకమైన శిక్షలకు మనలను గురిచేయునని నీతిమంతులు జ్ఞాపకముంచుకోవాలి. కొందరు దీనిని అర్థము చేసికోలేనందున దేవదూషణ చేస్తారు. పొరబడ్తారు. విరక్తులగుతారు. గాని బైబిలు ఇట్లు చెప్పుచున్నది : "నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము. ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుగకుము. ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును. శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు; దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? కుమాళ్లయిన వారందరు శిక్షలో పాలుపొందుచున్నారు. మీరు పొందని యెడల దుర్బీజులే గాని కుమారులు కారు" (హెబ్రీ 12:6-8).

ఈ లేఖనము నుండి మనం అనేక సంగతులు నేర్చుకోగలము. మొట్టమొదటిగా మనం శిక్షింపబడకపోతే దేవుడు మనలను కుమారులుగా కాదు గాని దుర్బీజులుగా ఎంచుచున్నారు. గనుక క్రైస్తవుడు శిక్ష అనుభవించినప్పుడు కాదుగాని, శిక్ష అనుభవింపకపోతే ఆందోళన జెందాలి. శిక్ష దేవుని ఆగ్రహమునకు కాదుగాని, అనుగ్రహమునకే గురుతు.

### అన్ని విపత్తులు శిక్ష కాదు :

మనకు కలిగే శోధనలు అర్థరహితమైన విపత్తులని చూడవద్దు, లేదా అవి

ప్రకృతి వలన కలిగినవని భావించవద్దు. తుఫానులు, వరదలు, భూకంపములు, రోగములు మొదలైనవి విపత్తులుగా రావచ్చును. వీటి నుండి క్రైస్తవుడు మినహాయించబడునని దేవుడు వాగ్దానము చేయలేదు. గనుక కలిగే ప్రతి విపత్తు దేవుని నుండి కలిగే శిక్షయని, ఏదో ఒక రీతిగా దేవుడతనిని శిక్షించుచున్నాడని తలంచ వద్దు. క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడ ప్రకృతి విపత్తులకు లోనగుదురు. అయితే క్రైస్తవునికి కలిగే విపత్తులన్నీ ప్రకృతి వలన కలిగేవి కావు.

హెబ్రీ 12:6-8 ప్రకారము దేవుడు తన కాపుదలననుసరించి క్రైస్తవునికి ప్రత్యే శిక్షణను గ్రహించును. పాపము చేయుటకై కలుగు శోధనలన్నీ అపవాది నుండియే కలుగునని కూడ బైబిలు బోధించుచున్నది. కొన్ని విపత్తులు అపవాది వలన కలుగును. దేవుడు మనలను శిక్షించునపుడు లేదా అట్లు చేయుటకు అపవాదికి అనుమతినిచ్చినప్పుడు దానిని తృణీకరించవద్దని హెచ్చరింపబడియున్నాము. విపత్తులు సంభవించినప్పుడు మనం తిరుగుబాటుతనము, నిరుత్సాహము, సంశయములకు తావీయకూడదు. అవి అన్యాయము, అక్రమము అని తలంచకూడదు. మనము విసుగుకూడదని కూడ హెచ్చరింప బడియున్నాము.

### శ్రమలలో క్రైస్తవులు మహిమపరచుదురు :

గడ్డుకాలమును దేవుడు నాకు పంపించియున్నారు గనుక ఆయనను గుర్తించి నేనాయనకు లోబడియే యుందునని తలంచితే అది అంగీకారయోగ్యమైనది. "ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయత నేర్చుకొనెను" (హెబ్రీ 5:8). శిక్ష దేవుని ప్రేమకు సూచనయై యున్నది. "ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించును" (హెబ్రీ 12:6). అందువలన మనం శ్రమల యందు ఓర్పుగలవారై యుండాలి (రోమా 12:12). అవును, మనం ఇంకా ఎక్కువ చేయగలగాలి. మనం శ్రమల యందు అతిశయపడాలి (రోమా 5:3). క్రీస్తు యొక్క శ్రమలలో పాలివాడగుటకు పౌలు కాంక్షించాడు (ఫిలిప్పీ 3:10). "మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు అది మహానందమని ఎంచుకొనుడి"యని యాకోబు వ్రాసాడు (యాకోబు 1:2). మనము ఆయన నామము నిమిత్తము నిందించబడి హింసింప బడునప్పుడు సంతోషించి ఆనందించాలని యేసు ప్రభువు చెప్పారు.

శిక్షించడానికి ప్రత్యేక కారణములుండవచ్చును. లేని యెడల దేవుడు దానిని కలుగనీయరు. మన మేలు కొరకే ఆయన శిక్షించుచున్నాడని హెబ్రీ 12:10 చెప్పుచున్నది. శిక్షలో మనకు కలిగే ఈ మేలు యేమిటి?

### శిక్షలలో పెరుగుదల సాధ్యమగును :

"ప్రస్తుత మందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దాని యందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను

సమాధానకరమైన ఫలమిచ్చుననని" హెబ్రీ 12:11 చెప్పుచున్నది. మనమాయన పరిశుద్ధతలో పాలు పొందుటకు గాను ఈలాగు జరుగునని హెబ్రీ 12:10 చెప్పుచున్నది.

అది ఈలాగు పనిచేయును. ఒకడు క్రైస్తవుడైనప్పుడు అతడు పాపము నుండి విడుదల చేయబడును. పవిత్రుడగును గాని అనుభవము లేనివాడగును. అతడు నీతి యందు శిక్షణ పొందియుండలేదు, "అతడు నీతివాక్య విషయములో అనుభవము లేనివాడైయున్నాడు" (హెబ్రీ5:13). అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములను కలిగియుండునట్లు అతడు ఎదగాలి (హెబ్రీ 5:14). ఈ ఎదుగుదల శిక్షలో సాధ్యమగును. దేవుడు మన నుండి పవిత్రత ఒక్కటి మాత్రమే కోరుట లేదు. పవిత్రత అన్నపుడు అపవిత్రత కూడా యున్నది. నమ్మకము అన్నపుడు అపనమ్మకము కూడ గ్రాహ్యమగును. అందువలన మనం శోధనలో పడునప్పుడు దానిని మహానందమని ఎంచుకోవాలి. మనకు కలుగు ఈ విశ్వాస పరీక్షలు పుటము వేయబడే బంగారము కంటే ప్రశస్తమైనవి (1పేతురు 1:7). రక్షింపబడినవారు "మహా శ్రమల నుండి వచ్చిన వారు. గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములు ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొన్న వారు"(ప్రకట7:14). పరలోకమందుండు దేవుని ప్రజలు యుద్ధములు చేసి విజేయులైనవారు. "శోధన సహించువాడు ధన్యుడు. అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును" అని యాకోబు 1:12 చెప్పుచున్నది. అందువలన "మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి...." మీరు సంపూర్ణులును అనూనాంగులును ఏ విషయములోను కొదువ లేని వారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి" (యాకోబు 1:2-4). "ఫలించు ప్రతితీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును" అని యోహాను 15:2లో యేసు చెప్పారు.

## క్రైస్తవులు శ్రమలలో ఓర్పు కలిగియుందురు

గనుక శ్రమలు సంభవించునపుడు మనము సొమ్మసిల్లిపోము, అన్యాయమని సణుగుకొనము లేదా పాపము యొక్క సూచనయని గాని తలంచము. శ్రమలు దేవుని ప్రేమకు సూచనలు. వాటిద్వారా మనకు మేలు కలుగును. మనం పరీక్షింపబడి, పవిత్రులుగా చేయబడుదుము. అందువలన శ్రమలలో మనం ఓర్పు కలిగియుండాలి. అవి ప్రశస్తమైనవి. వాటి ద్వారా మనం దీవించబడ్తాము. క్రీస్తు యేసు యొక్క శ్రమలలో పాలివారమవుచున్నందుకు దేవునికి కృతజ్ఞత చెల్లించాలి. నీతి, సమాధానమను ఫలములు ఫలించాలి. వాడబారని జీవ కిరీటము కొరకు ఎదురు చూడాలి.

– ఓటిస్ గేద్వుడ్

# క్రీస్తు యేసు నందు దీవెనలు

# (Blessings in Christ Jesus)

*- Charles Box*

క్రీస్తు యేసునందుండువాడు క్రైస్త వుడు. "కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతనసృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథి 5:17). "క్రీస్తు నందున్న యొక మనుష్యునినే నెరుగుదును. అతడు పదు నాలుగు సంవత్సరముల క్రిందట మూడవ ఆకాశమునకుకొనిపోబడెను" (2కొరింథి12:2).

యేసుక్రీస్తు ద్వారా దేవునితో సరియైన సంబంధము కలిగియుండినవారికి మాత్రమే ఆత్మీయ ఆశీర్వాదములు వచ్చును. తన సిలువ వలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరినీ ఏక శరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని ఈలాగు చేసెను. గనుక ఆయనయే మనకు సమాధానకారకుడైయున్నాడు (ఎఫెసి 2:16). క్రీస్తు ప్రభువు నందున్నవారు అనుభవించగలిగే కొన్ని దీవెనలు.

### క్రీస్తు నందు క్షమించబడుట అనే దీవెన

"పేతురు మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అ.కా. 2:38). "ఆయన వెలుగులో యున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:7). యేసు రక్తము ప్రతి ఒక్కరిని పవిత్రులనుగా చేయును. పవిత్రులుగ నిలువబెట్టును. వెలుగులో నడుచుటకు తోడ్పడును.

### క్రీస్తు యేసు నందు సమాధానమనే దీవెన :

క్రీస్తు నందుండక వేరుండువాడు దేవునికి విరోధి. "వ్యభిచారిణులారా, ఈ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును" (యాకోబు 4:4). అనవసర ప్రదేశములన్నిటి యందును సమాధానము కొరకు ప్రపంచము చూచుచున్నది. అయితే నిజమైన సమాధానము క్రీస్తు నందు మాత్రమే గలదు. యేసు ప్రభువు ద్వారానే దేవునితో సమాధానము పొందగలము. కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా

దేవునితో సమాధానము కలిగియుందము (రోమా 5:1).

## క్రీస్తు నందు సిద్ధపాటు యొక్క ఆశీర్వాదము

ఎవరు సిద్ధపడి యుందురో అట్టివారికి మాత్రమే నిత్యము నిలుచునట్టి ఆనందము కలుగును. "నేనిప్పుడే పానార్పణముగ పోయబడుచున్నాను. నేను వెడలిపోవు కాలము సమీపమైయున్నది. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నాకొరకు నీతి కిరీటముంచబడి యున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను ఆపేక్షించువారి కందరికిని అనుగ్రహించును" (2తిమోతి 4:6–8). క్రీస్తుయేసు నందుండిన ప్రతి వ్యక్తికి మరణము కొరకైన సిద్ధపాటు ఒక దీవెనకరముగ యుండును.

క్రీస్తుయేసునందుండని వ్యక్తికి మరణముకొరకైన సిద్ధపాటుగాని లేక నిత్యజీవమును గూర్చిన వాగ్దానముగాని లేక తన శ్రమలను తానే భరించుకొనవలెను. క్రీస్తు నందుండునట్లు సువార్త వినవలెను. "వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17). "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియబరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి. దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని, నేను యే ఉపదేశరూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనిన యెడల, ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు" (1 కొరింథి15: 1–2). రక్షణ పొందునట్లు మారుమనస్సు పొందవలెను. అనగా పాప క్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెను. మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందుము (మత్తయి10:32; రోమా 10:9–10). క్రీస్తుయేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? (రోమా 6:3, గలతి 3:27). క్రీస్తు నందు విశ్వాసము గల ప్రతి వ్యక్తి మరణము కొరకైన సిద్ధపాటును నిత్యజీవము కొరకైన వాగ్దానమును, శ్రమల యందు ఆదరణ, సహాయము, నిరీక్షణ కలిగియుండును.

ఆత్మీయంగా నీవు యెచ్చట ఉన్నావు? క్రీస్తునందుంటివా? క్రీస్తుయేసు నందున్నవారు సంఘమనే ఆయన శరీరములోయున్నారని క్రొత్త నిబంధన బోధించుచున్నది. సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో వెలుగుచుండనియ్యుడి. ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి (కొలస్సీ 1:18;3:15).

– చార్ల్స్ బాక్స్

# ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను!
## (Behold Every thing is New!)

***- Joshua Gootam***

"అప్పుడు సింహాసనాసీనుడై యున్న వాడు-ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను" (ప్రక 21:5-6). మన దేవుడు అల్ఫాయు ఓమేగయునై యున్నారు. అనగా ఆయన ఆదియు అంతమునై యున్నారు. ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని ఆయన చెబితే, అవి అట్లే జరుగును. ఆయన చేసిన, చేయుచున్న నూతన సంగతులను కొన్నిటిని తెలిసికొందాము. ఆయన క్రొత్త సంగతులను కొన్నిటిని వాగ్దానము చేసియున్నారు. అవేవనగా :

**క్రొత్త నిబంధన :** ఆయన ఇశ్రాయేలీయులతో మోషే ద్వారా నిబంధన చేయక ముందు వారిని ఒక రాజ్యముగాను, యాజకరూపమైన పరిశుద్ధ జనముగాను చేతునని వాగ్ధానము చేసెను. " కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచిన యెడల మీరు సమస్త దేశజనులలో నాకు స్వకీయ సంపాద్య మగుదురు. సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపమైన రాజ్యము గాను పరిశుద్ధమైన జనముగాను వుం దురు" (నిర్గమ 19:5-6). చెప్పినట్లుగానే యెహోవా దేవుడు ఇశ్రాయేలీయులతో పాత నిబంధన చేసెను. అందులో పది యాజ్ఞలు ఒక భాగమైయున్నవి (నిర్గమ 20:1-17).

అయినను ఇశ్రాయేలీయులు ఆ నిబంధనను బట్టి నడుచుకొన లేకపోయిరి. ఆ నిబంధనను చూచి ప్రతివాడు పాపము చేసెను. గనుక ఆయన ఒక క్రొత్త నిబంధన చేతునని వాగ్ధానము చేసెను : "ఇదిగో నేను ఇశ్రాయేలు వారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి. ఇదే యెహోవా వాక్కు. అది ఐగుప్తులో నుండి వారిని రప్పించు టకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున వారి పితరులతో నేను చేసిన నిబంధన వంటిది కాదు. నేను వారి పెనిమిటినైనను వారు నా నిబంధనను భంగము చేసికొనిరి; యిదే యెహోవా వాక్కు. ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలు వారితోను, యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మన స్సులలో నా ధర్మ విధి ఉంచెదను, వారి హృదయముల మీద దాని వ్రాసెదను, యెహోవా వాక్కు యిదే" (యిర్మి 31: 31-34; హెబ్రీ 8:7-12).

అయన చెప్పినట్లే యేసుక్రీస్తు ద్వారా

మనకు క్రొత్త నిబంధన అనుగ్రహించబడినది. పాత నిబంధన ఇశ్రాయేలీయులకు మాత్రమే వర్తించితే, క్రొత్త నిబంధన సర్వ జనాంగములకు వర్తించును (మత్త 28:18-20; మార్కు 16:15-16).

**నూతన హృదయము:** ఇశ్రాయేలీయులు పాపము చేసి విగ్రహారాధనకు లోనైనందున ఆయన వారిని శుద్ధి చేసి నూతన హృదయమునిత్తునని వాగ్దానము చేసెను. "మీ అపవిత్రత పోవునట్లు నేను మీమీద శుద్ధజలము చల్లుదును. మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగ జేసెదను. రాతిగుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీ యందు ఉంచి నా కట్టడల ననుసరించువారిని గాను నా విధులను గైకొనువారిని గాను మిమ్మును చేసెదను" (యెహెజ్కేలు 36:21-29).

అందువలన "నా కుమారుడా, నీ హృదయము నాకిమ్ము" అని ఆయన చెప్పుచున్నారు. క్రీస్తుయేసు నందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిన యెడల ఆయన మనకు పరిశుద్ధాత్మయను వరమునను గ్రహించును (అపొ.కా. 2:38). నూతన స్వభావము నూతన హృదయము గలవారమై నాటి నుండి మనం నడుచుకొందుము.

**నూతన సృష్టి :** "కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17). నీవు క్రీస్తునందున్న యెడల నీవొక నూతన సృష్టియే. పాప ముల విషయమై మారుమనస్సు నొందిన విశ్వాసి పాపక్షమాపణ నిమిత్తము బాప్తి స్మము పొందినప్పుడు తన గత పాత జీవితమును నీటిసమాధిలో పాతిపెట్టును. నూతన సృష్టిగా దాని నుండి లేచును.

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరు గరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్ట బడితిమి.

"మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఐక్యము గలవారమైయుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము" (రోమా 6:3-6).

మరల పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : "మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువ యందు తప్ప మరి దేని యందును అతిశయించుట నాకు దూరమవును గాక, దాని వలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడియున్నాము. క్రొత్త సృష్టి పొందుటయే గాని సున్నతి పొందుట యందేమియు లేదు; పొందక పోవుట యందేమియు లేదు" (గలతీ 6: 14-15).


**క్రొత్త ఆజ్ఞ :** యేసు ప్రభువు సిలువ వేయ బడక ముందు తన శిష్యులకొక క్రొత్త ఆజ్ఞ యిచ్చారు. ఆయన ఇట్లు చెప్పారు: ''మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ యిచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకరి యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిని బట్టి మీరు నా శిష్యులని అందరు తెలిసికొందురనెను" (యోహాను 13:34-35). ప్రేమించుడి గాని ద్వేషింపకుడి యనునది క్రీస్తు బోధ (మత్తయి 6:43-48; రోమా 12:17-21). ఏలయనగా ప్రేమ అనేక దోషములను కప్పును (1 పేతురు 4:18).

**క్రొత్త నామము :** పాత నిబంధన కాల ములో దేవుడు తన ప్రజలకొక క్రొత్త నామము నిత్తునని వాగ్దానము చేసారు. "జనములు నీ నీతిని కనుగొనును. రాజు లందరు నీ మహిమను చూచెదరు. యెహోవా నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడునని" ఆయన చెప్పారు (యెషయా 62:2).

అదొక శ్రేష్టమైన నామము. "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నా యింట ను నా ప్రాకారములలోను ఒక భాగము ను వారికిచ్చెదను. కొడుకులు కూతుళ్లు అని యనిపించుకొనుట కంటె శ్రేష్టమైన పేరు వారికి పెట్టుచున్నాను. కొట్టివేయ బడని నిత్యమైన పేరు వారికి పెట్టుచున్నాను" (యెషయా 56:5-6). అది క్రైస్తవుడు అను నామము. క్రీస్తును బాప్తిస్మము ద్వారా ధరించుకొన్నవాడు క్రైస్తవుడు. అన్ని నామముల కంటే ఘనమైన నామము క్రీస్తునామము (అపో.కా. 4:12; 11:26; 26:28; 1 పేతురు 4:16).

క్రీస్తును ధరించుకొని మరణ పర్యంత ము నమ్మకముగా జీవించినవారికి క్రొత్త భూమి, క్రొత్త ఆకాశము, నిత్యజీవము వాస్తవమగును (ప్రకటన 21:1-2).

– జాషువా గూటం



# యేసే మార్గము
## (Jesus is the Way)



వివిధ రీతులుగా బేరసారాలు చేసే, రాజీపడే లోకంలో ఒకే ఒక్క మార్గమున్న దని చెప్పేసరికి కొందరికి అభ్యంతరకర ముగా యుండవచ్చును. అయితే యేసు "నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారా నే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని చెప్పారు (యోహాను 14:6).

**బయట పడే మార్గము యేసు ఒక్కరే:** పాపము నుండి బయటపడే మార్గము ఆయన ఒక్కడే. పాపము మోసగించును. దానిని గమనించక పోవడం వలన పాపము మోసము చేయును. పరిసయ్యుల వలె కొందరు "మేము దానికి దాసులము కాదు" అని చెబుతారు (యోహాను 8:33). ఇట్లు చెప్పేవారికి పాపమును గూర్చి సరి యైన అవగాహన లేదు, నైతిక విలువలు తెలియదు. పాపము అక్రమము, అన్యాయము, అవినీతి, నరహత్య అను క్రియలలో దర్శనమిచ్చును. మరియు దురాశలో కూడా అది తన్ను తాను కనబరచు కొనును. యేసు ఒక్కడు మాత్రమే దాని బానిసత్వము నుండి విడిపించగలరు.

**సమస్యల గుండా నడిపించు మార్గము యేసు ఒక్కడే :** అనారోగ్యము, నిరాశ, నిస్పృహ, అపజయములు సంభవించు నప్పుడు ఈ సమస్య నుండి పరిష్కారముననుగ్రహించేవాడు యేసు ఒక్కడే. ఇశ్రాయేలీయులను పగటిలో మేఘ స్థంభమును, రాత్రి వేళ అగ్ని స్థంభమును ఎట్లు నడిపించెనో అట్లే ప్రమాదములలో మనకు సహాయపడు ఒక మార్గదర్శి మన కవుసరము. నిరాశ, నిస్పృహ, దుఃఖము అను వాటి గుండా నడిపించు మార్గదర్శి మనకు యేసు క్రీస్తు ఒక్కడే. యేసు ఒక్కడే మన భవిష్యత్తుకు వాగ్దానము నిచ్చుచున్నాడు. మనకు ఆయన యందు ప్రగాఢ విశ్వాసము

అవుసరము.

### లోపలికి వెళ్లుటకు యేసు ఒక్కడే మార్గము :

యేసు మనకు సమృద్ధియైన జీవము నిచ్చుచున్నారు. సమృద్ధియైన జీవము అనగా అందరు సంతృప్తినే కోరుకుంటారు. "దొంగ దొంగతనమును హత్యను, నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసు నిశ్చయముగా చెప్పెను (యోహాను10:10). చెప్పనశక్యమైన సంతోషమునిచ్చే మార్గము ఆయన ఒక్కడే. అది లోతైనది, గంభీరమైనది. కొందరి సంతోషము సందర్భానుసారమైనది. అయినను అత్యంత ప్రతికూల సందర్భాలలో కూడ సంతోషము నిచ్చు మార్గము యేసే.

### జీవితంలో పైకి వెళ్లు మార్గము యేసు ఒక్కడే:

గొప్ప సంగతులు సాధించునట్లు ఆయన మనకు సహాయము చేయును. మనమాయనను ఆరాధించునట్లు, ప్రేమించునట్లు, సేవ చేయునట్లు ఆయన మనకు సహాయపడును. ఈ లోకంలో అనేక మంచి సంగతులు ఇక్కడ అక్కడ దొరుకునని మనము తలంచుదుము. గాని అతి శ్రేష్ఠమైన దానిని పొందాలంటే యేసు ఒక్కడే మార్గము. నీవెన్నడు ఊహించనంత ఎత్తుకు యేసు ఒక్కడు మాత్రమే నిన్ను ఎదుగనీయగలడు.

### పరలోక మార్గము యేసు ఒక్కడే :


నీవు ఎక్కడికైనా తెలియని చోటుకు వెళ్లునపుడు నీతో కూడ ఒక మార్గదర్శిని తీసికొని వెళ్లాలనుకొంటే, ఆ మార్గదర్శి నీవు వెళ్లే చోటును ఎరిగినవాడైయుండాలి. ఆ చోటును, దాని దారిని ఎరుగని వారిని నీవెన్నడు మార్గదర్శిగా ఎంచుకొనవు. తండ్రి దగ్గరున్న మహిమనంతటిని విసర్జించి యేసు నరావతారియై వచ్చారు. మీ హృదయమును కలవరపడనియ్యకుడి నా తండ్రి యింట అనేక నివాసములు కలవు. లేని యెడల మీతో చెప్పుదును. నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును. నేను వెళ్లుచున్న స్థలమునకు మార్గము మీకు తెలియునని యేసే చెప్పారు (యోహాను 14:1-3).. పరలోకమునకు నడిపించే మార్గము యేసు ఒక్కడే.

**- H to H**

# మొట్టమొదటి క్రీస్తు సంఘము

# (The First Church of Christ)

*- Louis Rushmore*



రెండు వేల సంవత్సరముల క్రితము మొట్టమొదటి సంఘము యెరూషలేములో యేసుక్రీస్తుచే స్థాపించబడెను. ఆయన పరిచర్య చేయుచున్న దినాల్లో నా సంఘ మును నేను కట్టుదును అని ఆయన చెప్పారు (మత్తయి 16:18). ఆయన ఒకే ఒక్క సంఘమును స్థాపించుటకు వాగ్దా నము చేసెను అది ఆయన సంఘము.

క్రీస్తు సంఘము సామాన్య సామగ్రితో నిర్మించబడలేదు. అది రాయి, కఱ్ఱ, ఇను ముతో నిర్మించబడలేదు. అది ఆత్మీయ రాళ్లతో నిర్మించబడెను. యేసు క్రీస్తు దాని పునాది (1 కొరింథీ 3:11). ఆయనే దాని ముఖ్యమైన మూలరాయి (1 పేతురు 2:6; అపొ.కా. 4:11). క్రైస్తవులు అనే సజీవ మైన రాళ్లతో క్రీస్తు సంఘము నిర్మించ బడింది (1పేతురు 2:5). అందువలన రక్షింపబడిన ప్రతివారు ఆ సంఘముతో ప్రభువుచే చేర్చబడుచున్నారు (అపొ.కా. 2:47). క్రీస్తుసంఘ ఆరంభదినాన్ని గూర్చి అపొ.కార్యములు రెండవ అధ్యాయము చెప్పుచున్నది. తదుపరి అధ్యాయాలు

వేర్వేరు చోట్ల స్థానిక క్రీస్తు సంఘము లెట్లు స్థాపించబడెనో చెప్పుచున్నవి. క్రీస్తు సువార్త ప్రకటింపబడిన చోట క్రీస్తు సంఘము స్థాపింపబడెను. ప్రభువు సంఘమునకు హెచ్చరికలుగా క్రొత్త నిబంధన పత్రికలు వ్రాయబడెను.

వందలాది సంవత్సరముల మట్టుకు భూమి యందంతటా క్రీస్తు సంఘమే వుండెను. లేఖనములలో అది దేవుని సంఘము (1 కొరింథీ 1:2), దేవుని మందిరము (1 కొరి 2:15), క్రీస్తు సంఘము (రోమా 16:16) అని పిలువబడెను. కేథలిక్కు సంఘము (క్రీ॥శ॥ 606), లూథరన్ (క్రీ॥శ॥ 1530), ఎపిస్కోపల్ (క్రీ॥శ॥ 1534), ప్రెస్బిటేరియన్ (క్రీ॥శ॥ 1739) మొదలగు డినామినేషన్లన్నియు మానవకల్పితములే. అవేమీ ఉద్భవించక ముందునుండే క్రీస్తు యొక్క సంఘమున్నది.

ప్రభువు యొక్క ప్రతి స్థానిక సంఘము స్వాతంత్ర్యము కలిగియున్నది. అయినను స్థానిక సంఘములన్నియు క్రొత్త నిబంధన లేఖనములను బట్టి ఒండొరులతో సహవాసము కలిగియున్నవి. ప్రతి స్థానిక సంఘము స్వయం ప్రతిపత్తి కలిగి పెద్దలచే పాలింపబడును. ఆ పెద్దలు కాపరులనియు, అధ్యక్షులనియు, పర్యవేక్షకులనియు లేఖనములు చెప్పుచున్నవి (తీతు 1:5–9; 1 తిమోతి 3:1–7; ఎఫెసీ 4:11; 1 పేతురు 5:1–4). ఈ మనుష్యులు తమ స్థానిక సంఘము నుండి స్థానిక సంఘ సభ్యులచే లేఖనార్థమైన అర్హత కలిగియుండుటను బట్టి ఎంపిక చేయబడుదురు. ప్రతి స్థానిక సంఘములోను ఇద్దరుగాని, అంత కంటె ఎక్కువగాని పెద్దలు లేక కాపరులుందురు.

మరల ప్రతి స్థానిక సంఘము అర్హత గలవారిని పరిచారకులుగా ఏర్పాటు చేసికొనును (1 తిమో 3:8–13). ఈ మనుష్యులు సంఘావసరతల కొరకు పరిచర్య చేయుదురు (అపొ.కా. 6:1–6). బోధకులు, ఉపదేశకులు స్థానిక సంఘములో వాక్యోపదేశము చేతురు (1 తిమో 4:2; రోమా 10:13–15; ఎఫెసీ 4:11; హెబ్రీ 5:12).

అనేక సంవత్సరముల మట్టుకు ఒకే ఒక్క సంఘముండెను. ప్రతి స్థానిక సంఘము స్వతంత్రము కలిగి, స్వీయ పాలనతో, క్రొత్త నిబంధనయే తన మార్గదర్శిగా పెద్దలు పరిచారకులచే పాలింపబడుచు, బోధకులు, ఉపదేశకులుచే బోధింపబడుచు కొనసాగుచుండెను. ప్రతి స్థానిక సంఘూరాధన బోధ అంతా ఒకే లాగుండెను (1 కొరింథీ 16:1–2; అపొ.కా. 20:4; కొలస్స 3:16). అయితే కొంత కాలానికి కొన్ని స్థానిక సంఘములు క్రొత్త నిబంధనను నిర్లక్ష్యము చేసి మానవ కల్పిత అభిప్రాయములను అనుసరించుటకు మొదలిడినవి. మొదటిగా సంఘ పెద్దల విషయములలో మార్పులు సంభవించెను. ఒకే సంఘములో యున్న పెద్దలలో ఒకని స్థాయి మిగతావారిపై హెచ్చింపబడెను.

అట్టివానిని వీరు బిషప్ అని పిలువ మొదలిడిరి. ఈలాంటి బిషప్పులు మిగతా సంఘాలలో యున్న బిషప్పులతో కలిసి కొనుట కారంభించిరి. కొన్ని వందల సంవత్సరముల తరువాత ఈ బిషప్పులు తమలో ఒకరిని పోపుగా ఎన్నిక చేసికొనిరి. అతడు బిషప్పులకు ముఖ్య బిషప్పాయెను.

ఇవ్విధముగా కొంత కాలానికి క్రీస్తు సంఘము క్రొత్త నిబంధన నుండి తొలగిపోవుట వలన సంపూర్తిగా కలుషితమాయెను. ఈ కలుషిత మార్పుల నుండి కేథలిక్కు సంఘము ఆవిర్భవించెను. ఈ కేథలిక్కు సంఘము తదుపరి రోమన్ కేథలిక్కు, గ్రీకు ఆర్థోడాక్సు అను సంఘములుగా చీలికలాయెను. కేథలిక్కు సంఘము నుండి మరికొన్ని గుంపులుగా విడిపోయి లూథరన్ మరియు ఆంగ్లికన్ సంఘములుగా చీలిరి. కాలము గడుచుకొలది వీరు ప్రెస్బిటేరియన్, బాప్టిస్టు, మెథడిస్టు సంఘములుగా చీలిపోయిరి. వీరిలో నుండి మరి కొన్ని శాఖోపశాఖలుద్భవించెను. నేడు వేలకొలది మానవ కల్పిత డినామినేషన్లున్నవి గాని క్రీస్తు సంఘమయితే ఒకే ఒక్కటి వున్నది.

ఈ రకమైన భ్రష్టత్వము సంభవించునని పరిశుద్ధాత్ముడు క్రొత్త నిబంధన లేఖకుల ద్వారా ముందుగనే హెచ్చరించెను (2 థెస్స 2:1-12; 1 తిమో 4:1-3; 2 తిమో 4:3-4; 2 పేతు 2:1-3). "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల బోధ యందు లక్ష్యముంచి విశ్వాసభ్రష్టులగుదురని ఆత్మతేటగా చెప్పు చున్నాడు. ఆ అబద్ధికులు వాతవేయబడిన మనస్సాక్షి గలవారై వివాహము నిషేధిం చుచు సత్యము విషయమై అనుభవ జ్ఞా నము గల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు" (1 తిమోతి 4:1-3).

పెద్దలైన కొందరు ప్రభువు సంఘము లోనికి అసత్యమును కొనితెత్తురని అపొ. పౌలు హెచ్చరించాడు (అపొ.కా. 20: 28-30). క్రీస్తు స్థాపించిన మొట్టమొదటి సంఘము నేటికిని యున్నది. ఆయనదైన ఈ సంఘమునకే రక్షింపబడినవారిని ఆయన అనుదినము నేటికిని చేర్చుచున్నారు. మానవ కల్పిత సిద్ధాంతములు, డినామినేషన్లు విడిచి, క్రొత్త నిబంధన బోధకు విధేయులైన వారెక్కడ వున్నను అక్కడ క్రీస్తు సంఘమును నేడు మనము కనుగొనవచ్చును.

మిత్రుడా యేసు ప్రభువు స్థాపించిన ఆ మొట్టమొదటి సంఘములో నీవు సభ్యుడవా?

– లూయిస్ రష్‌మోర్

# నాలుక సమస్యలను తెచ్చునా?
## (The Tongue Causes Troubles?)

*- Garry Colley*



"ఆలాగుననే నాలుక కూడ చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును?" అని పరిశుద్ధాత్మావేశ లేఖకుడగు యాకోబు చెప్పాడు (యాకోబు 3:5). చిన్న అగ్గిపుల్ల పెద్ద అడవిని తగులబెట్టును. అమెరికాలో కాలిఫోర్నియా అడవులలో రగిలిన కార్చిచ్చు చిన్న అగ్గిపుల్లవలన సంభవించెను! గనుక నాలుక చిన్న అవయవమే అయినను దేశముల మధ్య యుద్ధమును రగిలించును, కుటుంబాలను విడదీయును, సంఘములో సంక్షోభములు కలుగజేయును.

నాలుక జారిపడే ప్రదేశములో యున్నది గాని దానిని దంతములు, పళ్ళు కాపలా కాయునని ఒకరు చెప్పారు, నాలుకను సరిగ ఉపయోగించకపోతే పాపపు అపరాధములో పడగలము. "నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయము

ను భద్రముగా కాపాడుకొనుము" (సామె 4:23). ఒకడు ఎట్లు తలంచునో, అట్లే ప్రవర్తించును. ఏలయనగా "హృదయము నిండియున్న దానిని బట్టి నోరు మాటలాడును" (మత్తయి 12:34).

నాలుకను మంచికిగాని, చెడుకుగాని వినియోగింపవచ్చును. క్రీస్తునామమును దానితో ఒప్పుకొనవచ్చును లేదా దూషించవచ్చును. ఒకని కొకడు సహాయపడవచ్చును లేదా హాని చేసుకోవచ్చును. దేవుని నారాధించుటకు గాని, దేవదూషణకు గాని నాలుకను వినియోగింపవచ్చును (కొలస్స 3:8). ఒకనినొకడు మోసగించుటకు నాలుక వినియోగపడును (రోమా 3:13). ఒండొరులను గూర్చి మనం నాలుకతో గుసగుసలాడవచ్చును వారి జీవితమును నాశనం చేయవచ్చును. మరియు జారిన మాటలను వెనుకకు తీసికొనలేము (రోమా 1:29). మంచి మిత్రులను విమర్శిస్తూ, వారిని గూర్చి కొండెములాడుట వలన ఒకని నొకడు కరుచుకొనునట్లు నాలుకను ఉపయోగించవచ్చును, "అయితే మీరు ఒకని నొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి" యని అపొ.పౌలు హెచ్చరించాడు (గలతీ 5:15).

క్రైస్తవులు ఎన్నడు అబద్ధమాడరాదు గాని నాలుక అబద్ధము చెప్పగలదు! ఒకనితో నొకడు అబద్ధమాడకుడి యని క్రైస్తవులు హెచ్చరింపబడ్డారు (కొలస్స 3:9; ప్రకటన 21:8). నాలుక పలుకు వ్యర్థమైన మాటల వలన ఒకడు తీర్పు దినమున విమర్శకు లోనగును (మత్తయి 12:36). మనము స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియములోయుండినను, మీ నోట బూతులను విసర్జించుడియని హెచ్చరిక చేయబడ్డాము (కొలస్స 3:8). కృతజ్ఞతా వచనమే మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను, పోకిరి మాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు, ఇవి మీకు తగవు" అని పౌలు క్రైస్తవులను హెచ్చరించాడు (ఎఫెసీ 5:4).

సహోదరులను ప్రోత్సహించుటకు, మన పరలోకతండ్రిని ఆరాధనలో ఘనపరచుటకు, మన బిడ్డలను ప్రభువు యొక్క బోధలోను, శిక్షలోను పెంచుటకు మన నాలుకను వినియోగిస్తే అది ఎంత ఆశీర్వాదకరమో! (ఎఫెసీ 6:4). ప్రభువు ఆజ్ఞాపించిన రీతిగా సర్వలోకమునకు సువార్త ప్రకటించుటకు మన నాలుకను వినియోగింపవచ్చును (మార్కు 15:15-16). నశించినవారికి ప్రేమ గల రక్షకుని గూర్చి మనం చెప్పగలము. ఆయన సంఘమును గూర్చి, ఆయన రక్షణ మార్గమును గూర్చి యితరులకు చెప్పుటకు మన నాలుకను వినియోగించాలి. మరల విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు, బాప్తిస్మము ను గూర్చి చెప్పుటకు మన నాలుకను వినియోగించాలి. మన నాలుకను సద్వినియోగము చేయుటకు జాగ్రత్త పడుదము.

– గేరీ కోలి

# కోపిష్టుడైన అలెగ్జాండరు

## (Alexander, the Angry)

***- Bill Dillon***

అలెగ్జాండరు చక్రవర్తి ప్రపంచ చరిత్రలో గొప్ప పేరు గాంచిన విజయములు సాధించిన వ్యక్తి. అతడు గ్రీసు దేశమునే గాక ఐగుప్తును, పర్షియాను కూడా జయించాడు. అతడు భారతదేశము మట్టుకు దండయాత్రలు జరిపాడు. అతనికి 33 సంవత్సరములు వచ్చేనరికి ఆనాటికాలపు విశ్వవ్యాప్తముగా తిరుగు లేని యోధుడు. అతడు ప్రపంచాన్ని జయించినా, తనకు తాను జయించుకోలేకపోయాడు.

క్లైటస్ (Cletus) అనునతడు అలెగ్జాందరుకు ఆప్తమిత్రుడు. చిన్ననాటి నుండి వారిద్దరు కలిసిమెలిసి పెరిగారు. అంతే కాకుండా వారిద్దరు కలిసి అనేక దండయాత్రలు జరిపి అనేక యుద్ధ విజయాలు సాధించారు. మరియు ఒకానొక సందర్భములో క్లైటస్ అలెగ్జాండరు ప్రాణమును కూడా రక్షించాడు.

అయితే ఒకానొక దినమందు జరిగిన త్రాగుడు విందులో క్లైటస్ అలెగ్జాండరును అనకూడని మాటలాడగా అతడు కోపోద్రిక్తుడయ్యాడు. అలెగ్జాండరు తన కోపమును ఆపుకోలేక చేతిలోయున్న బల్లెమును క్లైటస్ మీదికి విసరగా, దాని ధాటికి క్లైటస్ తక్షణమే మృతి జెందాడు. తదుపరి అలెగ్జాండరు తన ప్రాణమిత్రుని గూర్చి ఘోరముగా విలపించాడు. అతడెంత శూరుడైనను, వీరుడైనను క్లైటస్‌ను తిరిగి బ్రదికించుకోలేకపోయాడు. అలెగ్జాండరు ఈ లోకాన్ని జయించాడు. గాని తనను తాను జయించలేకపోయాడు. అతడు సైన్యాలను ఆజ్ఞాపించిగలిగి యుండెను గాని తన భావములను అదుపులో యుంచుకొనలేకపోయెను. అతడు అసంఖ్యాకమైన సేనలను కంట్రోలు చేయగలిగెను గాని తన కోపమును అదుపులో యుంచుకొనలేకపోయెను.

మత్తు పదార్థములను సేవించియున్న కాలములో వాటి ప్రభావము వలన కంట్రోలు చేయబడదగిన కోపము అగుపడదు. అట్టి సందర్భములో ఎంతటి ప్రగాఢ మిత్రులైనను వారి మధ్యనున్న ప్రేమానురాగములు ఎందుకు పనికిరావు.

అయితే సరియైన సమయములో అలెగ్జాండరు చక్రవర్తి సొలొమోను మహారాజు పరిశుద్ధాత్మావేశము వలన పలికిన మాటలను గ్రహించలేకుండెను: "పరాక్రమశాలి కంటె దీర్ఘశాంతము గలవాడు శ్రేష్టుడు, పట్టణము పట్టుకొనువాని కంటె తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్టుడు" (సామెతలు 16:32).

- బిల్ డిల్లాన్

# యెఫ్తా యొక్క కుమార్తె
## (Jephtha's Daughter)

*- Eric Lyons*



న్యాయాధిపతులు 11:29-40లో వ్రాయబడిన యెఫ్తాను గూర్చియు అతని కుమార్తెను గూర్చియు బైబిలు విద్యార్థులందరు ఎరిగియే యుందురు. యెఫ్తా ఇశ్రాయేలీయుల యొక్క న్యాయాధిపతి కాగా "యెహోవా ఆత్మ యెఫ్తా మీదికి రాగా అతడు గిలాదులోను, మనష్షేలోను సంచరించుచు గిలాదు మిస్పేలో సంచరించి గిలాదు మిస్పే నుండి అమ్మోనీయుల యొద్దకు సాగెను" (న్యాయా 11:29).

"అప్పుడు యెఫ్తా యెహోవాకు మ్రొక్కుకొనెను, ఎట్లనగా నీవు నా చేతికి అమ్మోనీయులను నిశ్చయముగా అప్పగించిన యెడల, నేను అమ్మోనీయుల నుండి క్షేమముగా తిరిగి వచ్చునప్పుడు నన్ను ఎదుర్కొనుటకు నా యింటి ద్వారము నుండి బయలుదేరి వచ్చునదేదో అది యెహోవాకు ప్రతిష్టతమగును; మరియు దహన బలిగా దానిని నర్పించెదననెను" (న్యాయా 11:30-31). యెఫ్తా అమ్మోనీయులను ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ అణచివేసెను. అయితే అతడు తన ఇంటికి తిరిగి వచ్చినప్పుడు అతని కుమార్తె అతని ఎదుర్కొనెను (న్యాయా 11:32-34). అనగా అతని మాట ప్రకారము ఆమె యెహోవాకు ప్రతిష్టతమాయెను, మరియు

దహనబలిగా అతడామెను అర్పించబద్ధుడాయెను. "అతడు తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున ఆమెకు చేసెను" అని న్యాయా 11:39లో వ్రాయబడియున్నది.

**యెఫ్తా తన కుమార్తెను అక్షరార్ధముగా దహనబలిగా అర్పించెనా?** అది సాధ్యమా? (11:29-40). అవును ఇది సాధ్యమే. (విచారం యేమంటే చరిత్రలో అనేక మంది పిల్లలు శక్తివంతమైన నాయకుల వలన బలి అర్పించబడ్డారు. వారిలో యూదాను పాలించిన దుష్టరాజులు కూడ లేకపోలేదు (2 దినవృ 28:1-3; 33: 6-9). అయితే యెఫ్తా నిజముగా తన కుమార్తెను బలిగా యిచ్చియుంటే అతడొక ఘోరపాపము చేసినవాడగును. ఏలయ నగా మానవులను దహనబలిగా అర్పిం చుటను దేవుడు ఖండించారు (ద్వితీయ 12:31; 18:10). ఇంకా యేమంటే యెఫ్తా తన కుమార్తెను దహనబలిగా దేవునికి అర్పించియుంటే తన చర్యలను దేవుని అనుమతి లేకుండా చేసియుండెను (ఈ విషయంలో దేవుని మౌనము ఆయన అంగీకారము కాదు).

## అలంకారప్రాయమైన బలి

యెఫ్తా యొక్క సమస్యకు శ్రేష్టమైన జవాబు యేమంటే కొన్ని సార్లు "ఆ బలి" అలంకారరీతిగా అర్పించబడుచుండెను. ఆధునికంగా మనం మన సమయాన్ని, ధనాన్ని, నిద్రను, శక్తిని సత్క్రియల కొరకు త్యాగం (బలి యిచ్చుచున్నట్లు) చేయుచున్నట్లు చెబుతూ ఉంటాము. ఇట్టి అలంకార రూపకమైన బలియాగము పూర్వము ఇశ్రాయేలులో కూడ యుండెనని గమనించుము. ముందునుండే ఇశ్రాయేలీయులు ఐగుప్తులో పదియవ తెగులు (జ్యేష్ఠ సంతానము మరణము) తరువాత, ఇశ్రాయేలు ప్రజలు దేవునికి జంతువులను మనుష్యలను కూడ అర్పించారు. "ఇశ్రాయేలీయులలో మనుష్యుల యొక్కయు పశువుల యొక్కయు ప్రథమ సంతతి అనగా ప్రతి తొలిచూలు పిల్లను నాకు ప్రతిష్టించుము, అది నాదని" యెహోవా దేవుడు చెప్పెను (నిర్గమ 13:27). ఒక విధముగా "మగదైన ప్రతి తొలిచూలు పిల్ల" యెహోవాకు బలిగా అర్పించబడెను" (నిర్గమ 13:15).

అయితే మగదైన తొలిచూలు దేవునికి ప్రత్యేకముగా ఎట్లు అర్పించబడిరి? వారందరు అక్షరార్ధముగా దేవునికి దహన బలిగా అర్పించబడిరా? పవిత్ర జంతువుల తొలి మగ సంతానము దహనబలిగా అర్పించబడేదిగాని గాడిదలాంటి అపవిత్రమైన జంతువుల తొలిపిల్లను వెలయిచ్చి విడిపించి దానికి ప్రతిగా గొర్రెపిల్లను ప్రతిష్ఠింపవలెను (నిర్గమ 13:13; సంఖ్యా 18:15). అనగా ఆ గాడిద బలియై మరణించకుండా దాని స్థానముననే వేరొకటి అర్పించవలెను.

ఇశ్రాయేలీయులలో తొలిచూలు మగ పిల్లను బలిగా అర్పించుటకు బదులు (నిర్గమ 13:2; 12-16; 22:29-30), దేవుడు లేవీయులను తన సేవార్థమై ప్రత్యేకపరచెను. "లేవీయులు యెహోవా

సేవ చేయువారవుటకు" ప్రతిష్ఠార్పణముగా వారు ప్రతిష్ఠింపబడిరి (సంఖ్యా 8:11).

### లేవీయులు అర్పణగా

దేవుడిట్లు చెప్పారు : "ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను నా వశము చేసికొనియున్నాను. ప్రతి తొలిచూలియు నాది గనుక లేవీయులు నావారై యుందురు. ఐగుప్తు దేశములో ప్రతి తొలిచూలును నేను సంహరించిననాడు మనుష్యుల తొలిచూలులనేమి, పశువుల తొలిచూలులనేమి ఇశ్రాయేలీయులలో అన్నింటిని నా కొరకు ప్రతిష్ఠించుకొంటిని, వారు నావారై యుందురు. నేనే యెహోవాను" అని ఆయన చెప్పెను (సంఖ్యా 3:12,13).

పవిత్ర జంతువులు దేవునికెట్లు అర్పించబడెను? దహనబలిగా, అక్షరార్థముగా, ప్రజలలో తొలిచూలు మగవారు దేవునికెట్లు అర్పించబడిరి? అక్షరార్థముగా, దహనబలిగా గాక, త్యాగపూరితమైన సేవ చేయుట ద్వారా అర్పించబడిరి (రోమా 12:1).

లేవీయులు దేవుని సేవార్థమై ప్రతిష్ఠింపబడుట ఒకవిధమైన అర్పణయని లేవీకాండము 8వ అధ్యాయము తెలియజేయుచున్నది. దేవుడు మోషేకు ఈలాగు సెలవిచ్చెను : "నీవు యెహోవా సన్నిధికి లేవీయులను తోడుకొని వచ్చిన తరువాత ఇశ్రాయేలీయులు తమ చేతులను ఆ లేవీయుల మీద ఉంచవలెను. లేవీయులు యెహోవా సేవ చేయువారవుటకు అహరోనును ఇశ్రాయేలీయులును ప్రతిష్ఠార్పణముగా వారిని యెహోవా సన్నిధిని ప్రతిష్ఠింపవలెను. లేవీయులు ఆ కోడెల తల మీద తమ చేతులుంచిన తరువాత నీవు లేవీయుల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు యెహోవాకు వాటిలో ఒక దానిని పాప పరిహారార్థబలిగాను రెండవ దానిని దహనబలిగాను అర్పించి అహరోను ఎదుటను అతని కుమారుల యెదుటను లేవీయులను నిలబెట్టి యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా వారిని అర్పింపవలెను. అట్లు నీవు ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను వేరుపరచవలెను. లేవీయులు నావారై యుందురు.

తరువాత నీవు వారిని పవిత్రపరచి ప్రతిష్ఠార్పణముగా వారిని ప్రతిష్ఠించునప్పుడు లేవీయులు ప్రత్యక్ష గుడారములో సేవ చేయుటకై లోపలికి వెళ్లవచ్చును. ఇశ్రాయేలీయులలో వారు నా వశము చేయబడినవారు, తొలిచూలియైన ప్రతివానికి అనగా ఇశ్రాయేలీయులలో ప్రథమ సంతానమంతటికిని ప్రతిగా నేను వారిని తీసికొనియున్నాను. ఏలయనగా మనుష్యులలోను, పశువులలోను, ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి మారుగా వారిని నా కొరకు ప్రతిష్ఠించుకొంటిని. ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి ప్రతిగా మారుగా లేవీయులను తీసికొని యున్నాను" (సంఖ్యా 8:10-18).

## సాదృశ్యరూపక బలి

లేవీయులు సాదృశ్యముగా దేవుని యెదుట అర్పించబడినట్లు యెఫ్తా కూడా తన కుమార్తెను సాదృశ్యముగా దేవునికి అర్పించియుండ వచ్చుననునది దృఢము. ఆమె ప్రత్యక్ష గుడారము దగ్గర దహన బలిగా అర్పించబడియుండవచ్చును. ఎట్లనగా ఆమె ప్రత్యక్ష గుడారము యొక్క ద్వారము యొద్ద సేవించే సేవకురాండ్ర లలో ఒకతెగా అర్పించబడెను (నిర్గమ 38:8, 1 సమూ 2:22). కొన్ని శతాబ్ద ముల తరువాత అన్నా వలె యెఫ్తా యొక్క కుమార్తె కూడ "దేవాలయము విడువక ఉపవాస ప్రార్ధనలతో రేయింబవళ్లు" బహుశ ఆమె సేవ చేయుచుండెను (లూకా 2:36-28).

ఇట్టి సాదృశ్య రూపక అర్పణ వాస్తవము. ఏలయనగా యెఫ్తా యొక్క కుమార్తె గాని ఆమె చెలికత్తెలుగాని ఆమె మరణమును గూర్చి యెన్నడును ప్రలాపించలేదు. వారు ఆమె మరణమును గూర్చి కాదు గాని తన కన్యాత్వమును గూర్చి ప్రలాపించిరి (న్యాయాధి 11:38). నిజానికి ఆమె కన్యా త్వమును గూర్చి మూడుమారులు ప్రస్తా వించబడెను (11:37-39). యెఫ్తా తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున ఆమెకు చేసినను దానికి ముందే ఆమె కన్యాత్వమును గూర్చి ప్రలాపించినట్లు ఆఖరిగ ప్రస్తావించబడెను. మరియు ఆమె పురుషుని ఎరుగనే లేదు.

యెఫ్తా నిజంగా ఆమెను చంపి దహన బలిగా అర్పించియుంటే ఆమె కన్యాత్వ మును గూర్చి పదే పదే ప్రలాపించుట అర్థరహితము. సరిగదా యెఫ్తా యొక్క కుమార్తె దేవుని ఆలయ ద్వారము దగ్గర పనిచేయుచు యుండుటకు అర్పించబడిన యెడల, తన శేషజీవితమంతయు ఏకాకి గా, బిడ్డలు లేనిదానిగా దేవుని సేవ చేయుట కర్పించబడెననుటలో అర్థ మున్నది. గనుక తాను, తన చెలికత్తెలు కూడ ఆమె యొక్క కన్యాత్వమును గూర్చి ప్రలాపించుట యోగ్యమే.

బైబిలు సంగతులను బైబిలునే జవాబి చ్చుటకు మనము సహకరించిన యెడల యెఫ్తా కుమార్తె యొక్క సాదృశ్య రూపక అర్పణము మనము సరిగా గ్రహించుకో గలము!


– ఎరిక్ లాయెన్స్



# నలుగురు మిత్రులు, ఒక రోగి

## (One sick man and Four Friends)

*- Joshua Gootam*



యేసుప్రభువు ఈ లోకంలో యున్న ప్పుడు ప్రజలలో ఆయన గొప్ప ప్రఖ్యాతి గాంచారు. ఆయన మాట్లాడుచుండగా గొప్ప జనసమూహములు, పురుషులు, స్త్రీలు ఆయన చుట్టు గుమిగూడేవారు. యేసు వారికి బోధించేవారు. ఇట్టి సంద ర్భంలో జరిగిన ఒక సంఘటనను మనము మార్కు సువార్త 2:1-12లో చూడ గలము. దాన్ని ఇప్పుడు చదువుకొందము.

"కొన్ని దినములైన పిమ్మట ఆయన మరల కపెర్నహూములోనికి వచ్చెను. ఆయన యింట ఉన్నాడని విన వచ్చినప్పు డు అనేకులు కూడి వచ్చిరి గనుక వాకిట నైనను వారికి స్థలము లేకపోయెను. ఆయన వారికి వాక్యము బోధించు చుండగా కొందరు పక్షవాయువు గల ఒక

మనుష్యుని నలుగురి చేత మోయించు కొని ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి. చాలా మంది కూడి యున్నందున వారాయన యొద్దకు చేరలేక, ఆయన యున్నచోటికి పైగా ఇంటికప్పు విప్పి సందు చేసి పక్షవాయువు గలవానిని పరుపుతోనే దింపిరి. యేసు వారి విశ్వాసము చూచి-కుమారుడా, నీ పాపములు క్షమింపబడియున్నవని పక్ష వాయువు గల వానితో చెప్పెను.

శాస్త్రులలో కొందరు అక్కడ కూడియుండిరి. వారు ఇతడు ఇట్లెందుకు చెప్పుచున్నాడు? దేవదూషణ చేయు చున్నాడు గదా; దేవు డొక్కడే తప్ప పాపములను క్షమింపగల వాడెవడని తమ హృదయములో ఆలోచించుకొనిరి. వారు తమలో తాము ఈలాగున ఆలోచించుకొనుట యేసు వెంటనే తన ఆత్మలో తెలిసికొని-మీరీ సంగతులు మీ హృదయములో ఎందుకు ఆలోచించు కొన్నారు? ఈ పక్షవాయువు గల వానితో నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా? నీవు లేచి నీ పరుపె త్తికొని నడువుమని చెప్పుట సులభమా? పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్య కుమారునికి అధికారము కల దని మీరు తెలిసికొనవలెనని వారితోచెప్పి పక్షవాయువు గల వానిని చూచి-నీవు లేచి నీ పరుపెత్తికొని యింటికి పొమ్మని నీతో చెప్పుచున్నాననెను.

తక్షణమే వాడు లేచి పరుపెత్తికొని వారందరి యెదుట నడచిపోయెను గనుక వారందరు విభ్రాంతి నొంది, మన మీలాంటి కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి".

యేసు ప్రభువు ఈ మహత్కార్యము చేసినప్పుడు అక్కడున్న ప్రజలందరిని అట్లుంచి, పక్షవాయువు రోగము గల వానిని మోసుకొని వచ్చిన నలుగురిలో ఆయనకు బహుశ కనబడి లక్షణములును కొన్నింటిని మనము చూద్దాం. వారికున్న ఈ లక్షణాలను ఆయన గమనించి హర్షించి యుంటారు.

ఒకని అవసరాన్ని గ్రహించిన నలుగురి మనుష్యులను ఆయన అక్కడ చూచారు. రోగియైనవాడు వారి మిత్రుడు. అతని అవసరాన్ని గూర్చి వారు గ్రుడ్డి వారు కారు. అతనికి సహాయం చేయడా నికి ముందుకు వచ్చారు. మంచి సమర యుని కథనంలో మనమొక యాజకుని ఒక లేవీయుని కనుగొంటాము. దొంగల చేతులలో చిక్కి, కొట్టబడి కొరప్రాణముతో యున్న వానినొకని వారు కనుగొనినను, అతనికేమీ సహాయపడకుండా తమ త్రోవ ను వెళ్లిపోయారు. ఈ నలుగురు మిత్రు లైతే అట్టివారుకారు; మంచి సమర యుని .వలె ఆపదలో నున్న వానికి సహాయపడు టకు వారు ముందుకు వచ్చారు.

మనము ఒండొరుల అవసరాలను తీర్చడానికి ఎల్లప్పుడు ప్రయత్నించాలి. "మనమట్లు సహాయపడితే, మిక్కిలి అల్పు

లైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" అని అంత్యతీర్పులో ప్రభువు మనతో చెప్పును (మత్త 25:31-43 వరకు చదవండి). మన పొరుగువాని అవసరాలలో మనము సహాయపడు విధానాన్ని బట్టి దేవుని యెడల మనకున్న ప్రేమ యెట్టిదో వ్యక్తపరచబడతాది.

అందుకే, "ఈ లోక జీవనోపాధి గలవాడై యుండి తన సహో దరునికి లేమి కలుగుట చూచి అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపని వాని యందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?'' అని యెూహాను ప్రశ్నించుచున్నాడు (1 యోహాను 3:17).

**తరువాత వారిలో,** ప్రయత్నించిన **నలుగురి మనుష్యులను యేసుప్రభువు చూచారు.** వారికి బదులు ఇంకెవరో ప్రయత్నించే వరకు వారు కనిపెట్టలేదు. "దినములు చెడ్డవి గనుక మీరు సమయ మును పోనియ్యక సద్వినియోగము చేసి కొనుచు, అజ్ఞానుల వలెకాక జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొ నుడి" యని మనకు ఉపదేశించబడింది (ఎఫెసీ 5:15-16).

'అలసించిన ఆశాభంగము' అనే తెలుగు సామెత ఒకటి యున్నది. ఈ నలుగురు మిత్రులు తమకు దొరికిన తరుణాన్ని సమయాన్ని పోనిచ్చిన యెడల ప్రభువు మరల వారికి బహుశ దొరుకక పోవును. వారి మిత్రుడింకా రోగియై యుండును. మనము ప్రభువు కొరకు ప్రయత్నించిన యెడల ఆయన తప్పక సహాయం చేస్తారు. "నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయ గలను" అని అందుకే పౌలు చెప్పగలి గాడు (ఫిలిప్పీ 4:13). వారు ప్రయత్నిం చారు. ప్రభువు స్వస్థపర్చారు.

పక్షవాయువు గలవానిని ఆయన యొద్దకు మోసికొనివచ్చిన ఆ నలుగురు కలిసి పనిచేసినట్లు యేసు ప్రభువు చూచారు. ఆ నలుగురు అతన్ని మోసే టప్పుడు వారిలో వారు పోట్లాడుకొంటే, అతడు తన రోగముతోనే ఉండి యుండే వాడు. అయితే మనందరం ఐక్యత కలిగి యుండాలని దేవుడు కోరుచున్నారు. పాపులను క్రీస్తునొద్దకు తెచ్చుటలో నేటి క్రైస్తవులు ఘోరంగా విఫలమయ్యారు. ఎందువలన? వారిలో ఒకరికి ఒకరు పడదు; వేర్వేరు సంఘాలుగా విడిపోయి ఐక్యత కలగాలంటే అదెట్లు సాధ్యమౌ తాది?

"సహోదరులు ఐక్యత కలిగి నివ సించుట ఎంత మేలు! ఎంత మనోహర ము!" (కీర్తన 133:1). క్రీస్తు నామము ధరించిన వారందరు ఒకే శరీరములో యుండి ఏకమై యుండాలని ఆయన కోరుచున్నారు. "అందరును ఒక్క భావముతో సువార్త విశ్వాస పక్షమున పోరాడుచు ఏకమనస్సు గలవారై నిలిచి యున్నారని నేను మిమ్మును గూర్చి విను


లాగున మీరు క్రీస్తు సువార్తకు తగినట్లుగా ప్రవర్తించుడి" యని పరిశుద్ధాత్మ ద్వారా పౌలు చెప్పుచున్నాడు (ఫిలిప్పీ 1:28). మానవ శరీరములో యున్న అవయవ ములన్నీ ఒకదానితో ఒకటి ఎట్లు కలిసి పనిచేస్తాయో, అట్లే సంఘములో యున్న ప్రతివారు కలిసి పనిచేయాలి. ఇట్టి ఐక్యత దేవునికి ప్రీతికరమైనది (1 కొరింథి 12, ఎఫెసీ 4).

చివరిగా క్రీస్తును పంచుకోవడానికి ఆస్తికి గలిగిన వారిని ఆ నలుగురిలో యేసు ప్రభువు చూచారు. అంద్రెయ మొదట యేసును కనుగొనినప్పుడు "అతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి, మేము మెస్సీయను కనుగొంటిమని అతనితో చెప్పి యేసునొద్దకు అతని తోడుకొని వచ్చాడు" (యోహాను 1:41). పక్షవాయువు గలవానిని తన నలుగురు మిత్రులు క్రీస్తునొద్దకు తీసికొని వచ్చారు. ఆయన అతని స్వస్థపరిచారు. ఈ లోకంలో అనేక మిత్రులు మనకుండ వచ్చును. మనం వారిని క్రీస్తునొద్దకు తీసికొని వచ్చే వరకు వారికి ఆత్మీయ స్వస్థత లభించదు.

మనం యేసుప్రభువు నందు ప్రగాఢమైన విశ్వాసముంచాలి. ఆయన గూర్చి ఇతరులకు చెప్పాలి. అపొ.పౌలు ఇట్లనుచున్నాడు "విశ్వసించితిని గనుక మాటలాడితిని అని వ్రాయబడిన ప్రకారము అట్టి విశ్వాసముతో కూడిన ఆత్మ గలవారమై ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మిమ్మును కూడ లేపి మీతో కూడ తన యెదుట నిలుబెట్టునని యెరిగి, మేమును విశ్వసించుచున్నాము. గనుక మాటలాడుచున్నాను (2 కొరింథీ 4:14-15).

అపొస్తులులు బెదిరించబడి నను, హింసించబడినను సరే మేము క్రీస్తును గూర్చి విన్నవాటిని, కన్నవాటిని చెప్పలేకయుండలేమన్నారు (అపొ.కా.4: 18-20). ఇతరుల యెడల ఆసక్తి కలిగి, శక్తి కొలది ప్రయత్నిస్తూ, ఐక్యత కలిగి మనం క్రీస్తును గూర్చి ఈ లోకానికి ప్రకటిస్తే వారు తప్పక క్రీస్తు శిష్యులవుతారు. ఈ రోజు కూడ ఆయన నీ పాప ఆరోగ్యాన్ని బాగు చేయగలడు. యేసు నందు విశ్వాసముంచుము. నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము, పాప క్షమాపణ నిమిత్తం ఈ రోజే బాప్తిస్మము పొందుము. ప్రభువు నీకు తప్పక సహాయం చేస్తారు (మార్కు 16:16. అపొ.కా. 2:38).

- జాషువా గూటం



# బోధకులు - వారి పని, బాధ్యతలు
## (Preachers - Their Work and Responsibilities)

***- L.R. Wilson***

బోధకులు పనిని గూర్చి చెప్పే అధికారిని నేను కాను గాని తమ పనిని చక్కగా నిర్వర్తించగల బోధకులు మనకు అవుసరం అని ఎరుగుదుము. మాకొక మంచి బోధకుని పంపించండి అని పలు మారులు సహోదరులు మమ్మును అడుగుచు యుంటారు. అయితే మంచి బోధకుని పనిని గూర్చి కొన్ని తలంపులను దిగువ యుంచగోర్తాను.

### బోధకుడు చేయకూడని కొన్ని సంగతులు :

బోధకుడు కొన్ని పనులు ఎట్లు చేయాలో అట్లే అతడు చేయకూడని వాటిని గూర్చి కూడ ముందు కొంత యోచింతము.

**1) బోధకుడు యితరులతో పోటి చేయు వినోద కర్త కాకూడదు :**

వినోదము కలిగించుట అతని పని కాదు. ఆ పని చేయుటకు పోటీ పడు వాడు బోధకునిగాను, వినోదకర్తగాను కూడ విఫలమగును. సువార్తను సంతోషముతో బోధించు వానిగ అతడుండాలి. అయితే వారు బోధించు రీతిని బట్టి సువార్త మరుగు కాకూడదు. సువార్త స్థానములో వేరొక దానిని యుంచలేము.

**2) సంఘము యొక్క పని అంతటినీ బోధకుడే చేయుటకు ప్రయత్నించరాదు :**

బోధకుడే పనులన్నిటిని చేయగలిగితే అతడు సంఘ సభ్యులకు రావలసిన దీవెనలను అపహరించువాడగును, సరి గదా సంఘ సభ్యులను పాడు చేసిన వాడగును. అన్ని పనులు తానే చేసే బోధకుడు మంచి బోధకుడు కాదు గాని సభ్యులందరు పని చేసే లాగున చూచి వారిని సంతోషపెట్టువాడు మంచి బోధకుడు. సంఘ సభ్యులనందరినీ చురుకుగా పని చేయించేవాడు మంచి బోధకుడు. సోమరి యొక్క మెదడు దయ్యాలపుట్ట అను నానుడి నిజం. ప్రజలు దేవుని కొరకు పని చేయునప్పుడు వారు అపరాధములలో పడుదురు. వారి సమయాన్ని ఎట్లు సద్వినియోగం చేయాలో వారెరుగరు. మన తీరిక సమయాన్ని ఎట్లు వినియోగించాలో యనునది ఒక పెద్ద సమస్యే. మనం దేనిని సంపాదించామో దానినే కోల్పోవుటకు ఆ సమయాన్ని వినియోగించే ప్రమాదమున్నది. అందువలన సంఘములో యున్న ప్రతి సభ్యుడు, సభ్యురాలు దేవుని కొరకు పని చేసే ప్రణాళికలను సిద్ధపరచుకోవాలి.

**3. బోధకుడు తన సమయాన్నంతటినీ గృహ దర్శనములకే వాడరాదు :**

బోధకుడు తన సమయాన్ని వేరే ఒక చోట గడుపుచు ప్రయోజనకరమైన బోధను చేయలేడు. అతడు కొంతమట్టుకు గృహ దర్శనములు చేయుట మంచిదే. అయితే గ్రంథ పఠనము కొరకు, ప్రసంగ సిద్ధపాటు కొరకు ఎక్కువ సమయాన్ని వినియోగించవలెను. ఏ రకమైన సిద్ధపాటు లేక ప్రసంగించుటకుపకరించు బోధకుడు తనకు తన సంఘానికి చేటు తెచ్చును. దేవుని వాక్యము నుండి పాఠములను వినుటకు సభ్యులు వస్తారు, గాని బోధకుని అరుపుల కొరకు కాదు. బోధకుడు తన ప్రసంగాన్ని సిద్ధపరచుకొనుట మాని సభ్యుల ఇండ్ల చుట్టూ తిరుగుచు వారిని ఆరాధనకు రావాలని ప్రోత్సహించి, చవుకబారు పాఠాన్ని అందిస్తే వారు నిరుత్సాహపడుదురు. ఆరాధనకు హాజరగుట నిర్లక్ష్యము చేతురు. ప్రతి వారము గోజాడబడు సభ్యులు ఎందుకు పనికిరారు.

**4) బోధకుడు ఎన్నడు నిరంకుశుడు కాకూడదు :**

ఒక్కడే సంఘము నంతా నడుపుట దేవుని వాక్యానికి భిన్నముగా యుండును. బోధకుడొక్కడే లేక సంఘ పెద్ద ఒక్కడే సంఘమును నడిపించాలని దేవుడు కోరలేదు. క్రీస్తు సంఘము ఒక మనుష్యుని సంస్థ కాదు లేదా ఒక స్త్రీ యొక్క సంస్థ కాదు. దేవుడు సంకల్పించిన రీతిగా దానిని నడిపించాలి.

**5) బోధకుడు వర్గ భేధాలకు తావీయ కూడదు :**

సంఘములో భేదాభిప్రాయములున్నట్లయితే బోధకుడు ఏదో ఒక గుంపుతో ఏకీభవించకూడదు. అతడొక అభిప్రాయముతో ఏకీభవిస్తే, తక్షణమే వేరొక అభిప్రాయము గలవారు అతనిని శంకింతురు. భేదాభిప్రాయములు గల సహోదరులను ఏకాభిప్రాయము, ఏక తాత్పర్యము గలవారిలాగ చేయుటకు అతడు ప్రయత్నించాలి. "సమాధాన పరచువారు ధన్యులు. వారు దేవుని కుమారులనబడుదురు" అను మాటను అతడెన్నడు మరువరాదు (మత్తయి 5:9). బోధకుడు సంఘములో శాంతి కొరకు లేదా అశాంతి కొరకు ఎక్కువ చేయ గలడు. సంఘములో యున్న సమస్యల కొరకు తరుచు బోధకుడు నిందించ బడుట కద్దు.

## బోధకుడు చేయదగిన సంగతులు

**1) మొదటిగా బోధకుడు సువార్త ప్రకటించాలి :**

సువార్తికుడైన తిమోతికి అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు : "దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యముతోడు నేను ఆనబెట్టి చెప్పునదేమనగా వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయ మందును ప్రయాసపడుము;

సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" (2 తిమో 4:1-2). కేవలము ప్రసంగించుటయే గాక బోధకుడు చేయవలసిన అనేక పనులుంటాయి. నిజమే, గాని బోధించుట అతని ప్రథమ కర్తవ్యము. మిగతావన్నీ ద్వితీయములే.

**2. ప్రజలు సంఘ సమావేశములకు ఇష్టపూర్వకముగా హాజరయ్యే లాగున బోధకుడు పని చేయాలి :**

ప్రజలు బుద్ధిపూర్వకముగా కూటములకు హాజరు కాకపోతే అది వారికి నిష్ప్రయోజనము. కూటములు ఆత్మీయముగా, సహాయకరంగా యుండేలాగున చేయుట వలన బోధకుడు సహాయపడగలడు. అతడు భావపూరితమైన ప్రయోజనకరమైన ప్రసంగములను సిద్ధపరచుకోవాలి, ప్రసంగించాలి. అనేకులు తమ కష్టాలలో, బాధలలో కృంగుచు ఆరాధనకు వస్తారు. దేవుని గ్రంథము నుండి అట్టి వారికి సహాయము లభించునట్లు బోధకుడు ప్రసంగించాలి. నిరుత్సాహములో యున్న వారికి ప్రోత్సాహము లభించాలి. దేవుని ప్రేమ, దయ మొదలగు వాటితో అతడు కూడ నింపబడి యుండాలి.

కూటములకు హాజరగువారికి జీవాహారము పంచిపెట్టుట బోధకుని పని. అతడు అలసిపోయి, సొలసిపోయి, దుఃఖములో మునిగిపోయి యుంటే ఆ పని చేయలేడు. అతడు భావోద్రేకుడు కాకూడదు. క్రీస్తు సువార్తను చాటుసరికి అతడు మంచి మానసిక ఆత్మీయ, భౌతిక స్థితిలో యుండాలి.

**3) బోధకుడు ఎల్లవేళలా సంఘ పెద్దలతో సంప్రదింపులు జరపాలి :**

పెద్దలను సన్మానించు బోధకుని పనిని పెద్దలు బలపరుస్తారు. అయితే చాల మంది పెద్దలు తమ పనిని గూర్చి ఎరిగినవారు కారు. యిది విచారకరం. అయితే సంఘ పెద్దలను అధిగమించి పని చేయుట బోధకుని కర్తవ్యము కాదు. అతడు భవిష్యత్ ప్రణాళికను సిద్ధపరచి సంఘానికి, పెద్దలకు సమర్పించాలి. అతడు మితిమీరిన ఉత్సాహాన్ని ప్రదర్శించకూడదు. సంఘములో ఏ చిన్న పని జరిగించాలన్నా ముందు పెద్దల సంప్రదింపులతో సహకారముతో జరిగించాలి.

**బోధకుడు నిర్మాణాత్మకముగా పని చేయాలి :**

నిజమే, అతని పనిలో బోధకుడు కొన్ని సంగతులు పడగొట్టవలసి వచ్చును. మత శాఖల తత్వము తప్పు, దానిని పడగొట్టాలి. అదే రీతిగా ప్రతి విధమైన దుష్టత్వము పడగొట్టబడాలి. అయితే పడగొట్టడము కంటే కట్టడం మరీ కష్టం. పడగొట్టడం ఎవరైనా చేయగలరు. గాని చాల తక్కువ మంది కట్టగలరు. ఆరాధనలో వాద్య సంగీతము తప్పు అని ఏ బోధకుడైనా చూపించగలడు. అయితే సంఘములలో పాటలు పాడుట నేర్పకపోతే అతని ప్రయత్నము వ్యర్థము. ఆరాధనకు సంఘకృషికి దేవుని సంకల్పమే

మంచి దని బోధకుడు సభ్యులకు నేర్పించాలి.

### లోకమంతా తనను గమనించు చున్నదని బోధకుడు తెలిసికోవాలి :

బోధకుడు ఒక విలన్‌లాగ ప్రవర్తిస్తే సంఘమంతా అతనిని కూడ అట్లే అను కరిస్తాది. అట్టి వారిని ఎవరు గౌరవిం చరు. సువార్తను బోధించువాడు తన తల పైకెత్తుకొని నడిచేవాడవ్వాలి. అతడు దేవుని కుమారుడు. తన్ను తాను గౌరవిం చుకొను వానిని ప్రజలు కూడా గౌరవి స్తారు. ఒకడు అతిగా ప్రవర్తించ నక్కర్లేదు. వేషధారిగ అసలుండకూడదు. స్వార్థపరు లను ప్రజలు ద్వేషిస్తారు. సువార్త బోధకుడు తన సంభాషణను జాగ్రత్తగా గమనించుకోవాలి. పనికిమాలిన విష యాల్లో తన తలదూర్చకూడదు. ఒకవేళ ఆటలలో ఆసక్తిగలవాడైతే, యదార్థము గానే ఆటలు ఆడాలి. ఓడిపోయినా సంతోషంగా యుండాలి.

## సంఘమునకు కొన్ని సలహాలు

### మీ బోధకుని ప్రోత్సహించండి :

అట్లు చేయుట వలన అతనికి గొప్ప సహాయం చేయుదురు. మీరనుకొనిన దాని కంటే అతని పని కష్టమైనది. తమ సమస్యలతో యితరులు అతని దగ్గరకు వస్తారు. గాని తన సమస్యలతో అతడు ఎవరి దగ్గరకు వెళ్లలేడు. యితరులు నిరుత్సాహపడవచ్చు. నిరాశపడవచ్చు. గాని బోధకుడు కాదు. రోగులను దర్శించ డానికి, వివాహములకు, అంత్యక్రియలకు వెళ్లడానికి బోధకుడు నిరాకరించవచ్చును గాని బోధకుడు అట్లు చేయలేడు. తనకు కాని అనేక సమస్యలను బోధకుడు పరిష్కరిస్తాడు. అనేకుల బాధలను భరిస్తాడు. గనుక స్థానిక సంఘ సభ్యులు తమ బోధకుని తరుచు ప్రోత్సహించాలి. అతని గూర్చి మంచి మాటలు పలకాలి.

### మీ బోధకునికి మంచి జీతము నియ్యాలి :

మంచిగా చదువుకొని, చక్కగా బోధిం చే బోధకుడు కావాలని అన్ని సంఘముల వారు తలుస్తారు. సువార్త బోధించుటకు తర్ఫీదునొందుటకు ధనం అవసరం. నిజమే, ప్రపంచములో బోధకుని పని ముఖ్యమే. అయినను సంఘములు తమ బోధకునికి అతి స్వల్ప జీతమునిస్తారు! పనివారైతే రోజుకు కొన్ని గంటలే పనిచేస్తారు. గాని బోధకుడైతే రోజుకు 24 గంటలు డ్యూటీలో వున్న వాడే.

అనేకసార్లు బోధకులు అప్పులలో పడ్తారు. అతడెల్లప్పుడు ఖరీదైన దుస్తులే ధరించాలని బలవంతపెట్టవద్దు. అతని అవసరములన్నిటిని తగురీతిగ స్థానిక సంఘము తీర్చే లాగున సరియైన జీతము నియ్యాలి. నిజమే జీతము కొరకు ఒకడు బోధకుడు కాకూడదు. గాని బోధించే వానికి సంఘం మంచి జీతము నియ్యాలి. ప్రతి స్థానిక సంఘము తమ బాధ్యతల నెరిగియుండాలి.

– ఎల్.ఆర్. విల్సన్

# ఈ షీషకు ఎవరు ?

## (Who was Shishak, any way?)

**- *Harvey Porter***

క్రీ॥పూ॥ 931లో సొలొమోను మరణించిన తరువాత అతని కుమారుడగు రెహబాము ఇశ్రాయేలుకు రాజాయెను. అయితే కొంత కాలానికి ఉత్తరమున నున్న 10 గోత్రములు వారు రెహబాముపై తిరుగుబాటు చేసి తమ దేశమును ఇశ్రాయేలు దేశముగా పిలుచుకొనుచుండిరి. రెహబాముతో యున్న రెండు గోత్రముల అనగా బెన్యామీను, యూదా గోత్రముల వారు తమ దేశమును యూదా దేశముగా నామకరణము చేసికొనిరి.

సొలొమోను రాజుగా యున్నప్పుడు తిరుగుబాటు చేయుచున్న యువకుడొకనిని ఐగుప్తు దేశమునకు అతడు బహిష్కరించెను. అతని పేరు యరొబాము. ఇప్పుడు సొలొమోను మరణించెను. యరొబాము బహిష్కరింపబడిన దేశము నుండి తిరిగి రాగా ఉత్తర భాగమునను్న ఇశ్రాయేలు దేశమునకు రాజుగా ఏర్పరచబడెను. ఇశ్రాయేలు దేశమునకు యూదా దేశమునకు మధ్య స్నేహభావములు యేమీ లేకుండెను. అట్లే రెహబాముకు, యరొబాముకు మధ్య స్నేహభావములు యేమీ లేకుండెను. సరిగదా యరొబాముకు, ఐగుప్తు రాజైన ఫరోయగు షీషకుకు మధ్య స్నేహ సంబంధములుండెను. షీషకు యెరూషలేముపై దండెత్తి దేవాలయములోని బంగారమును, వస్తువులను కొల్లగొట్టుకొని పోవునట్లు యరొబాము అతనిని ప్రోత్సహించియుండెనా? అవునని గాని కాదని గాని చెప్పలేము గాని, అట్లు జరిగి యుండెనను కొనుట న్యాయసమ్మతమే.

అయినను బైబిలు ఇట్లు చెప్పుచున్నది "రెహబాము స్థిరపడి తాను బలపరచబడిన తరువాత అతడును ఇశ్రాయేలీయులందరును యెహోవా ధర్మశాస్త్రమును విసర్జించిరి. వారు యెహోవా యెడల ద్రోహము చేసినందున రాజైన రెహబాము యొక్క ఐదవ సంవత్సరమందు ఐగుప్తు రాజగు షీషకు వెయ్యిన్ని రెండు వందల రథములతోను అరువదివేల గుర్రపు రౌతులతోను యెరూషలేము మీదికి వచ్చెను. అతనితో కూడ ఐగుప్తు నుండి వచ్చిన లూబీయులు, సుక్కీయులు, కూషీయులు అనువారు లెక్కకు మించి యుండిరి. అతడు యూదాకు సమీపమైన ప్రాకారములను పట్టుకొని యెరూషలేము వరకు రాగా ప్రవక్తయైన షెమయా రెహబాము నొద్దకును షీషకునకును భయపడి యెరూషలేమునకు వచ్చి కూడియున్న యూదా వారి అధిపతులు యొద్దకును

వచ్చెను" (2 దినవృత్తాంతములు 12: 1-5).

ఈ సందర్భమును రాజుల గ్రంథము ఇట్లు చెప్పుచున్నది : "రాజైన రెహబాము యొక్క అయిదవ సంవత్సర మందు ఐగుప్తు రాజైన షీషకు యెరూషలేము మీదికి వచ్చి యెహోవా మందిరపు ఖజానాలోని పదార్థములను రాజనగరు యొక్క ఖజానాలోని పదార్థములను ఎత్తి కొనిపోయెను. అతడ సమస్తమును ఎత్తి కొనిపోయెను. సొలొమోను చేయించిన బంగారపు డాళ్లను అతడు ఎత్తికొని పోయెను" (1 రాజులు 14:25-26).

ఈ దండయాత్ర షీషకుకు గొప్ప విజయము. అది బహుశ క్రీ॥పూ॥ 925 లో సంభవించెను. ఈ విజయము అతనికి గొప్ప గర్వకారణమాయెను. అందువలన ఐగుప్తు దేశపు దక్షిణ రాజధాని యందున్న దేవాలయపు గోడలపై దానిని రికార్డు చేయించెను. అది ఇప్పుడు కర్నాకయని పిలువబడు పట్టణము.

ఆ శిలాఫలకములపై అతడు సాధించిన అనేక విజయములను గూర్చి కూడ షీషకు చెక్కించెను.

ఈ మధ్య కాలములో పురావస్తు శాస్త్రము పాత క్రొత్త నిబంధనలలోని వ్యక్తులు, స్థలములను గూర్చి అనేక వాస్తవములను బయలుపరచెను. బైబిలు సంఘటనలను రుజువు చేస్తు లభించిన రికార్డులన్నియును ముఖ్యముగా ఇశ్రాయేలు దేశము యొక్క శత్రువులచే వ్రాయబడెనని గుర్తుంచుకొనవలయును. తమకు లభించిన విజయములను గొప్పగా చిత్రీకరించుట ఇశ్రాయేలు శత్రువులకు ఆనవాయితీ. ఐగుప్తీయులు, అష్షూరీయులు, బబులోనీయులు మొదలగువారి రికార్డులలో బైబిలులో చెప్పబడిన వ్యక్తులు, ప్రదేశములే యున్నవని కూడ గమనించుకోవాలి. అందువలన లేఖనములు చారిత్రాత్మకముగా యదార్థములని గొప్పగా రుజువగుచున్నది.

షీషకు ఎవరో వందలాది సంవత్సరములు మట్టుకు ప్రజలకు తెలియదు. అతనిని గూర్చి, అతని దండయాత్రలను గూర్చి బైబిలు ఒక్కటి మాత్రమే చెప్పుచూ వచ్చినది. ఆధునిక పురావస్తు శాస్త్రము వలన పురాతన చెక్కడములలోని వ్రాతలను తర్జుమా చేయుటలో బైబిలు అన్ని విషయములలోను యదార్థమని రుజువగుచున్నది.

అయితే బైబిలు ఆత్మీయ గ్రంథమని జ్ఞాపకముంచుకొనుము. అదొక ఆశ్చర్యకరమైన దేవుని వాక్యమని చరిత్రపూర్వకముగా రుజువగుచున్నది.

- హార్వే పోర్టర్

# జీవితము యొక్క విలువను గుర్తించుట

## (Realising the Value of Life)

*- Mike King*

మనము చాల సంగతులు ఊహించుకొంటాము. ఈ ఉదయం తిరిగి లేస్తానని ఊహించుకొంటూ గత రాత్రి నిద్రపోయాను. దేవుడు మంచివాడు. గనుక నేను లేచాను. అయితే ఈ భూమిపై నా సమయం సంపూర్తి అయిపోతే నేను మరణం లేని మరొక లోకంలో నిద్ర మేల్కొనుట సులువే.

ఈ ఉదయం నా ఉద్యోగానికి వెళ్ళుచు ప్రతి వారు తమ ఉద్యోగాలకో, ఆఫీసులకో త్వరత్వరగా వెళ్లుట గమనించాను. వారెంత ఆతురతతో వెళ్ళుచున్నారంటే జీవితము యొక్క విలువలను మరచిపోయి ఆదుర్ధాపడుచున్నట్లుగు పడ్డారు.

ఈనాటికి ఒక సంవత్సరం క్రితం నేను నా తల్లి మంచము యొద్ద నిలబడి ఆమె ప్రాణము విడుచుట చూచాను. నాటి నుంచి ప్రతి దినము కొరకు నేను దేవునికి మరింత కృతజ్ఞత కలిగియున్నాను. మానవ శరీరము జీవించుట కొరకే పోరాడుతాది. మనం జీవించి, ఈ జీవితానందములను ఆస్వాదించాలని కోరుకొనడం మన సహజ లక్షణం. ఈ లోకము విడిచి వెళ్లిన వారి సందర్భములో మనకు కలుగు దుఃఖానికి అదొక కారణం.

మనం దినదినం జీవించడానికి, ప్రేమించడానికి, సంతోషించడానికి మరణం ఒక గొప్ప జ్ఞాపికయైయున్నది. మన దినములెన్ని యున్నవో ఎరుగము గనుక మనకియ్యబడిన సమయంలోని ప్రతి క్షణాన్ని అనుభవించగోర్తాము. దైవజనుడైన దావీదు ఇట్లు చెప్పాడు : "ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీని యందు మనము ఉత్సహించి సంతోషించెదము" (కీర్తన 118:24). మరణించిన తరువాత మన జీవితాన్ని వర్ణించుటకు ఏ శిలాఫలకము వర్తించును? సణిగేవారమా? విమర్శించేవారమా? స్వార్థపరులమా? గమ్యము లేనివారమా? కోపిష్టులమా? ఏమని మన జీవితం చెబుతాది?

ఈ జీవితం శ్రేష్ఠమైనది. అది అనుగ్రహించు ఆనందాలు, తరుణాలు అంతులేనివి. నీ సమయములో కొంత వ్యక్తిగతాభివృద్ధి కొరకు, దేవుని సేవ కొరకు, యితరుల క్షేమాభివృద్ధి కొరకు ఎందుకు వినియోగించరాదు? మన జీవితాన్ని యితరుల కొరకు వెచ్చించితే, దాని విలువను తిరిగి పొందే అవకాశాలు మెండు?

– మైక్ కింగ్

# వెయ్యేండ్ల పాలన దేవునిదా? మానవునిదా?
## (Premillenialism from Man or God?)

*- Monty McNair*



క్రీస్తు శకము మొదటి శతాబ్దములో తన రాజ్యమును స్థాపించుటకు దేవుడు సంకల్పించాడు (దాని 2:44). ఆ రాజ్యాన్ని స్థాపించడానికి క్రీస్తు మొదటి శతాబ్దములో వచ్చారు (మార్కు 9:1). "నీవు రాజువా?" అని పిలాతు యేసు నడిగాడు. యేసు "నీవన్నట్టు నేను రాజునే, సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని, ఇందు నిమిత్తమే ఈ లోకమునకు వచ్చితిని" అని చెప్పారు (యోహాను 18:37). ఆయన ఏమి చేయడానికి వచ్చారో దాన్ని సాధించారు. దేవునికి ప్రార్థిస్తూ 'చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చితినని" ఆయన పలికారు (యోహాను 17:4). ఎవడైన దేవుని రాజ్యము స్థాపించబడిందనే వాస్తవాన్ని అంగీకరించడానికిది చాలును. అయినను రాజ్యము భావిలో ఎప్పుడో స్థాపించుబడునని ఎదురుచూచే వారున్నారు! వారు వెయ్యేండ్ల పాలనవాదులు. అయితే క్రీస్తు భూమి మీద వెయ్యేండ్ల మట్టుకు పాలన

చేయునని చెప్పే లేఖనభాగమేమి లేదని గ్రహించుకోవాలి. రాజ్యము స్థాపింపబడక ముందు రెండు ప్రాముఖ్య సంగతులు జరుగునని వెయ్యేండ్ల పాలనా వాదులు ఎదురుచూచుచున్నారు; అవి ఎత్తబడుట మరియు మహాశ్రమల కాలము.

## వెయ్యేండ్ల పాలనావాదులు చెప్పే ఎత్తుబడుట

క్రీస్తు ఒక్కసారి కాదు గాని రెండు సార్లు తిరిగి వస్తాడని వెయ్యేండ్ల వాదులు చెప్తారు. వీరి బోధ ప్రకారము ఆయన మొదట వచ్చినప్పుడు మృతులైనట్టియు, సజీవులైనట్టియు తన అనుచరులను రహస్యముగా కొనిపోవుటకు ఆయన వచ్చును. ఇదే ఎత్తుబడుట అని వారు చెబుతారు. ఇలాగ రహస్యముగా ఎత్తబడిన వారు తీర్పు తీర్చబడి తమ ఫలములను పొందుతారు. మరి ఏడు సంవత్సరముల మట్టుకు వారు ప్రభువుతో పరలోకములో ఉంటారని వారు చెబుతారు.

## ఎత్తబడుట

లేఖనాల్లో 'ఎత్తబడుట' అనే మాట గాని దాని బోధగాని ఏమీలేదు. సరిగదా క్రీస్తు మరలా వచ్చునప్పుడు ప్రతీ నేత్రము అయనను చూచునని బోధించుచున్నవి (ప్రకటన 1:7). మరియు ఆయన గొప్ప ఆర్భాటముతో, అగ్నిజ్వాలలతో, బూర ధ్వనితో వచ్చునని అవి బోధించుచున్నవి (2 పేతురు 3:10; 1 థెస్స 4:16, 17:2; 1 థెస్స 1:7-10). అంతేకాకుండా క్రీస్తు ఇంకా ఒకే ఒక్కసారి మాత్రమే తిరిగి వచ్చునని లేఖనములు బోధించుచున్నవి (హెబ్రీ 9:28). అప్పుడు నీతిమంతులు, దుర్మార్గులు కూడా తీర్పు తీర్చబడి తమ క్రియలను బట్టి ప్రతిఫలమును పొందుదురు (2 కొరింధి 5:10; ప్రకటన 22:12). మరల గురుగులను గూర్చి క్రీస్తు చెప్పిన ఉపమానము ప్రకారము దుర్మార్గులకు శిక్ష విధింపబడక ముందు నీతిమంతులు ప్రత్యేకముగా తీర్పు తీర్చబడుటకు రహస్యముగా కొనిపోబడుదురు (మత్తయి 13:24-43). అట్టి అబద్ధ బోధకు దేవుని వాక్యములో సమయం, స్థానం ఇయ్యబడలేదు.

## మహాశ్రమల కాలము

పరిశుద్ధులు పైకెత్తబడిన తరువాత, 7 సంవత్సరముల మట్టుకు మహాశ్రమల కాలము సంభవించునని వెయ్యేండ్ల పాలనా వారు వాదిస్తారు. పైకెత్తబడగా భూమి మీద మిగిలిపోయినవారు అంతకంతకు ఎక్కువయిన శ్రమలను ఎదుర్కొంటారు. ఈ ఏడు సంవత్సరాలలోను (ఎత్తబడియున్న కారణము వలన భూమి మీద క్రీస్తు గాని, పరిశుద్ధాత్ముడు గాని, రక్షింపబడినవారెవరు గాని లేకపోయినను) ప్రజలు ఎలాగో ఒకలాగున యేసు క్రీస్తు వైపు మార్పు జెందుతారు. ఈ ఏడు సంవత్సరముల శ్రమకాలపు మధ్యలో మహాశ్రమ కాలము ఆరంభమగును.

అంత్య క్రీస్తు దర్శనమిస్తాడు. అప్పుడు

ఇశ్రాయేలీయులు అతనితో నిబంధన చేసుకుంటారు. క్రొత్త పరిశుద్ధులు హత మార్చబడతారు. పరిస్థితి అంతా పాడైపో తుంది. చివరిగా మానవజాతి నాశనము గావించబడక ముందు, క్రీస్తు తన రాజ్య మును స్థాపించుటకు మరింకొక సారి దర్శనమిస్తారు. పైకెత్తబడుటను గూర్చి నయట్లే ఈ మహాశ్రమ కాలమును గూర్చి కూడా వెయ్యేండ్ల వాదులు పొరబడ్డారు.

క్రొత్త నిబంధనలో యేసు గాని, అపొస్తులులు గాని శ్రమను గూర్చి కనీసం ఇరవైసార్లు పలికారు. శ్రమ అంటే నమ్మకమైన క్రైస్తవులకు కలిగే బాధలు, శోధనలు, హింసలని వారి ఉద్దేశము. యేసు ఇట్లన్నారు : "దాసుడు తన యాజమాని కంటే గొప్పవాడు కాడని నేను మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసి కొనుడి. లోకులు నన్ను హింసించిన యెడల మిమ్మును కూడ హింసింతురు" (యోహాను 15:20). "మీ సహోదరు డును, యేసును బట్టి కలుగు శ్రమల లోను, రాజ్యములోను, సహవాసము లోను పాలివాడునైన యోహాను అను నేను" అని యోహాను తన్ను గూర్చి చెప్పు కున్నాడు (ప్రకటన 1:9). "అనేక శ్రమలు అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెను" అని అపో. కార్యములు 14:22 బయలుపరుచుచున్నది. అట్టి శ్రమలలో పాలివారైయున్నట్టుగా మనము మహా ఆనందముతో సంతోషించాలి (1 పేతురు 4:13). ఏలయనగా పరలోక మందు మన ఫలము అధికమగును (మత్తయి 5:10-12). ప్రభువు వచ్చు వరకు ఈ లోకము అంతమయ్యే వరకు శ్రమలు కలుగుచునే ఉంటాయి.

## ముగింపు

క్రీస్తు విధించిన రక్షణ షరతులనంగీ కరింపని వానికి రెండవ తరుణం అంటూ ఏమీ ఉండదు. క్రీస్తు మరల వచ్చున ప్పుడు అంతము సంభవించును. అయితే క్రీస్తు మరల ఎప్పుడు వచ్చుచున్నారు? దేవునికి తప్ప మరెవరికి తెలియదు (మత్తయి 24:36). "అయితే ప్రభువు దినము దొంగ వచ్చునట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును. పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపో వును, భూమియు దాని మీద నున్న కృత్యములు కాలిపోవును" (2 పేతురు 3:10). యేసుక్రీస్తు మరల తప్పక వచ్చు చున్నారు, గాని వెయ్యేండ్ల పాలనావాదుల కార్యక్రమము ప్రకారము కాదు. "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమ యము, ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరింధి 6:2). ప్రభువు ఎప్పుడు వచ్చునో ఎవనికి తెలియదు గనుక మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి (మత్తయి 24:42; మార్కు 13:13). నీవు ఇప్పుడు ఆయన రాజ్యనివాసుడవా? ఆయన రాకడ కొరకు సిద్ధపడియున్నావా?

– మాంటీ మెక్నైర్

# నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగిన వాడెవడు?

## (Who shall dwell in thy Holy Hill?)

*- Kabita Gootam*



ఈ భూమిపై మానవ జీవిత మనుగడ కొరకు ప్రాముఖ్యముగ ఆహారము, వస్త్రములు, నివాసము ముఖ్య అవసరతలుగ యున్నవి. మానవులు గృహములు నిర్మించుకొనెదరు. రాజులు రాజ సౌధములలో నివసింతురు. పక్షులకు గూళ్ళు, సింహములకు దట్టమైన అడవులలో బొరియలు, నక్కలకు కూడా బొరియలు నివాస యోగ్యములుగ యున్నవి. కీర్తనకారుడు యెహోవా నీ గుడారములో అతిథిగా యుండదగిన వాడెవడు? నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగిన వాడెవడు? అని ప్రశ్నించుచున్నాడు (కీర్తనలు 15:1). మోషే నాయకత్వము ద్వారా ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాసత్వము నుండి విడిపింపబడినపుడు దేవుని కొరకు ఒక పరిశుద్ధ స్థలమును నిర్మించుటకు వారితో ఒడంబడికను చేసికొని వారికాజ్ఞాపించెను (నిర్గమ 25:8). దేవుడు వారి మధ్య నివసించునట్లు మనః పూర్వకముగా కానుకలు యిచ్చుట ద్వారా పరిశుద్ధ మందిరమును వారు నిర్మించిరి (నిర్గమ 25:8, 35 అధ్యాయము).

### పర్వతముల ప్రాముఖ్యత

బైబిలు గ్రంథము నందు కొండలు, పర్వతములు ప్రత్యేక స్థానము కలిగియున్నవి. నోవహు కాలములో కలిగిన ఆ

గొప్ప జలప్రళయము సమయములో నిర్మింపబడిన ఓడ ఆరారాతు పర్వతముల పై ఆగినది. అబ్రహాము కుమారుడైన ఇస్సాకును మోరియా పర్వతముపై బలి ఈయుమని దేవుడు అబ్రహాముతో చెప్పెను. అది "యెహోవా యీరే" అని అనబడుచున్నది. హోరేబు పర్వతముపై నున్న ఒక మండుచున్న పొద దగ్గర దేవుడు మోషేకు ప్రత్యక్షమయ్యెను (నిర్గమ 3:2). ఇశ్రాయేలీయులకు సీనాయి పర్వతముపై పాత నిబంధన చట్టములు, పది ఆజ్ఞలు ఈయబడెను. ఇశ్రాయేలీయులు యొర్దాను నది దాటి వాగ్దాన దేశములో ప్రవేశించిన వెంటనే యెహోషువ సీనాయి కొండపై దేవునికి బలిపీఠము కట్టెను. మోషే ఇశ్రాయేలీయులకు వ్రాసి యిచ్చిన ధర్మ శాస్త్ర గ్రంథమును ఒక ప్రతిని అక్కడ ఆ రాళ్ళ మీద వ్రాయించెను (యెహోషువ 8:30-35).

ఏలియా కర్మెలు పర్వతముపై 450 మంది బయలు ప్రవక్తలను యెహోవా దేవుని విషయములో సవాలు చేసెను. వారిని చంపెను (1రాజులు 8:20-40). హోరేబు కొండ పైనున్న ఒక గుహలో ఏలియా ప్రవక్తకు దేవుని ద్వారా సమకూర్చబడిన ఆహారము, నిప్పులపై కాల్చబడిన అప్పము తిని, నీళ్ళబుడ్డిలో యున్న నీళ్ళు త్రాగి బలము పొందెను (1 రాజులు 19:20). దేవుని పర్వతమైన హోరేబునకు నడిచి వెళ్ళుటకు బలము పొందెను. కొండల తట్టు నా కన్నులెత్తు చున్నాను. నాకు సహాయమెక్కడ నుండి వచ్చును అని దావీదు పాడుచున్నాడు (కీర్త 121:1).

మన ప్రభువును, రక్షకుడునైన యేసు క్రీస్తు ఈ లోకములోనికి వచ్చుట ద్వారా ఆజ్ఞను నెరవేర్చి పాత ఆజ్ఞను కొట్టివేసి క్రొత్త ఆజ్ఞను గలిలయ పర్వతము మీద నుండి అనుగ్రహించెను. మత్తయి 5,6,7 అధ్యాయములలో మనము కొండ మీద ప్రసంగముగ వాటిని చదువుదుము. యేసు కొండ మీద రూపాంతరము పొందెను (మత్తయి 17:1,2; మార్కు 9:2; లూకా 9:28). యేసు కల్వరి కొండపై మన పాపముల విషయమై సిలువలో మరణించెను. యేసు దేహము రాతిలో తొలిపించిన క్రొత్త సమాధి యందుంచబడెను (మత్తయి 27:59; మార్కు 15:46; లూకా 23:53; యోహాను 19:40). యేసు ఒలీవల కొండ నుండి పరలోకమునకు ఆరోహణుడయ్యెను (అపొ.కా. 1:12). పర్వతములతో ఆవరింపబడిన పరిశుద్ధ నగరమైన యెరుషలేములో పెంతెకొస్తు దినమున సంఘము స్థాపించడెను.

## సంఘారంభము

బైబిలు యందలి ప్రాముఖ్యమైన చరిత్ర సంఘటనలన్నియు ఉన్నత స్థలములైన కొండలు, పర్వతముల పైననే జరిగెను. క్రీస్తు పూర్వము 700 సం॥లో ప్రవక్తయైన యెషయా ఈ విధముగా ప్రవచించెను. "అంత్యదినములలో పర్వత

ములపైన యెహోవా మందిర పర్వతము, పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. యాకోబు దేవుని మందిరమునకు, యెహోవా పర్వతము నకు మనము వెళ్ళుదము రండి అని చెప్పుకొందురు. ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును" (యెషయా 2:2-4).

దేవుని మందిరము అనగా జీవముగల దేవుని సంఘములో జనులు యెట్లు ప్రవర్తించవలెనో మనకు తెలియును. ఈ సంఘము యెరూషలే ములో పెంతుకోస్తు దినమున ప్రారంభిం చబడెను (1 తిమోతి 1:15). సమస్త మును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైన ఆయనను సంఘమునకు శిరస్సుగా యుంచెను (ఎఫెసీ 1:22). క్రీస్తు సంఘమునకు శిరస్సయి యుండు లాగున పురుషుడు భార్యకు శిరస్సయి యున్నాడు (ఎఫెసీ 5:22). యేసు దేవుని కుమారుడని నమ్మి, పాపముల విషయమై మారు మనస్సు పొంది, యేసును రక్షకునిగ ఒప్పుకొని బాప్తిస్మము పొందవలెనని పేతురు పెంతుకోస్తు దినమున మొదటి సువార్తను ప్రకటించెను (అపొ. కా. 2:38).

ఆ మొదటి సువార్త ప్రసంగము వినిన యూదులలో పదవేరు జనములలోని వారు యేసుని రక్షకునిగా అంగీకరించి వారి పాప క్షమాపణ నిమిత్తము ఆ దినమున మూడు వేల మంది యేసులో బాప్తిస్మము పొందిరి. వారు దేవుని మందిరములో ప్రవేశించిరి. అన్యజనాంగములో నుండి కోర్నేలి, అతని కుటుంబ సభ్యులు మొదట దేవుని బిడ్డలుగ చేరిరి (అ.కా. 10 అధ్యా). వారును దేవుని మందిరములో ప్రవేశించిరి. అపోస్తులుడైన పౌలు అన్య జనులకు సువార్త బోధించి దేవుని మందిరమునకు వారిని చేర్చుటకు యేర్పరచబడెను. దేవుని పరిశుద్ధ పర్వతమునకు లేక దేవుని మందిరము నకు యూదులు, అన్యజనాంగములు తరలి వచ్చుచుండిరి.

గొప్ప ఆజ్ఞ : యేసు యూదయ, సమరయ, గలిలయ ప్రాంతముల యందంతటను దేవుని వాక్యము బోధించుచు వారికి నేర్పుచుండెను. ఆయన పరలోకమునకు ఆరోహణుడై వెళ్ళక పూర్వము ఆయన శిష్యులకీ విధముగా ఆజ్ఞాపించెను. "మీరు సర్వలోక మునకు వెళ్ళి సువార్త ప్రకటించి సమస్త జనులను శిష్యులుగా చేయండి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశు ద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితివో వాటినన్ని టిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదా కాలము మీతో కూడా యున్నానని



వారితో చెప్పెను (మత్తయి 28:19–20). క్రొత్త నిబంధన ద్వారా వాక్యము మనకు బోధింపబడుచున్నది.

**యెహోవా గుడారములో...** యెహోవా గుడారములో అతిథిగా యుండదగిన వాడెవడు? ఆయన పరిశుద్ధ పర్వతముపై నివసింపదగిన వాడెవడు? అని కీర్తనాకారుడు యెహోవా దేవుని అడుగుచున్నాడు (కీర్త 15:1). పరిశుద్ధ పర్వతము లేక పరిశుద్ధ సంఘములోనికి ప్రవేశించుట లేక నివసించుట కొరకు వాక్యమును వినుట ద్వారాను, నమ్ముట ద్వారాను, పాపముల విషయమై మారు మనస్సు పొందుట ద్వారాను, యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్మి, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుట ద్వారాను మనము ప్రవేశించగలము (అ.కా. 2:38, 47). ఈ ప్రశ్నకు జవాబులు ఈ క్రింద ఈయబడిన కొన్ని వాక్య భాగముల ద్వారా గ్రహించగలము.

**1) నీతిగా జీవించుట :** యోబు వలె నీతిమంతునిగ పరిశుద్ధునిగ జీవించి పాపమును ద్వేషించువానిగ, దేవుని యందు భయభక్తులు గలవానిగ యుండవలెను. దేవుడు పాపమును అసహ్యించుకొనును, యోబు వలె పాపమును ద్వేషించు వారముగ యుండవలెను.

**2) నీతి గలిగి జీవించాలి :** యెహోవా మార్గములు చక్కనివి. నీతిమంతులు దానిననుసరించి నడుచుకొందురు. తిరుగుబాటు చేయువారి దారికి అది అడ్డము గనుక వారు తొట్రిల్లుదురు (హోషేయ 4:9).

**3) యదార్థ హృదయము కలిగి యుండుట :** ఎల్లప్పుడు యదార్థము పలుకవలెను. అబద్ధికులుగా యుండరాదు. తమ పొరుగువారితో యెల్లప్పుడు యదార్థమే పలుకవలెను. మనము ఒక్కరి కొకరము అవయవములమై యున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడు తన పొరుగువానితో సత్యమే మాట్లాడవలెను (ఎఫెసి 4:25).

**4) నాలుకను అదుపులో యుంచుకొనుట:** నాలుక అవయవములలో వుంచబడిన పాప ప్రపంచమై సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయును. ప్రకృతి చక్రమునకు చిచ్చు పెట్టుచు అది నరముచేత చిచ్చు పెట్టబడును. నాలుకను అదుపులో పెట్టుటను గూర్చి యాకోబు వివరించెను (యాకోబు 3:2–12; మత్తయి 12:23–37).

**5) గౌరవము పొందదగిన వ్యక్తి దేవునిని ఎరుగని వ్యక్తులతో సాంగత్యము చేయడు :** పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండడు (కీర్త 1:1). అతడు దేవుని బిడ్డలైన క్రైస్తవులతోనే సహవాసము చేయును. పరిశుద్ధులతో సమాజముగ కూడుట మానడు (హెబ్రీ 10:25).

**6) దేవునికి భయపడువారిని అతడు గౌరవించును దైవ సేవకులను గౌరవించును :** (1 తిమోతి 5:12, 13; రోమా 12:10; 1 పేతురు 2:17).

**7) అతడు ప్రమాణము చేసి మాట తప్పడు :** హన్నా తన కుమారుడైన సమూయేలును దేవుని సేవ కొరకు సమర్పించుకొందునని దేవునితో ఒప్పందము చేసెను. ఆమె దేవునితో చేసిన వాగ్దానము నిలువబెట్టుకొనెను (సమూయేలు 1:11; న్యాయాధిపతులు 11:20; 2 కొరింథి 1-17:18).

**8) అతడు తన ద్రవ్యమును బుద్ధి హీనముగ ఖర్చు చేయడు :** జ్ఞానయుక్త ముగ ఖర్చు చేయును. దేవుని సేవ కొరకు ఇచ్చును. అవసరతలలో యున్న వారికి సహాయము చేయును.

**9) అమాయకులైన వారి యొద్ద నుండి బహుమానములు స్వీకరించడు :** అమాయకులను నిందించడు. దుష్టుడైన అహాబురాజు యిద్దరు సాక్షుల అబద్ధ సాక్ష్యములను బట్టి నాబోతును చంపి అతని ద్రాక్షతోటను స్వాధీనము చేసికొనెను (1 రాజు 21:1, 16). యేసు ప్రభువు ప్రధాన యాజకుని యెదుట విచారింపబడుచుండగ అనేకులు ఆయన మీద అబద్ధ సాక్ష్యములు చెప్పిరి. కాని వారి సాక్ష్యములు ఒకదానికొకటి సరిపడ లేదు (మార్కు 1:56).

దావీదు వలె మనము మన దేవుని వాక్యము విని, దాని ప్రకారము జీవిత కాలమంతయు యెహోవా మందిరములో నివసింపగోరవలెను (కీర్త 23:6). హృదయపూర్వకముగ నమ్మి, పాపముల విషయమై మారు మనస్సు పొంది, యేసు దేవుని కుమారుడని ఒప్పుకొని, పాప క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందవలెను. అట్టి వారిని దేవుడు ఆయన కుటుంబ సభ్యులుగ లేక సంఘ సభ్యులుగ వారిని అంగీకరించును. దావీదు యిచ్చిన పరిపూర్ణమైన సలహాలను మన జీవిత కాలమంతయు పాటించుచు విశ్వాసముతో జీవించిన యెడల దేవుడు మనకు నిత్యజీవమును అనుగ్రహించును.


**– కవిత గూటం**



# దేవుడున్నాడు!

## (God is!)

**- Gary C. Hampton**



"ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు" (యోహాను 1:18). ఆయనను ఎవడు ముట్టుకొనలేదు. వాసన చూడలేదు. రుచి చూడలేదు. పాతనిబంధనలో కొందరాయన స్వరము విన్నారు గాని మనలో ఎవడు ఆయన మాటలాడుట వినలేదు. ఒక టెస్ట్‌ట్యూబ్‌లో పెట్టి దేవుని మనం పరీక్షించలేము, సూక్ష్మదర్శిని క్రింద ఆయన నుంచలేము. దేవుడున్నాడనుటకు మనం వేరే విధానాలను వినియోగించాలి.

దేవుని ఉనికిని గూర్చి గొప్ప రుజువు సృష్టిలోయున్నది: "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచుర పరచుచున్నది." (కీర్త 19:1). సృష్టి అంతటిలో ఒక గొప్ప నమూనా యున్నది. అది ఒకగొప్ప నమూనా (designer) కారుని చూచించు చున్నది. "ఏలయనగా ప్రతియిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును. సమస్తమును నిర్మించినవాడు దేవుడే" (హెబ్రీ 3:4). ప్రతిదాని యొక్క ఆకృతి, దాని పాత్ర దేవుడున్నాడని మనకు

బోధించుచున్నది. (యోబు 12: 7-10).

**జగత్సృష్టి శాస్త్రము (Cosmology) మరియు నమూనాను గూర్చిన వాదన రెండు ఒకదానితో యొకటి కలిసియున్నవి.**

మనము జీవించు ఈ విశ్వము ఉనికి కలిగియున్నది. మరియు యేమీలేకుండా యేమీరాదు అనేది దీనివాదన. గనుక ఈ విశ్వము వెనుక ఆదిశక్తి, దేవుడున్నారు! తెర్మోడైనమిక్స్‌లోని రెండవ సూత్రము ఉష్ణమునుండి శీతోష్ణమునకు పోవు ప్రక్రియ జరుగుచున్నదని చెప్పుచున్నది. దీనివలన ఈ విశ్వము నిత్యము వుండునదికాదని గ్రాహ్యమగుచున్నవి.

**మానవుని నైతిక తత్వము దానిని ప్రసాదించిన నైతిక అధిపతిని సూచించు చున్నది.** హిట్లరు యూదులను ఘోరముగా చంపుటను ప్రజలందరు ఖండించిరి. ఎందువలన? మానవుని అంతరంగ నైతికతత్వము అతనిచర్య అనైతికమని ఘోషించుట వలన. జంతువులకు అట్టి తత్వము లేదు. జంతువులకు మనస్సాక్షిలేదు. మిగతా జంతువులను చంపి అవి వాటిని తినును. వాటికి మనస్సాక్షి లేనందున ఒకవేళ మానవుని అవి చంపినను, నరహత్య నేరము వాటిపై మోపబడదు. సరిగదా అట్టి జంతువును కట్టి దానిచుట్టూ మనం కంచె వేయుదుము. అయితే మానవుని చంపు ఇంకొక మానవుడు నేరస్థుడుగా ఎంచబడి తీర్పు తీర్చబడును. శిక్షవిధించబడును. ఏలయనగా నరహత్యనేరమని అత డెరుగును.

సందేహించు ఈయుగములో కూడ మానవుడు దేనినో ఒక దానిని ఆరాధింపగోరును. 'ఆదిమానవుడు' ఒక గొప్ప ఆత్మను ఆరాధించేవాడు. ఏథెన్సుపుర ప్రజలు రకరకాల దేవుండ్లను దేవతలను ఆరాధించేవారు. వారు రకరకాల బలిపీఠములను నిర్మించి చివరకు "తెలియబడని దేవునికి' కూడ ఒక దానిని నిర్మించారు (అపొ.కా. 17:22, 23). దేవుని నారాధించాలనే ఈ కాంక్షమానవులలో సార్వజనికమైనది. మానవుని ఇంగిత జ్ఞానము, అంతరంగ స్వభావము ఎల్లప్పుడు పైనుండు దేవుని వైపే చూచుచు యుండును. దేవుడంటే ఆయనకంటే పైనున్నవాడు, గొప్పవాడు ఇంకొకడులేడు. మానవుడు తన మనస్సులో ఈ గొప్పవానిని కొనియాడ తాడు. ఆయనే దేవుడు! అందుకే "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు'' అని కీర్తన 14:1 చెప్పుచున్నది. బుద్ధిహీనుడు 'దేవుడు' అని చెప్పాలంటే, అతని మనస్సులో దేవుని గూర్చిన ఇంగితజ్ఞానముండాలి. దేవుడులేడని చెప్పుట కారంభించువాడు ఒక రకంగా దేవుడున్నాడని అగోపించు చున్నాడు!

-గేరీ హేంప్టన్